ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి


# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY




బుధవారం 1 ఏప్రిల్ 2026 | సంపుటి: 28 సంచిక: 10
Wednesday 1 April 2026 | Vol.No 28 Issue No .10
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

## ఉచిత బస్సుతో మహిళలకు మేలు

- పదివేల కోట్లు ఆదాచేసిన మహిళలు
- ఆర్టీసీ అభివృద్ధికి అనేక చర్యలు
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



హైదరాబాద్,మార్చి31 : తెలంగాణ ప్రజా భవన్ వేదికగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ప్రగతిపై కీలక ప్రకటన చేశారు. ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని ఆయన గుర్తుచేశారు. డిసెంబర్ 9, 2023న మిగతా2లో..

# మూసీపై ఆన్‌లైన్లో ప్రజాభిప్రాయ సేకరణ

- నిర్వాసితులు, డిఫెన్స్ భూములపై సంప్రదింపులు
- విలువైన సూచనలు చేసిన వారితో సబ్ కమిటీ భేటీ
- 24 గంటలూ అందుబాటులో కేబినెట్ సబ్ కమిటీ
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

ఏప్రిల్ 2 నుంచి పెద్ద ఎత్తున గ్రామసభలు
సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరణ
అభివృద్ధిపై ప్రజలకు అవగాహన
డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్,మార్చి31 : మూసీ పునరుజ్జీవ పనులను ప్రజాస్వామ్యయుతంగా చేపడుతున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. మూసీపై ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ సమావేశం సోమవారం సచివాలయంలో జరిగింది. మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. మార్చి 31 నుంచి ఏప్రిల్ 15 వరకు ఆన్ లైన్ లో మెయిల్ ఐడీ ద్వారా మూసీ పునరుజ్జీవంపై ప్రజల అభిప్రాయాలు స్వీకరిస్తామని తెలిపారు. ఆన్ లైన్ లో వచ్చిన విలువైన సలహాలు, సూచనలను అన్నింటినీ అధికారులతో కలిసి విశ్లేషణ చేస్తామని చెప్పారు. అభిప్రాయాలు వెల్లడించిన వారితో నేరుగా దశలవారీగా సబ్ కమిటీ సభ్యులు సంప్రదింపులు చేస్తారని డిప్యూటీ సీఎం మిగతా2లో..



## ట్యాంక్ బండ్ శివకు 5లక్షల ఆర్థిక సాయం అందచేసిన సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,మార్చి31 :ట్యాంక్ బండ్ శివకు ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాయం అందించారు. కుటుంబానికి రూ.5 లక్షలు ఆర్థికసాయంతో పాటు అతని కుమారుడు వేణుమాధవ్ కు హోం గార్డు ఉద్యోగ నియామకపత్రం అందజేసారు. ట్యాంక్ బండ్ పై ఎంతో మంది ప్రాణాలను కాపాడిన శివ గురించి ఇటీవల ముఖ్యమంత్రి దృష్టికి చేరింది. ట్యాంక్ బండ్ శివ దీన పరిస్థితిని అర్థం చేసుకున్న సిఎం అతడిని ఆదుకోవడానికి నిర్ణయించారు. ఉపాధి లేక మిగతా2లో..

## ఆస్పత్రి నుంచి సోనియా డిశ్చార్జ్



న్యూఢిల్లీ,మార్చి31 : కాంగ్రెస్ సీనియర్ నేత సోనియాగాంధీ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఇటీవల అస్వస్థతకు గురయ్యారు. వాతావరణ మార్పుల వల్ల ఆమె పొట్ట, మూత్రనాళ ఇన్ఫెక్షన్‌కు గురవ్వడంతో చికిత్స కోసం కుటుంబ సభ్యులు సర్ గంగా రామ్ ఆసుపత్రిలో చేర్పించారు. ఆరోగ్యం మెరుపడిన తర్వాత మంగళవారం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఆమె తదుపరి చికిత్స ఇంటివద్దే మిగతా2లో..

## ఆటో సర్వీసులకు గ్యాస్ కొరత

- తక్షణమే సమస్య పరిష్కరించండి
- కేంద్రమంత్రి హరిదీప్ సింగ్ పూరికి ఉత్తమ్ లేఖ



హైదరాబాద్,మార్చి31 : హైదరాబాద్‌లో ఎల్‌పీజీ ఆటోరిక్షాలు ఎదుర్కొంటున్న గ్యాస్ కొరతపై కేంద్ర మంత్రి హరిదీప్ సింగ్ పూరికి రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు. ఆటో కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే అదనపు ఎల్‌పీజీ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. గృహ అవసరాల కోసం డొమెస్టిక్ ఎల్‌పీజీ సరఫరా 100 శాతం కొనసాగించాలని కోరారు. కమర్షియల్ మిగతా2లో..

## 2నుంచి గ్రామసభల నిర్వహణ

- కొత్త పథకాలపై ప్రజలకు అవగాహన
- కలెక్టర్లతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్



హైదరాబాద్,మార్చి31 :ఏప్రిల్ 2 నుంచి గ్రామ సభలు, వార్డు సభలను కచ్చితంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ సభలను పారదర్శకంగా నిర్వహించాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక అమలు, పురోగతిపై మంగళవారం మిగతా2లో..

## పసుపు రైతులకు ప్రభుత్వం భరోసా

- తడిసిన పసుపు కొనుగోళ్లకు నిర్ణయం
- మార్కెట్‌యార్డు అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం



హైదరాబాద్,మార్చి31 : పసుపు రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తేమ కలిగిన పసుపును కోతలు లేకుండా కొనుగోలు చేస్తామన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. రైతులను ఇబ్బంది పెడితే మార్కెట్ అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిజామాబాద్ మార్కెట్‌కు పసుపు భారీగా మిగతా2లో..

## శ్రీశైలంలో అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి

- నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఏపి ప్రభుత్వం
- మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు



హైదరాబాద్,మార్చి31 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం నుంచి అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తోందంటూ మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో వేసవి నీటికి కటకట ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో పవర్ జెనరేషన్ చేయొద్దని నిబంధన ఉందని.. ట్రయిల్స్ చేయొద్దని జీవో మిగతా2లో..

## కేరళలో రాహుల్ ఉధృత ప్రచారం

- ఎల్‌డిఎఫ్‌తో బిజెపి కుమ్మక్కు
- అందుకే శబరిమల ఘటనపై మాట్లాడడం లేదు
- మరోమారు విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ నేత



తిరువనంతపురం,మార్చి3 : కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో రాహుల్ ప్రచారం ఉధృతం చేశారు. వరుసగా రెండోరోజు ఆయన వివిధ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. అయితే అధికార అధికార లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్, బీజేపీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. సిద్ధాంతాలకు వ్యతిరేకంగా బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టిందని ఆరోపించారు. అందువల్లే ఈ ఎన్నికల్లో ఎల్డీఎఫ్ గెలవాలని మోదీ కోరుకుంటున్నారని అన్నారు. బీజేపీతో కూడిన ఎల్డీఎఫ్‌కు, కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్‌కు మధ్యే మిగతా2లో..

## బెంగాలీలను బిజెపి అవమానం చేస్తోంది

- నా ముఖం చూసి మాత్రమే ఓటేయండి
- సెంటిమెంట్ మాటలతో మమత ప్రచారం



కోల్‌కతా,మార్చి31 : భారతీయ జనతా పార్టీ పై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ నిప్పులు చెరిగారు. బీజేపీని 'అనాగరిక' పార్టీగా అభివర్ణించారు. దేశంలోని బెంగాలీ మాట్లాడే వలస కార్మికులను టార్గెట్ చేస్తున్నారని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వారిని వేధింపులు, అవమానాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. బాంకురాలో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మమత బెనర్జీ ప్రసంగించారు. మిగతా2లో..

## అసెంబ్లీలో సమస్యలు చర్చకు రాకుండా చేశారు

- కేరళ ప్రచారం కోసం 30న అసెంబ్లీ వాయిదా
- కాళేశ్వరంపై కేంద్రమంత్రి వ్యాఖ్యలు సరికావు
- మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేత హరీష్ రావు



హైదరాబాద్,మార్చి31 : ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వివిధ కారణాలతో అసెంబ్లీ సమయాన్ని వృథా చేశారని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అన్నారు. అసెంబ్లీని ఇష్టం వచ్చినట్లు నడిపారని.. అసెంబ్లీలో టీ బ్రేక్ అని చెప్పి, ముఖ్యమంత్రి ఢిల్లీ నుండి వస్తున్నాడని ఒకరోజు, కేరళ నుండి వస్తున్నాడని ఒకరోజు.. నాలుగు గంటలు వృథా చేశారన్నారని ఆరోపించారు. మీడియా సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ.. ఒకరోజు పెండ్లి ఉందని పోతరు, మిగతా2లో..

## నేడు పార్లమెంట్ ముందుకు అమరావతి బిల్లు


- ఇక శాశ్వత రాజధానిగా అమరావతి
- ఇది తెలుగువారికి ఎంతో గర్వకారణం
- టిడిపి ఎంపిలు కృష్ణదేవరాయలు, కలిశెట్టి



న్యూఢిల్లీ,మార్చి31 :రాష్ట్ర ప్రజలకు శాశ్వత రాజధానిగా అమరావతి ఉంటుందని లోక్‌సభలో టీడీపీ ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణదేవరాయలు వెల్లడించారు. అమరావతి తీర్మానం లోక్‌సభ ఆమోదం తరవాత ఇక ప్రజల రాజధానిగా అమరావతి వెలుగొందుతుందని అన్నారు. సోమవారం న్యూఢిల్లీలో ఆయన మిగతా2లో..

# అమరావతిపై కేంద్రం చట్టం

- దీనిని సగర్వంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- వైకాపా దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి
- పార్టీ శ్రేణులకు చంద్రబాబు పిలుపు



అమరావతి,మార్చి31 : అమరావతిని రాజధానిగా చేస్తూ కేంద్రం చట్టం చేస్తోందని.. దీనిని ప్రజల్లోకి సగర్వంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం అమరావతిలో టీడీపీ నేతలతో సీఎం చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. గత పాలకులు మూడు రాజధానుల పేరుతో.. మూడు ముక్కలాటలు ఆడి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారంటూ వైసీపీ నేతలపై మండిపడ్డారు. దాంతో పెట్టుబడులు పెట్టేవారు కూడా వెనుకంజ వేశారన్నారు. 2019లో మనం మళ్లీ గెలిచి ఉంటే.. ఆదర్శ నగరంగా అమరావతి నిర్మాణం అయ్యేదని పేర్కొన్నారు. రాజధానిపై వైసీపీ విమర్శలను తిప్పికొట్టాలంటూ టీడీపీ శ్రేణులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. రాయలసీమ ఎత్తిపోతలపై వైసీపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ తప్పుడు ప్రచారాన్ని ఎక్కడికక్కడ ఖండించాలని స్పష్టం చేశారు. నేరచరిత్ర ఉన్న వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని శ్రేణులకు హితవు పలికారు. పార్టీలోని కార్యకర్తల పట్ల సత్ప్రవర్తనతో మెలగాలంటూ ప్రజాప్రతినిధులకు సూచించారు. కార్యకర్తలను ఆప్యాయంగా దగ్గరకు తీసుకోవాలని తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను నష్టాల నుంచి గట్టెక్కిస్తున్నామని వివరించారు. మిగతా2లో..

## జాతీయస్థాయిలో పంచాయితీలకు పురస్కారాలు

- అభినందనలు తెలిపిన డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్



అమరావతి,మార్చి31 :ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ మరోసారి జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచింది. వరుసగా రెండో ఏడాది దీనదయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ జాతీయ పురస్కారాలకు ఎంపిక కావడం రాష్ట్రానికి గర్వకారణమని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆనందం వ్యక్తం చేశారు.. ఈ విజయాలు గ్రామీణాభివృద్ధి దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న మిగతా2లో..

## మూసీపై ఆన్‌లైన్లో ప్రజాభిప్రాయ సేకరణ

తెలిపారు. మూసీ నది ఒడ్డున ఓంకారేశ్వర ఆలయం పనులకు మార్చి 28న శంకుస్థాపన జరిగిందని, ఆ రోజు నుంచి మూసీ ఫేస్ 1, ఫేస్ 2 వరకు చేయాల్సిన పనులకు సంబంధించిన రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసుకోవాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. డిఫెన్స్ భూములు, మూసీ నిర్వాసితులతో సంప్రదింపులు, నిర్మాణ డిజైన్లు తుది దశకు తీసుకురావడం, బ్యాంకర్స్ తో మాట్లాడటం ఇలా పనులను ఎక్కడికి అక్కడ విభజన చేసుకొని ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి యావత్ కేబినెట్ సంకల్పాన్ని అర్థం చేసుకొని అధికారులు ఉత్సాహంగా ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ ప్రాజెక్టు ఒక మైలురాయిగా నిలుస్తుందని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. అధికారులకు ఎలాంటి సలహా, సూచన ఇతర ఏ అవసరాలు ఉన్న సబ్ కమిటీ సభ్యులు 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని తెలిపారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ ఈవీ నరసింహారెడ్డి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, అధికారులు వినయ్ కృష్ణారెడ్డి, అశోక్ రెడ్డి, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, మను చౌదరి, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో సర్వీసులకు గ్యాస్ కొరత

ఎల్‌పీజీ పంపిణీపై కేంద్ర మార్గదర్శకాలు అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో ఆటో ఎల్‌పీజీ రంగం తీవ్రంగా ప్రభావితమైందన్నారు. తెలంగాణలో సుమారు 1 లక్ష ఎల్‌పీజీ ఆటోరిక్షాలు రోడ్లపై నడుస్తున్నాయి. ప్రభుత్వ సంస్థల వాటా కేవలం 20శాతం మాత్రమే ఉంది. ప్రైవేట్ కంపెనీలు 80 శాతం మార్కెట్‌ను ఆక్రమించాయి. రాష్ట్రవ్యాప్తంగా 110 ప్రైవేట్ ఎల్‌పీజీ ఔట్‌లెట్లు ఉన్నాయి. రోజుకు సుమారు 55 మెట్రిక్ టన్నుల ఆటో ఎల్‌పీజీ కొరత ఏర్పడింది. అనేక ప్రైవేట్ ఔట్‌లెట్లు డ్రై అవుట్ పరిస్థితి నెలకొంది. ప్రజా రవాణాలో అంతరాయం, ప్రజల్లో ఆందోళన కొనసాగుతోంది. ప్రైవేట్ కంపెనీలకు ఖాజల నుంచి సరఫరా అంతరాయం ఏర్పడిందని లేఖలో మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ ఔట్‌లెట్లలో ఆటో ఎల్‌పీజీ అందుబాటు ఉంచాలని విజ్ఞప్తి చేశార. ప్రైవేట్ కంపెనీలకు తక్షణ సరఫరా కల్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఔట్‌లెట్లలో లీటర్‌కు రూ.75, ప్రైవేట్ ఔట్‌లెట్లలో లీటర్‌కు రూ.93 వరకు విక్రయిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ లేఖలో పేర్కొన్నారు. ధరల పెరుగుదలపై నియంత్రణ చర్యలు అవసరమని.. కేంద్రం తక్షణ జోక్యం వల్ల ప్రజా రవాణా సేవలు నిలకడగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## ట్యాంక్ బండ్ శివకు 5లక్షల ఆర్థిక సాయం అందచేసిన సిఎం రేవంత్ రెడ్డి

కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు పడుతున్న ట్యాంక్ బండ్ శివకు ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించారు. ట్యాంక్ బండ్ శివకు అవసరమైన సాయం అందించాలని కొద్ది రోజుల క్రితం అధికారులను ఆదేశించారు. ఉపాధి కోసం ట్యాంక్ బండ్ సమీపంలో ఒక స్విమ్మింగ్ పూల్ నిర్మించి ఇవ్వాలని ట్యాంక్ బండ్ శివ కోరారున ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను సిఎం ఆదేశించారు. శివ కుటుంబానికి డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం చేతులమీదుగా సాయం అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన ట్యాంక్ బండ్ శివ, కుటుంబసభ్యులు.

## ఆస్పత్రి నుంచి సోనియా డిశ్చార్జ్

కొనసాగుతుందని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.మార్చి 24న చికిత్స కోసం సోనియాగాంధీ ఆసుపత్రిలో చేరారు. ఆమెకు డాక్టర్ డి.ఎస్.రాణా, డాక్టర్ ఎస్. నంది, డాక్టర్ అరూప్ బసుల బృందం పర్యవేక్షణలో చికిత్సనందించడం జరిగింది. ఇన్ఫెక్షన్ తగ్గించడానికి ఆమెకు యాంటీబయోటిక్స్ అందించారు. చికిత్సకు స్పందించి ఆమె కోలుకున్నారు. మంగళవారం డిశ్చార్జ్ అయ్యారు. ఆమె తదుపరి చికిత్స ఇంటివద్దే కొనసాగుతుంది అని ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ అజరు స్వరూప్ వెల్లడించారు.

## శ్రీశైలంలో అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి

కూడా ఉందని అన్నారు. తాగునీటి కోసం మాత్రమే వినియోగించాలని సమైక్య రాష్ట్రంలో ఇచ్చిన జీవో స్పష్టంగా ఉందని మంత్రి జూపల్లి అన్నారు. తెలంగాణ హైకోర్టులో గతంలో పిల్ ఫైల్ కూడా చేశామని..జస్టిస్ పినాకి గోష్ ఇచ్చిన తీర్పు కూడా ఉందని అన్నారు. కరెంటు ఉత్పత్తి చెయ్యడానికి వీలు లేదని అన్నారు. దొంగతనంగా కరెంటు తీసుకోవాల్సిన ఖర్మ ఏపీకి ఎందుకని అన్నారు మంత్రి జూపల్లి. ధర్నా చేస్తామని చెప్పడంతో ఏపీ ప్రభుత్వం పంపింగ్ ఉపసంహరణ చేసుకుందని అన్నారు. పాలమూరు రైతాంగం, ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని స్పష్టం చేశారు. వాటర్ అలకేషన్ అంశం కోర్ట్ లో పెండింగ్ లో ఉందని... 69 శాతం తెలంగాణకు 31 శాతం ఆంధ్రకు వాటా రావాల్సి ఉందని అన్నారు. ప్రభుత్వం మన రాష్ట్ర హక్కును కాపాడుతుందని.. అక్రమంగా నీటిని తరలిస్తే ప్రజల పక్షాన కాంగ్రెస్ పోరాటం చేస్తోందని అన్నారు. మంత్రి జూపల్లి వ్యాఖ్యలతో ఏపీ తెలంగాణ మధ్య నీటి వివాదం మరోసారి తెరపైకి వచ్చింది.

## పసుపు రైతులకు ప్రభుత్వం భరోసా

వస్తోంది. 1,500 టార్పాలిన్ల పంపిణీ కోసం బిడ్డింగ్ పూర్తి చేశాం. పసుపు కొనుగోళ్లు వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించాం. మేలు రకం పసుపు పంటకు ప్రభుత్వం ఖరారు చేసిన ధర చెల్లిస్తున్నాం. రైతులకు చెల్లింపులు సక్రమంగా జరగాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశాం అని తుమ్మల పేర్కొన్నారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు...ఈ మేరకు పసుపు రైతులకు ఊరటనిస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. అకాల వర్షాలతో పసుపు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని చెప్పారు. తడిసిన పసుపును కోతలు లేకుండా కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దని అధికారులను హెచ్చరించారు. మార్కెట్ యార్డు అధికారులు రైతులను ఇబ్బంది పెడితే.. కఠిన చర్యలు తీసుకుంటామంటూ మంత్రి తుమ్మల వార్నింగ్ ఇచ్చారు. . నిజామాబాద్ మార్కెట్‌కు భారీగా పసుపు వచ్చిందన్నారు. 4,500 కుప్పలు (27,400 బస్తాలు) యార్డుకు చేరిందన్నారు. 500 కుప్పలు బహిరంగ ప్రదేశాల్లో నిల్వ ఉందని చెప్పిన మంత్రి.. పసుపు రక్షణకు 1,500 టార్పాలిన్‌లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. గాలులు, వర్షాలతో 70 - 80 కుప్పలు తడిశాయన్నారు. దీని కారణంగా దాదాపు 40 మంది రైతులకు నష్టం వాటిల్లిందన్నారు. తడిసిన పసుపును పూర్తి తూకంతో కొనుగోలు చేయాలని మార్కెట్ యార్డ్ అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

## కేరళలో రాహుల్ ఉధృత ప్రచారం

ఎన్నికల పోరాటం జరుగుతోందన్నారు. కన్నూరులో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ మాట్లాడారు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తున్న సీపీఎం మాజీ నేతలు వి.కున్హికృష్ణన్, టీవీ గోవిందన్‌లు కూడా రాహుల్ ప్రసంగించిన వేదికపై పాల్గొన్నారు. ఈ ఎన్నికలు రెండు సిద్ధాంతాలకు మధ్య జరుగుతున్న పోరని, తొలిసారి బీజేపీ-లెఫ్ట్ ఫ్రంట్ చేతులు కలపడం అంతా చూస్తున్నామని రాహుల్ అన్నారు. బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టడం ఇష్టంలేకనే ఆ పార్టీలోని కొందరు సీనియర్లు యూడీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని చెప్పారు. లెఫ్ట్ ఫ్రంట్ ఇంకెంతమాత్రం వామపక్ష పార్టీ కాదని, అతివాద రైట్‌వింగ్ పార్టీ అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఎక్కడకు వెళ్లినా ఆలయాలు, మతం గురించి మాట్లాడతారని.. కానీ ఇక్కడకు వచ్చినప్పుడు మాత్రం శబరిమల ఆలయంలో బంగారం తాపడాలు మాయం కావడంపై ఎందుకు మాట్లాడటం లేదని రాహుల్ ప్రశ్నించారు. రాష్ట్రంలో లెఫ్ట్ ఫ్రంట్ తిరిగి గెలవాలని ఆయన కోరుకుంటున్నారని చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం లేదని అన్నారు. సీపీఎంను బీజేపీ కంట్రోల్ చేస్తోందని, యూడీఎఫ్‌ను మాత్రం కాదని చెప్పారు. తనకు సవాల్ విసరగలిగే సత్తా కాంగ్రెస్‌కు మాత్రమే ఉందనే విషయం మోదీకి బాగా తెలుసునని అన్నారు. మోదీని కాంగ్రెస్ ప్రతిఘటించడం అందరికీ తెలుసునని, కానీ మోదీని కేరళ సీఎం కానీ, కేరళ సీఎంను మోదీ కానీ విమర్శించడం ఎవరూ విని ఉండరని రాహుల్ అన్నారు.

## అమరావతిపై కేంద్రం చట్టం

ఈ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం రూ.11,400 కోట్ల నిధులు ఇచ్చిందని గుర్తు చేశారు. నక్కపల్లిలో మిట్టల్ స్టీల్‌ఎ÷-లాంట్‌కు సైతం శంకుస్థాపన చేశామని చెప్పారు. దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. నాడు పట్టిసీమను వ్యతిరేకించారు.. నేడు పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీటిని అందించిందని చెప్పారు. మిగులు నీళ్లను రాయలసీమకు అందిస్తున్నామని పేర్కొన్నారు. తుంగభద్ర డ్యామ్ గేట్లకు సైతం మరమ్మతులు చేస్తున్నామని చెప్పారు. శ్రీశైలం డ్యామ్ ప్లంజ్ పూల్ పూడ్చే పనులు కూడా చేపట్టామని వివరించారు. గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా మార్చేందుకు అనేక ప్రాజెక్టులు తెచ్చామన్నారు. జనాభా దామాషా ప్రకారం అన్ని కులాలకు పదవులు కేటాయించి నాయకత్వాన్ని పెంచుతామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మగ్గాలు ఉన్న చేనేతలకు 200 యూనిట్లు, మరమగ్గాలు ఉన్న చేనేతలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

# అసెంబ్లీలో సమస్యలు చర్చకు రాకుండా చేశారు

ఒకరోజు÷నాన్స్ మినిస్టర్ ప్రిపేర్ అవుతున్నాడని అని సభ ఆపేస్తారు. అసలు సభకు వచ్చి ప్రిపేర్ అవుతారా, ప్రిపేర్ అయ్యాక సభకు వస్తారా..? అని హరీష్ రావు ప్రశ్నించారు. ఒకరోజు విద్యుత్ ఉద్యోగులకు చెక్కులు ఇవ్వాలని 4 గంటలు వృథా చేశారని.. మండిపడ్డారు. కేరళ ఎన్నికల కోసం శాసనసభని 30వ తేదీనే బంద్ పెట్టారు. కేరళ ఎన్నికలు మీకు అవసరం ఏమో..? తెలంగాణ ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీకి శాసనసభ ముఖ్యం, ప్రజా సమస్యలు ముఖ్యమని హరీష్ రావు స్పష్టం చేశారు. శాసనసభలో పహిల్వాన్లు అని రేవంత్ రెడ్డి అంటాడు, కత్తులతో తలలు తీసేస్తామని ఇంకో సభ్యుడు అంటాడు. మరి ఇవన్నీ ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయరా..? కాంగ్రెస్ సర్కార్‌ను హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు అనాగరిక భాష మాట్లాడాడు, మరి అది రిఫర్ చేయరా ఎథిక్స్ కమిటీకి..? అని అడిగారు. మీరు అసెంబ్లీలో మా గొంతు నొక్కే ప్రయత్నం చేసినా, ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని నిలదీస్తూనే ఉంటామని హరీష్ రావు హెచ్చరించారు. రేవంత్ రెడ్డి, సీఆర్ పాటిల్ వ్యాఖ్యలకు మధ్య తేడా లేదని హరీష్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వమే అన్ని అనుమతులు ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు కూడా కాళేశ్వరం చాలా గొప్ప ప్రాజెక్టు అని ప్రశంసించాయి. నితిన్ గడ్కరీ, పీవీ నరసింహన్ లాంటి ఎందరో ప్రముఖులు కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణాకు వరప్రదాయిని అని అన్నారు. ఇటీవల పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం పెట్టిన ఎకనామిక్ సర్వేలో కాళేశ్వరం వల్ల సాగు భూమి విస్తీర్ణత పెరిగిందని చెప్పింది. అసెంబ్లీలో ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా కాళేశ్వరం వల్ల గత రెండేళ్లలో వేల ఎకరాల సాగు భూమి విస్తీర్ణత పెరిగిందని నివేదిక పెట్టాడు. ఆలేరు నియోజకవర్గంలో గంధమల్ల ప్రాజెక్టుకు, మూసీలో తెచ్చే గోదావరి నీళ్లు కాళేశ్వరం నుండి వచ్చేవే కదా అని అన్నారు. సీఆర్ పాటిల్ ఒకసారి తెలంగాణకు వచ్చి ఇక్కడ రైతులను అడిగితే, నీళ్లు ఎప్పుడు వచ్చాయి, ఎలా వచ్చాయని స్పష్టంగా తెలుస్తుందన్నారు. కేవలం బీఆర్ఎస్ పార్టీ మీద బురదజల్లడానికే కాళేశ్వరం గురించి తప్పుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క రూ.50 కోట్లు ఇస్తే ఇంకొక 2 లక్షల ఎకరాల ఆయకట్టు వస్తుందని, రెండేళ్ల నుండి దాదాపు 20 లేఖలు రాస్తున్నా ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందిస్తలేదని అన్నారు. మీకు మా మీద కోపం ఉంటే తీర్చుకోండి.. కానీ ఆ కోపాన్ని రైతుల మీద చూపకండని హరీష్ రావు విజ్ఞప్తి చేశారు.

# నేడు పార్లమెంట్ ముందుకు అమరావతి బిల్లు

మాట్లాడుతూ.. బుధవారం పార్లమెంట్‌లో అమరావతి చట్టబద్ధత కల్పించే బిల్లును ప్రవేశపెట్టనున్నారని తెలిపారు. ఈ బిల్లు ద్వారా రాజధాని రైతులకి మరింత భరోసా వస్తోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రైతులు నమ్మకంతోనే.. రాజధానికి భూములు ఇచ్చారన్నారు. రాష్ట్రంలోని పరిస్థితులను కేంద్రం అర్థం చేసుకుందని చెప్పారు. గత జగన్ ప్రభుత్వం రాజధానిని అడ్డుకోవాలని చూసిందని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి రాజధానికి 30 వేల ఎకరాలని.. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన మాట మార్చారని గుర్తు చేశారు. వైఎస్ జగన్ ఇప్పుడు అసెంబ్లీకి వచ్చినా? రాకున్నా రాష్ట్ర ప్రజలు పట్టించుకోరని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు పేర్కొన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలకు రాజధానిపై అసలు స్పష్టత లేదని విమర్శించారు. రాజధాని అమరావతికి తాము వ్యతిరేకం కాదని వైసీపీకి చెందిన సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పిన విషయాన్ని ఎంపీ లావు గుర్తు చేశారు. వైసీపీ నేతలు ఒక్కొక్కరు ఒక్కో విధంగా రాజధానిపై మాట్లాడుతున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు రైతులకు మాట ఇచ్చారని.. ఇప్పుడు దానిని నిలబెట్టుకున్నారని వివరించారు. ఏపీ పునర్విభజన చట్టంపై తాను పార్లమెంట్‌లో ఇప్పటి వరకు 20 సార్లకు పైగా మాట్లాడానని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు గుర్తు చేశారు. లోక్ సభకు రాజధాని అమరావతి బిల్లు రాబోతుందని.. ఇది ఒక ఆంధ్రుడిగా తనకు గర్వంగా ఉందని విజయనగరం ఎంపీ కె. అప్పలనాయుడు తెలిపారు. అమరావతి రాజధానిగా ఉండాలని 30 వేల ఎకరాల భూములను రైతులు ఇచ్చారని వివరించారు. 2014లో సీఎం చంద్రబాబు నాయుడు పిలుపు ఇస్తే రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చారని చెప్పారు. దేశంలో ఎక్కడ ఇలా జరగలేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భూసేకరణ చంద్రబాబు నాయుడు హయాంలోనే జరిగిందని.. రాజధాని సైతం వారి హయంలోనే గుర్తిస్తున్నారని ఎంపీ అప్పలనాయుడు వివరించారు. అమరావతి రాజధాని నిర్మాణంపై వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఎన్నో కుట్రలు చేశారని విమర్శించారు. వైసీపీ నేతలు సైతం రాజధాని నిర్మాణం జరగకుండా అడ్డుకున్నారని పేర్కొన్నారు. ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఇది చెంపపెట్టు అన్నారు. రాజధాని అమరావతిపై జగన్ తన వక్రబుద్ధి చూపించారని చెప్పారు. అమరావతి బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపిందన్నారు. ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి రూపుదిద్దుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడి దార్శనికత అందరికీ తెలుసునన్నారు. అమరావతి కోసం ప్రాణత్యాగం చేసిన రైతులకు ఈ సందర్భంగా పాదాభివందనం చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఎంపి అప్పలనాయుడు చెప్పారు.

## ఏప్రిల్ 2 నుంచి పెద్ద ఎత్తున గ్రామసభలు

ప్రజా పాలన -ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రజా పాలన -ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గ్రామసభలను పెద్ద ఎత్తున నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన ప్రజాభవన్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు. గ్రామ సభలు నిర్వహించే క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే తరహాలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను డిప్యూటీ సీఎం ఆదేశించారు. మొదట ముఖ్యమంత్రి సందేశం వినిపించి ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పెద్ద ఎత్తున చదివి వినిపించాలని సూచించారు. రైతు భరోసా లబ్దిదారుల పేర్లు, 200 యూనిట్ల విచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల జాబితాను సాధ్యమైనంతవరకు గ్రామ సభలో చదివి వినిపించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు జూన్ 2 నుంచి అందరికీ జీవిత బీమా అమలు చేయబోతున్న విషయాన్ని వివరించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం ఆ కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు గ్లాస్ పాలు, మూడు రోజులపాటు రాగి జావా అందిస్తున్న విషయాన్ని వివరించాలన్నారు. ఇంటర్ కళాశాలల విద్యార్థులకు కొత్తగా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న విషయం అందరికీ తెలిసేలా వివరించాలన్నారు. వీటిని వివరించే క్రమంలో సాంస్కృతిక శాఖ, పౌర సంబంధాల శాఖ సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తున్నాం, గ్రామాల వారిగా విడుదలైన నిధుల వివరాలను అందుబాటులో పెట్టుకుని గ్రామసభ రోజు ఆ గ్రామానికి ఎంత చేరిందో ప్రకటించాలి అన్నారు. ÷-రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం అవుతున్న తీరును ఎప్పటికప్పుడు చీఫ్ సెక్రటరీ మరియు ప్రణాళికా శాఖ జిల్లా కలెక్టర్ ల నుంచి సమాచారం సేకరిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకే పరిమితం కాదు మౌలిక సదుపాయాల అభివృద్ధి, సేవా రంగాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు పోతున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు.

# ఉచిత బస్సుతో మహిళలకు మేలు

ప్రారంభమైన మహాలక్ష్మి పథకం అద్భుత ఫలితాలను ఇస్తోందని మంత్రి వెల్లడించారు. ఇప్పటివరకు 290 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించి.. దాదాపు 10 వేల కోట్ల రూపాయలను ఆదా చేసుకున్నారని తెలిపారు. మహిళా ప్రయాణికులను కేవలం ప్రయాణికులుగా మాత్రమే కాకుండా, వారిని ఆర్టీసీకి యజమానులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ప్రతిరోజూ 65 లక్షల మంది ప్రయాణికుల్లో 40 లక్షల మంది మహిళలే ఉంటున్నారని.. 97 డిపోల పరిధిలో రోజూ 35 లక్షల కిలోమీటర్లు బస్సులు తిరుగుతున్నాయని మంత్రి పొన్నం తెలిపారు. ఈ భారీ లక్ష్యాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్న డ్రైవర్లు, కండక్టర్లకు ఆయన ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా రాఖీ వంటి పండుగ దినాల్లోనూ కుటుంబాలకు దూరంగా ఉండి సేవలందించిన కార్మికుల కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. ఎలక్ట్రిక్ బస్సుల విషయంలో కొందరు కావాలని తప్పుదోవ పట్టిస్తున్నారని, యూనియన్ల పేరుతో రెచ్చగొట్టే చర్యలను మానుకోవాలని హెచ్చరించారు. తెలంగాణకు ఆర్టీసీయే లైఫ్ లైన్ అని ప్రజల రవాణా అవసరాలను తీర్చడంలో ఆర్టీసీ అగ్రస్థానంలో ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీని రాష్ట్రంలోని ప్రతి మూలకు చేర్చేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామన్నారు. నియోజకవర్గాల వారీగా కొత్త రూట్లు, కొత్త బస్సులు , బస్ స్టేషన్ల అభివృద్ధిపై ప్రజా ప్రతినిధుల నుంచి నివేదికలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే హైదరాబాద్‌లో 340 కొత్త రూట్లలో బస్సులను ప్రారంభించామని త్వరలో రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని సర్వీసులు అందుబాటులోకి వస్తాయని స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమంపై స్పందిస్తూ.. బకాయిలను తీరుస్తున్నామని, యూనియన్ల ఏర్పాటు, ఆర్టీసీ విలీనం అంశాలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని మంత్రి పొన్నం వెల్లడించారు.

# జాతీయస్థాయిలో పంచాయితీలకు పురస్కారాలు

చర్యలకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలకు స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించిన పంచాయతీగా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలంలోని బొక్కసం పాలెం జాతీయ స్థాయిలో ప్రథమ స్థానాన్ని దక్కించుకోవడం విశేషమని పవన్ అన్నారు. అదేవిధంగా సుపరిపాలన విభాగంలో విశాఖపట్నం జిల్లా శృంగవరం గ్రామ పంచాయతీ మొదటి స్థానంలో నిలవడం అభినందనీయమని తెలిపారు. గ్రామ స్థాయిలో పేదరిక నిర్మూలన, జీవనోపాధి మెరుగుదల అంశాల్లో వైఎస్ఆర్ కడప జిల్లా చెమ్ముళ్లపల్లి గ్రామం జాతీయ స్థాయిలో రెండో స్థానం సాధించగా, మౌలిక సదుపాయాల కల్పనలో స్వయం సమృద్ధి సాధించిన పంచాయతీల్లో ప్రకాశం జిల్లా గుండమల గ్రామ పంచాయతీ మూడో స్థానంలో నిలిచింది. ఇక, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గ పరిధిలోని కుప్పం మండలం జాతీయ స్థాయిలో మూడో అత్యుత్తమ మండలంగా ఎంపిక కావడం ప్రత్యేకంగా నిలిచింది. గత ఏడాది కూడా పంచాయతీరాజ్ శాఖ వివిధ విభాగాల్లో నాలుగు అవార్డులు గెలుచుకున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ విజయాలకు కారణమైన గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, అధికారులు అందరికీ పవన్ కల్యాణ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. గ్రామీణాభివృద్ధికి తమ కృషిని గుర్తించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్‌కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ అవార్డులు తమపై మరింత బాధ్యతను మోపాయని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# 2నుంచి గ్రామసభల నిర్వహణ

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రామకృష్ణారావు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే తెలియజేసిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ ప్రకారం ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ప్రజలు అధికంగా పాల్గొనేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, రాష్ట్ర బడ్జెట్‌లో ప్రకటించిన కొత్త పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

సభల సందర్భంగా లబ్దిదారుల అభిప్రాయాలను సేకరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఫీల్డ్ స్థాయిలో అమలు, ప్రజల భాగస్వామ్యం, విభాగాల మధ్య సమన్వయం ఎంతో కీలకమని సిఎస్ పునరుద్ఘాటించారు. కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా సక్రమంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లను కోరారు.అనంతరం ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ గ్రామ సభలలో అనుసరించాల్సిన కార్యకలాపాల క్రమాన్ని కలెక్టర్లకు వివరించారు. అన్ని జిల్లాల్లో సమావేశాలు ఒకే విధంగా, సమర్థవంతంగా జరగేందుకు నిర్మిత అజెండాను ఆయన వివరించారు. కాగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ / అర్బన్ డెవలప్‌మెంట్ కార్యదర్శి టి.కె. శ్రీదేవి మాట్లాడుతూ వార్డు సభల సందర్భంగా 100 శాతం పన్ను వసూళ్లు సాధించిన మున్సిపల్ సిబ్బందిని సత్కరించాలని సూచించారు.

ఇది పట్టణ పాలనలో ఉత్తమ పనితీరును గుర్తించి ప్రోత్సహించడానికి చేపట్టిన చర్య అని ఆమె పేర్కొన్నారు. అనంతరం ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి క్రిస్టినా జోంగ్తు ప్రసంగిస్తూ ఏప్రిల్ 6 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న హెల్త్ వీక్ గురించి కలెక్టర్లకు వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలను నిర్వహించి ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడంపై దృష్టి సారించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ప్రధాన కార్యదర్శి శ్రీధర్, ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

# బెంగాలీలను బిజెపి అవమానం చేస్తోంది

టీఎంసీ అభ్యర్థులు ఎవరనేది కాకుండా తన నాయకత్వాన్ని మాత్రమే చూడాలని ఈ సందర్భంగా ఓటర్లను మమతాబెనర్జీ కోరారు. 294 నియోజకవర్గాల్లోనే తననే అభ్యర్థిగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఓటర్ల జాబితాలో అవకతలను ప్రధానంగా ఆమె తన ప్రసంగంలో ప్రస్తావిస్తూ, ఒకేరోజు 30,000 అప్లికేషన్లు దాఖలైనట్టు పార్టీ నేత అభిషేక్ బెనర్జీ వద్ద సమాచారం ఉందని తెలిపారు. బెంగాల్ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసేందుకు బిహార్, రాజస్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఓటర్లను బీజేపీ దిగుమతి చేసుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తోందని ఆరోపించారు. 'బిహార్‌లో చేసినట్టుగానే రైల్వేలను ఉపయోగించుకుని బయట ప్రాంతాల నుంచి ఓటర్లను రప్పించేందుకు బీజేపీ ప్లాన్ చేస్తోంది' అని అన్నారు. భారత ఎన్నికల కమిషన్‌పై మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ చెప్పినట్టు ఈసీఐ నడుచుకుంటోందని, బీజేపీ-ఈసీ కలిసి ప్రజాస్వామిక, రాజ్యాంగ హక్కులను



ఊడలాక్కుంటాయని ఆరోపించారు. ఓటర్ల లిస్ట్‌లో కొందరిని టా÷-గ్గ్÷ట్ చేసి తొలగించడం, మరికొందరిని జాబితాలో చేర్చడం జరుగుతోందన్నారు. తప్పుడు ఫారం-6 అప్లికేషన్లతో బీహార్ ఓటర్ల జాబితాలో చేరేందుకు ప్రయత్నించిన పలువురు బీజేపీ కార్యకర్తలు పట్టుబడినట్టు చెప్పారు. ఇది కేవలం ఓటర్ల హైజాకింగ్ కిందకే వస్తుందన్నారు. చట్టబద్ధత కలిగిన 60 లక్షల అప్లికేషన్లు ఇప్పటికే పెండింగ్‌లోనే ఉన్నాయని అన్నారు. బల్క్ ఎంట్రీలను మాత్రం ఫాస్ట్ ట్రాక్ చేస్తున్నారని అన్నారు. ఇదెంతమాత్రం రొటీన్ పక్రియ కాదని, స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు నిర్వహించడంపై జరుగుతున్న దాడి అని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే బెంగాల్‌లో మాంసాహారంపై నిషేధం విధిస్తుందని, దొడ్డిదారిన ఎన్ఆర్‌సీ తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. సాంస్కృతిక ఆంక్షలు, వివాదాస్పద విధానాలు అవలంబిస్తోందని అన్నారు.

# సంపాదకీయం

## భారత ఎన్నికల తీరు మారాల్సిందే !

ఎన్నికల సంస్కరణలు చేయకుండా, పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెంచినంత మాత్రాన భారత్ భవిష్యత్ మారదు. రాజకీయ పార్టీలకు మేలు చేసే నిర్ణయాలు తప్ప ప్రజలకు ఒనగూరే ప్రయోజనం లేదు. ప్రధానంగా పదేపదే సభ్యులు కొందరే పార్లమెంటుకు, అసెంబ్లీలకు ఎన్నికవుతున్నారు. దీనిని అరికట్టాల్సి ఉంది. సీట్లు పెంపు తీరును తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి తప్పు పడుతున్నారు. దీంతో దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని అంటున్నారు. దీనిపైనా చర్చించాలి. దేశంలో ప్రజలకు రాజకీయ అవకాశం రావాలి. ముఖ్యంగా దళిత, గిరిజన, మహిళలకు పెద్ద ఎత్తున అవకాశాలు రావాలి. వారిని ఈ దేశ అధికారంలో భాగస్వామ్యం చేయాలి. కానీ అలా జరగడం లేదు. కేవలం కొన్ని సీట్లు వారికి కేటాయిస్తు న్నాయి. రాకీయంగా దళితులు, గిరిజనులకు కనీసం 50శాతం సీట్లు రిజర్వ్ చేయాలి. అందులోనూ గతంలో వరుసగా ఎన్నికవుతూ వస్తున్న వారిని మళ్లీ పోటీకి దూరం చేయాలి. అలాగే రెండు టర్మ్‌లకు మించి అవకాశం లేకుండా సంస్కరణలు చేయాలి. లేదా రాజ్యాంగ సవరణ చేయాలి. అప్పుడే ఇప్పుడు పాతుకు పోయిన వారు బయటకు పోతారు. పార్లమెంట్, అసెంబ్లీలో కొత్తతరం ప్రవేశిస్తుంది. కొత్తగా ఆలోచిస్తారు. ఇటీవల పార్లమెంటులో ఎన్నికల సంస్కరణలపై చర్చ తూతూ మంత్రంగా సాగింది. అసలు విషయాలను పక్కదారి పట్టించేలా చేశారు. ఇలాంటి విషయాలను ఏ ఒక్కరూ ప్రతిపాదించలేదు. అధికార బిజెపి లేదా ఎన్‌డిఎ కూడా పక్కాగా ఎన్నికల సంస్కరణల ప్రతిపాదనలు ప్రకటించడం లేదు. విపక్షనేత రాహుల్ కేవలం సర్‌ను వ్యతిరేకించడం మాత్రమే అలవాటు చేసుకున్నారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ఊరేగుతున్న రాహుల్‌కు రాజ్యాంగంలో ఏముందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఎందుకంటే ఎన్నికల ప్రక్రియ విఫలం అవుతోంది. డబ్బున్న వారే ఎన్నికవుతున్నారు. ఒక్కరే పదేపదే చట్టసభల్లో ఉంటున్నారు. వీలయితే జీవితాంతం చట్టసభ సభ్యులుగా ఉంటున్నారు. ఇక దొంగ ఓట్లను చేర్పించి, ఓట్లను చోరీ చేస్తున్నారు. పదేపదే ఎన్నికల నిర్వహణతో దేశ ఖజానాపై భారం మోపుతున్నారు. ఒకేదేశం, ఒకే ఎన్నిక అంటున్న బిజెపి కూడా దీనిపై సమగ్ర విధానం ప్రకటించడం లేదు. మన ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాలను చర్చించి, రాజ్యాంగ సవరణకు పూనుకోవాలి. ప్రధానంగా దేశానికి భారంగా మారిన పదేపదే ఎన్నికల నిర్వహణ విధానం మారాలి. అన్ని రాష్ట్రాల్లో ఒకే తడవలో ఎన్నికలు జరిగేలా చూడాలి. రాజకీయ పార్టీలు నిరంతరం ఎన్నికలు ఉండాలని కోరుకుంటున్నాయి. అలాగే తావే నిరంతరం ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో తిష్టవేయాలని చూసుకుంటున్నారు. ఇదే వీరి ఎన్నికల సంస్కరణగా ఉంది. ఇలాంటి ఎన్నికల వల్ల కొందరే ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్నారు. అలాగే ఒక వ్యక్తి రెండుచోట్ల పోటీ చేసే పద్దతిని కూడా రద్దు చేయాలి. గతంలో రాహుల్ రెండుచోట్ పోటీ చేశారు. మోడీ చేశారు. ఇప్పుడు తమిళనాట విజయ్ కూడా రెండుచోట్ల పోటీ చేస్తున్నారు. దీనివల్ల కూడా ఖజానాపై భారం పడుతుంది. ఇలాంటి విషయాల్లో అన్ని పార్టీలది ఒకటే దారిగా ఉంది. ఎందుకంటే ప్రజాస్వామ్యం ముసుగులో నేతలు నియంతలుగా మారుతున్నారు. ఈ క ÷-రమంలో ఇప్పుడు పార్లమెంట్, అసెంబ్లీ సీట్ల పెరగడం వల్ల మరికొందరు చట్టసభల్లోకి వస్తారు. దీంతో ఖజానాపై మరింత భారం పడుతుంది. అలాగే వారికి సౌకర్యాలు పెరుగుతాయి. అందువల్ల ప్రజాప్రతినిధులకు లక్షల్లో జీతాలు, జీతభత్యాలు, పెన్షన్లను కూడా రద్దు చేయాలి. ఒక్కో ప్రజాప్రతినిధి రెండేసి పెన్షన్లు కూడా పొందుతున్నారు. పార్లమెంటుకు పనిచేసి, అసెంబ్లీకి ఎన్నికైన వారు రెండుచోట్లా పెన్షన్లు పొందుతున్నారు. అందుకే చట్టసభలకు తప్ప, సభ్యులకు అధికారాలే తక్కువగా ఉంటే సమస్య రాదు. చట్టసభలకు ఎన్నికైన సభ్యులకు అలవిమాలిన సౌకర్యాలను కూడా తగ్గించాలి. పెన్షన్లు తక్షణం ఎత్తేయాలి. 2026 జనాభా గణన ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంది. ఒకే దేశం, ఒకేఎన్నిక అంటే పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలకు ఒకేసారి ఎన్నికల నిర్వహణ జరగాలి. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ జరగాల్సిందే. అలాగే దొంగ ఓట్లు లేకుండా పక్కాగా ఓటరు కార్డు ఉండాలి. నిరంతరం ఓటరు జాబితాను సమీక్షించే విధానం రావాలి. ఎక్కడ నివాసం ఉంటే అక్కడే ఓటేసేలా చట్టబద్దత ఉండాలి. నేతలు రెండు పర్యాయాలకు మించి పోటీ చేసే అవకాశం లేకుండా చూడాలి. ఒక దేశం, ఒక ఎన్నిక అనేది బీజేపీకి ప్రయోజనాలను సమకూరుస్తుందనే వాదనలో పసలేదు. పార్లమెంటు, రాష్ట్ర శాసనసభకు ఒకేసారి ఎన్నికలు జరపడం వల్ల అధికారంలో ఉన్న పార్టీకి పరిస్థితులు అనుకూలమవుతాయని వితండ వాదనతో దీనిని వ్యతిరేకిస్తున్నారు. అందుకే ఎన్నికల సంస్కరణ అనేది ఓటర్లకు సంబంధించినది మాత్రమే కాదు. యావత్తు భారత జాతికి సంబంధించినది. ఇది పార్లమెంటులో ప్రస్తుతం ఉన్న ఎంపిల వ్యవహారం అస్సలు కానేకాదు. తమను అత్యున్నత చట్టసభకు తీసుకువచ్చి, తద్వారా అధికారాన్ని అప్పగించిన ఓటర్లు తమ ఓటు దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సి ఉంది. పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం నియమ నిబంధనలను మార్చాల్సిన ఆవశ్యకత విషయమై పార్లమెంటేరియన్లంతా చర్చించాలి. అలాగే ఎన్నికలలో ధనబలం, కండబలం ప్రభావాన్ని తగ్గించేందుకు తీసుకురావాల్సిన చట్టాల గురించీ చర్చించాలి. ఎన్నికల సమగ్రత, నిష్పాక్షికత చాలా ముఖ్యం అన్న విషయం ఇక్కడ గుర్తించాలి. ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాల కారణంగా రాజకీయ నేతలు అనుసరిస్తున్న వికృతాలను నిరోధించేందుకు పార్లమెంటు చర్చించడం కూడా ముఖ్యం. ప్రధానంగా ప్రజల భాగస్వామ్యం పెరగాలి. పేదలైన ప్రజలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం రావాలి. అవసరమైతే ఇందుకు నిబంధనలు లేదా రిజర్వేషన్లు పెట్టాలి. చట్టసభల్లో నిరంతరం కొత్తవాళ్లు ఎన్నికలైతేనే అవినీతి, మోనోపలి తగ్గుతుంది.

# బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక, కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

**గోదావరి పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లు: ముఖ్యమంత్రి బాసర పర్యటనకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి: రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు.**



నిర్మల్ జిల్లా, మార్చి 31,(విజన్ ఆంధ్రా);బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక ఆహ్లాదక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు అన్నారు. ఏప్రిల్ 6న బాసర ఆలయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రానున్నందున, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ఆయన సమీక్షించారు. ముందుగా పలు నిర్మాణాలు చేపట్టబోయే ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పలు నిర్మాణాలకు సంబంధించి శంకుస్థాపనలు చేసే ప్రాంతాలను చూశారు. పనుల ప్రారంభోత్సవాల ఏర్పాటుకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. అనంతరం ఆలయంలో ముఖ్యమంత్రి నిర్వహించు పూజలకు సంబంధించి వివరాలను చర్చించారు.ఆ తర్వాత దేవాలయ కార్యనిర్వహణ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. బాసర ఆలయానికి దేశవ్యాప్తంగా ఎంతో చారిత్రాత్మక ప్రశస్తి ఉందని, ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ముఖ్యమంత్రి బాసర పర్యటన సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారని వివరించారు. బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా సకల వసతులను కల్పిస్తామని పేర్కొన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని అన్నారు. రానున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి బాసరలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పుష్కర ఘాట్ మరమ్మత్తు, నూతన పుష్కర ఘాట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇప్పటి నుంచే అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణ పనులను ప్రారంభించాలని అన్నారు. జిల్లాలో పుష్కరాల నిర్వహణకు సంబంధించి వివరాలన్నింటినీ ఎప్పటికప్పుడు స్వయంగా సమీక్షిస్తానని వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తామని అన్నారు. ఆయా శాఖలకు సంబంధించి అధికారులు నిర్వర్తించాల్సిన బాధ్యతలపై సంబంధిత ఆదేశాలు జారీ చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయడానికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే రానున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి బాసరలో అవసరమైన ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, తహసిల్దార్ పవన్ చంద్ర, వివిధ విభాగాల ఇంజనీరింగ్ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో 'బియాండ్ అప్లయన్సెస్' ఎక్స్ పీరియన్స్ స్టోర్




హైదరాబాద్, మార్చి 31 (విజన్ ఆంధ్ర) : భారత దేశంలోని ప్రముఖ స్మార్ట్ కిచెన్ టెక్నాలజీ బ్రాండ్ 'బియాండ్ అప్లయన్సెస్' హైదరాబాద్‌లో తొలి ఎక్స్ పీరియన్స్ స్టోర్‌ను ప్రారంభించినట్లు సంస్థ వ్యవస్థాపకుడు, సీఈఓ ఈశ్వర్ కె.వికాస్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇది ఒమ్నిచానల్ విస్తరణలో కీలక మైలు రాయిగా నిలిచిందన్నారు. ఇప్పటికే ఆన్‌లైన్ విక్రయాల్లో బలమైన స్థానం సంపాదించిన ఈ సంస్థకు, ఈ ప్రాంతం నుంచి నిరంతర డిమాండ్ రావడం వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఈ-కామర్స్ ఆదాయంలో హైదరాబాద్ ఎప్పటికప్పుడు టాప్-3 మార్కెట్లలో ఒకటిగా నిలుస్తోందని అన్నారు. కొంపల్లిలో ఏర్పాటు చేసిన ఈ ఎక్స్ పీరియన్స్ స్టోర్‌ను నిజమైన కిచెన్ వాతావరణంలో తీర్చిదిద్దారని తెలిపారు. కస్టమర్లు ఆండ్రాయిడ్ ఆధారిత చిమ్నీలు, ప్లగ్ ఎన్ ప్లే చిమ్నీ, హాబ్‌టాప్స్, కుక్‌టాప్స్ వంటి ఉత్పత్తులను ప్రత్యక్షంగా చూసి అనుభూతి పొందేలా రూపొందించినట్లు చెప్పారు.

# మహిళా సాధికారతకు 'మహాలక్ష్మి' పథకం భరోసా: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 31, (విజన్ ఆంధ్ర) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకముగా చేపట్టిన 'మహాలక్ష్మి' పథకం మహిళల ఆర్థికాభివృద్ధికి, సాధికారతకు పెద్దపీట వేస్తోందని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్యారెంటీలలో భాగంగా మహిళలకు, ట్రాన్స్‌జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం ఒక విప్లవాత్మక నిర్ణయమని కొనియాడారు.ఈ పథకం ప్రారంభం నుండి రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 290 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారని, తద్వారా వారు సుమారు 10,000 కోట్ల రూపాయల ప్రయాణ ఛార్జీలను ఆదా చేసుకున్నారని వెల్లడించారు. ఆదిలాబాద్ జిల్లాలో ఈ పథకం కింద సుమారు 2.55 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకున్నరని, ఛార్జీల రూపంలో ఆదిలాబాద్ డిపో 106 కోట్లు, ఉట్నూరు డిపో 28 కోట్ల రూపాయలకు పైగా ఆదా చేసుకున్నారని తెలిపారు. మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, త్వరలోనే ప్రతి ఎస్.హెచ్.జి మహిళకు హెల్త్ ప్రొఫైల్ తయారు చేస్తామని ప్రకటించారు. క్యాన్సర్ వంటి వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామని, పి.హెచ్.సి కేంద్రాల ద్వారా ఈ పైలట్ ప్రాజెక్టును మొదలుపెడతామని తెలిపారు. అలాగే, మహిళలు బస్సుల్లో ప్రయాణించడమే కాకుండా, స్వయంగా బస్సులను నడిపేలా జిల్లా సమాఖ్యకు ఆర్టీసీ బస్సులను కేటాయించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని వెల్లడించారు. పథకం ద్వారా ఆదా అయిన సొమ్మును మహిళలు తమ కుటుంబ అవసరాలకు, పిల్లల చదువులకు వినియోగించుకోవాలని ఆయన సూచించారు.అనంతరం మహిళ, ట్రాన్స్ జెండర్ ప్రయాణికులను, ఉద్యోగులను కలెక్టర్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ రవీందర్ రాథోడ్, జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, మెప్మా పిడి రాజు, ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎంలు శ్రీహర్ష, రామయ్య, డిఎం ప్రతిమ, పట్టణ తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్టీసీ, ఇతర శాఖల మహిళ ఉద్యోగులు, మహిళా ప్రయాణికులు, ట్రాన్స్ జెండర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అహింస, సత్యం మార్గంలో పయనించడమే భగవాన్ మహావీరునికి ఇచ్చే అసలైన నివాళి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 31, (విజన్ ఆంధ్ర) అహింస, సత్యం మార్గంలో పయనించడమే భగవాన్ మహావీరునికి ఇచ్చే అసలైన నివాళి అని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. జిల్లా కేంద్రం లో స్థానిక రాణిసతిజీ కాలనీలోని మహావీర్ భవన్‌లో మంగళవారం భగవాన్ మహావీర్ స్వామి జన్మ కళ్యాణక్ మహోత్సవం (మహావీర్ జయంతి) వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, జైన్ సమాజం పరిమాణంలో చిన్నదైనప్పటికీ, వారు పాటించే సూత్రాలు దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. భగవాన్ మహావీరుడు బోధించిన సత్యం, అహింస అనే సూత్రాలు కేవలం జైన్ సమాజానికి మాత్రమే పరిమితం కాదని, అవి యావత్ మానవాళికి దిశానిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు. గతంలోనూ ప్రధానమంత్రి జైన్ సమాజం యొక్క ప్రాముఖ్యతను వివరించారని గుర్తు చేస్తూ, ప్రతి ఒక్కరూ తమ వృత్తిలో భాగంగా పేదలకు, అట్టడుగు వర్గాలకు సేవ చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా వైద్యులు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం, వ్యాపారవేత్తలు పేదలకు పౌష్టికాహారం అందించడం వంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. మహావీర్ జయంతి రోజున అహింసను చాటిచెప్పేలా మాంసాహార విక్రయశాలలను మూసివేయడంపై అమలు చేసే దిశగా తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. "జీవించు - జీవించనివ్వు" అనే నినాదాన్ని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, మనుషులకే కాకుండా మూగ జీవాలకు, ప్రకృతికి కూడా హాని తలపెట్టకూడదని ఉద్ఘాటించారు. జైన్ సూత్రాలను చిన్నతనం నుంచే పిల్లల్లో పెంపొందించడం ద్వారా వారు ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం జైన్ సమాజం ప్రతినిధులు కలెక్టర్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జైన్ సమాజం ప్రతినిధులు అజయ్ కుమార్ బోగవత్, రుషబ్ కందర్, విపుల్ కందర్, ధరమ్ చాంద్ చౌదరి, భక్తులు, అధికారులు, సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

# యాసంగి ధాన్యం కొనుగోలు ప్రతి గింజ రైతు చెంత నుంచే ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ అంకిత్




కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర): జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహిస్తూ రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. ఐడిఓసి సమావేశ మందిరంలో జరిగిన సమీక్షలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలిసి వివిధ శాఖల అధికారులతో సమగ్రంగా ఏర్పాట్లపై చర్చించారు. జిల్లాలో మొత్తం 1,87,309 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా సన్న రకం: 1,35,365 మె.టన్నులు దొడ్డు రకం: 51,944 మె.టన్నులు రైతుల కోసం 168 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేశాము అని అవసరమైతే మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేస్తాము అని తెలియ చేశారు.

మద్దతు ధరలు: ఏ గ్రేడ్:2389,,బి గ్రేడ్: 2369,సన్న వడ్లకు అదనంగా 500 బోనస్, రైతుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు: టెంట్లు, షెడ్ నెట్‌లు, చలువ పందిళ్లు, తాగునీరు, ORS ప్యాకెట్లు,టోకెన్ విధానం ద్వారా రద్దీ నియంత్రణ, పారదర్శకతకు ప్రాధాన్యం: క్రాప్ బుకింగ్ ఆధారంగా టోకెన్లు, ఐరిస్ స్కానర్ ద్వారా నమోదు,అదే రోజు ఆన్‌లైన్ ఎంట్రీ & రైస్ మిల్లులకు తరలింపు

కఠిన హెచ్చరికలు: తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు సరిహద్దుల వద్ద చెక్‌పోస్టులు అక్రమ ధాన్యం రవాణాపై నిఘా

రైతులు తీసుకురావాల్సిన పత్రాలు: ఆధార్ కార్డు,బ్యాంక్ వివరాలు ,పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్,ఆధార్‌కు లింక్ అయిన మొబైల్,

ఇతర సూచనలు: గన్నీ సంచులు సరిపడా నిల్వ, మాయిశ్చర్ మీటర్లు, టార్పాలిన్లు సిద్ధం, మద్దతు ధరలు, నాణ్యతా ప్రమాణాల ప్రదర్శన,అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.


# వాలా విజయ జగన్నాధరావు గార్ల జ్ఞాపకార్థం పాఠశాలకు డెస్క్ బెంజిలు

జన్నారం, మార్చ్ 31 (విజన్ ఆంధ్ర) : వాలా విజయ జగన్నాధరావు గార్ల జ్ఞాపకార్థం ప్రతిమ ఫౌండేషన్ కరీంనగర్ వారి సౌజన్యంతో ట్రస్ట్ సభ్య లు బోయిన పల్లి ఉషారాణి, బోయినపల్లి హరిణి వాల అశోక్ రావులు మంగళవారం రోజున జన్నా రం మండలంలోని బాదంపల్లి గ్రామ మండల పరి షత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థుల సౌకర్యా ర్థం 60 డ్యూయల్ డెస్క్ బెంచిలను పంపిణీ చేశా రు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సామల్ల విజ యలక్ష్మి లక్ష్మీరాజం, వీడీసీ చైర్మన్ అండ్ వైస్ చైర్మ న్ కాసెట్టి లక్ష్మణ్, బెడద సత్తయ్య, ఉపసర్పంచ్ ల క్ష్మీనారాయణ, పాఠశాల ప్రధానో పాధ్యాయులు జాడి ప్రభాకర్, సీనియర్ ఉపాధ్యాయులు విద్యా సాగర్, పంచాయతీ సెక్రటరీ సంతోష్, ప్రాథమిక పాఠశాల



ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, మ ల్యాల మహేష్, మల్యాల తిరుపతి, మాజీ ఎంపీటీ సీ కాసు వెంకన్న, డీలర్ రమేష్, కాసెట్టి వెంకన్న, కాసెట్టి తిరుపతి , తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం విజయోత్సవాలు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మార్చి 31 (విజన్ ఆంధ్ర): మహాలక్ష్మి పథకం- మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్ ప్రయాణం విజయోత్సవాలు పురస్కరించుకొని మహిళలు ఆదా చేసిన ప్రయాణ ఖర్చు రూ.10,012 కోట్లు దాటిన సందర్భంగా జిల్లా కేంద్రం లోని భువనగిరి బస్ స్టాండ్ నందు విజయోత్సవ సమావేశము నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమమునకు ఎ.భాస్కర్ రావ్ అదనపు కలెక్టర్ స్తానిక సంస్థలు , తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ భువనగిరి మున్సిపల్ చైర్మెన్ , పొతం శెట్టి మంజుల వెంకటేష్ భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మెన్ , శ్రీ మహ్మద్ అవైస్ చిస్తీ జిల్లా గ్రందాలయ చైర్మెన్ , శ్రీ టి. నాగిరెడ్డి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి , శ్రీ కృష్ణారెడ్డి ఆర్.డి.ఓ. భువనగిరి ముఖ్య అతిదులుగా హాజరయినారు.ఎ.భాస్కర్ రావ్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు మాట్లాడుతూ "మహిళల స్వేచ్ఛా ప్రయాణం తెలంగాణకు గర్వం" అని తెలియ జేస్తూ ఉచిత బస్సు ప్రయాణము పదకమును వినియోగించుకున్న విధముగా ప్రభుత్వ ఆసుపత్రి మరియు ప్రభుత్వ పాఠశాల లో అందించే ఉచిత సేవలను కూడా ఉపయోగించుకోవాలి అని మహిళలను ఉద్దేశించి కోరినారు.టి.నాగిరెడ్డి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మాట్లాడుతూ మహిళా సాధికారత లక్ష్యముగా యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రతి మండలము మహిళా సమాఖ్య కు ఒక బస్సు కొనుగోలు చేయుటకు ౦వతీజూ నుండి అనుమతులు వచ్చాయి, అట్టి బస్సులను ఆర్టీసీ వారికి అద్దె ప్రాతి పదికన ఇవ్వగా నెలవారీ కిరాయి ప్రతి నెల రూ.69500/- లు మండల మహిళా సమాఖ్య ఖాతా లో జమ చేయబడుతాయి , జిల్లా సమాఖ్య కార్యాలయము నిర్మాణము జిల్లా కలెక్టర్ కార్యాలయము ఆవరణ లో పూర్తి కావచ్చింది, మహిళలకు యాదాద్రి భువనగిరి జిల్లా లో బ్యాంక్ ఋణాలు రూ.611 కోట్లు లక్ష్యము కాగా రూ.632కోట్లు లోన్ రూపేణా ఇప్పించగా 99 శాతము రుణాలు మహిళలు సకాలములో చెల్లిస్తున్నారు అని తెలిపినారు. శ్రీ కృష్ణారెడ్డి ఆర్.డి.ఓ. భువనగిరి గారు మాట్లాడుతూ మహిళలు ఉచిత ౽ఞజ బస్సు ప్రయాణము వినియోగించుకునే విధానములో ప్రతి మహిళలు ప్రయాణము చేస్తే అయ్యే టికెట్ ఖర్చులను ఒక హుండీ లో జమ చేసి సంవత్సరము చివరలో వాటిని లెక్కించుకొని ఇతర అవసరాల నిమిత్తము పొదుపు చేయవలసినదిగా సూచించినారు. ఈ సమావేశములో శ్రీ కొండల్ రావు ఇంచార్జి మున్సిపల్ కమీషనర్ గారు , శ్రీ సి.ఎచ్ మురళీకృష్ణ డి.యం ఆర్.టి.సి. యాదగిరిగుట్ట , మున్సిపల్ కౌన్సిలర్ లు రేణుక జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు, పల్లవి కార్యదర్శి , అలివేలు కోశాధికారి , కోట జంగారెడ్డి అడిషనల్ డి.ఆర్.డి.ఓ. మరియు అధిక సంఖ్య లో మహిళలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి

ఆత్మకూర్(ఎం) మార్చ్ 31(విజన్ ఆంధ్ర ) పల్లెర్ల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన గజవెల్లి చంద్రామౌళి అనారోగ్యంతో మృతి చెందరు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి అనంతరం వారి కుటుంబ సభ్యులకు 3000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమం లో రాములు ఉప్పలయ్య శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



# పదవీ విరమణ అనంతరం ఆరోగ్యం పై దృష్టి సారించాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

పదవీ విరమణ పొందిన అధికారులను ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ.
సుదీర్ఘకాలం సేవలందించి పదవి విరమణ పొందిన సర్కిల్ ఇన్స్పెక్టర్, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్.
అధికారులకు దంపతులతో సహా సత్కారం.
అధికారుల ప్రశంసలు, మన్ననలు పొంది సర్వీస్ నందు ఎలాంటి రిమార్కులు లేకుండా రిటైర్మెంట్.
సిబ్బంది పోలీసు వ్యవస్థకు చేసిన సేవలు మరువలేనివి
పదవి విరమణ పొందిన అధికారులు.
1) జాదవ్ గుణవంత్ రావ్ (సర్కిల్ ఇన్స్పెక్టర్, డిసిఆర్బి)
2) జాదవ్ లింభాజీ నాయక్,(ఏఎస్ఐ, మావల పోలీస్ స్టేషన్.)



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 31, (విజన్ ఆంధ్ర): పదవీ విరమణ అనంతరం ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. పదవీ విరమణ పొందిన ఇరువురు అధికారులకు జిల్లా ముఖ్య కార్యాలయానికి ఆహ్వానించి కుటుంబ సభ్యుల సమక్షంలో పదవీ విరమణ కార్యక్రమాన్ని శాలువా పూలమాలతో సత్కరించి, బహుమతి ప్రధానం చేసి సన్మానించారు. ఉద్యోగం నందు భర్త ఎలాంటి చింతలు లేకుండా విధులు నిర్వర్తించాలంటే భార్య సహకారం ఎంతగానో ఉంటుందని, భార్యాభర్తలు ఇద్దరిని సత్కరించడం జరిగింది. ఇరువురు అధికారులు సుదీర్ఘకాలం పాటు పోలీసు వ్యవస్థకు సేవలందించి ఈరోజు పదవి విరమణ పొందడంతో వారు చేసిన సేవలను పోలీసు వ్యవస్థ చిరకాలం గుర్తించుకుంటుంది అన్నారు. సంఘవిద్రోహశక్తులతో పోరాటంలో, శాంతిభద్రతల సమస్యలు తలెత్తినప్పుడు నివారించడంలో కీలక పాత్ర పోషించిన సిబ్బంది, ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకుండా, సర్వీస్ నందు ఎలాంటి రిమార్కులు లేకుండా పదవీ విరమణ పొందడం గర్వకారణం.

జాదవ్ గుణవంత్ రావ్, డిసిఆర్బి సర్కిల్ ఇన్స్పెక్టర్.

1983 సంవత్సరంలో పోలీసు వ్యవస్థలోకి కానిస్టేబుల్ గా అడుగుపెట్టి అంచలంచలుగా 1993 సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్ గా, 2003 సంవత్సరంలో ఏఎస్ఐ, గా 2012 సంవత్సరంలో ఎస్సైగా, 2021 సంవత్సరంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొంది జిల్లా ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకొని ఈరోజు పదవీ విరమణ పొందడం జరిగింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నందు ఉన్న పోలీస్ స్టేషన్లో చురుకుగా విధులు నిర్వర్తిస్తూ అధికారుల ప్రశంసలను, మన్నులను పొందడం జరిగింది. స్వస్థలం ఉట్నూర్ మండలం ఎంథా గ్రామానికి వ్యక్తి, ఉట్నూర్ మండల కేంద్రంలో స్థిరపడినారు. పోలీసు వ్యవస్థలో సుదీర్ఘ కాలం పాటు దాదాపు 43 సంవత్సరముల పాటు విధులు నిర్వర్తించి ఎలాంటి రిమార్కులు లేకుండా ఆరోగ్యంగా పదవి విరమణ పొందడం జరిగింది. చేసిన సేవలకు మెచ్చి రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం ఉత్తమ సేవా పథకాన్ని అందించి గౌరవించింది. ప్రస్తుతం సంవత్సరం కాలం నుండి డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందడం జరిగింది.

జాదవ్ లింభాజీ నాయక్ - ఏఎస్ఐ, మావల

1989 సంవత్సరంలో పోలీసు వ్యవస్థలోకి కానిస్టేబుల్ గా అడుగుపెట్టి అంచలంచలుగా 2012 సంవత్సరంలో హెడ్ కానిస్టేబుల్ గా, 2018 సంవత్సరంలో ఏఎస్ఐగా పదోన్నతి పొంది ప్రస్తుతం మావల పోలీస్ స్టేషన్ నందు విధులు నిర్వర్తించడం జరుగుతుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నందు మరియు సంఘవిద్రోహ శక్తులతో పోరాటంలో కీలక పాత్ర పోషించడం తో ప్రభుత్వం గుర్తించి సేవా పథకాన్ని అందించి గౌరవించింది. దాదాపు 37 సంవత్సరాల పాటు పోలీసు వ్యవస్థలో కొనసాగి అన్ని రకాల విధులు నిర్వర్తించి ఎలాంటి రిమార్కులు లేకుండా సర్వీస్ పూర్తిచేసుకుని, ఆరోగ్యంగా పదవి విరమణ పొందడం జరిగింది . ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, అదనపు ఎస్పి అడ్మిన్ పి మౌనిక, పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు, గిన్నెల సత్యనారాయణ, సిసి కొండరాజు, జస్వాల్ కవిత, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రత్న నేషనల్ అవార్డు గ్రహీతకు సన్మానం



భూపాలపల్లి జిల్లా 31 మార్చి (విజన్ ఆంధ్ర): భూపాలపల్లి రెడ్డి కాలనీ ఎల్బీనగర్ పద్మశాలి సహకార సంఘం గౌరవ సలహాదారులు ఎన్నో సోషల్ వర్క్ చేస్తూ ముందుకు వెళ్తున్నటువంటి భీమనాధుని సత్యనారాయణ కి బహుజన సాహిత్య అకాడమీ వాళ్లు ఆయన చేసే సేవల ను గుర్తించి సేవ రత్న నేషనల్ అవార్డు తిరుపతిలో ప్రధానం చేయడం యావత్ పద్మశాలి లకు చాలా సంతోషకరం అటువంటి వ్యక్తికి ఈరోజు రెడ్డి కాలనీ ఎల్బీనగర్ పద్మశాలి సహకార సంఘం తరపున సంఘం సభ్యులు ఘనంగా భీమనాధుని సత్యనారాయణ ని సాల్వతో మరియు పూల బోకెతో సన్మానించడం జరిగింది ఇలాంటి అవార్డులు సత్యనారాయణ ఇంకా ఎన్నో తీసుకోవాలని కోరుకుంటున్నాము ఈ కార్యక్రమంలో బుధారపు రాయమల్లు అధ్యక్షులు గుండేటి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు గుండేటి రమేష్ ప్రధాన కార్యదర్శి బూర కుమారస్వామి సెక్రటరీ గోరంటల విక్రమ సేన కుసుమ కృష్ణమోహన్, గుండేటి రాజు, మంతెన ఓంకార్, గుండేటి సమ్మయ్య పాల్గొన్నారు.

## పంట మార్పిడి పై అవగాహన రైతులకు కీలక సూచనలు



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 01(విజన్ ఆంధ్ర): భద్రాద్రి కొత్తగూడెంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో పంట మార్పిడి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు పంటల మార్పిడి వల్ల కలిగే ప్రయోజనాలను శాస్త్రవేత్తలు వివరించారు. ఈ సందర్భంగా సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ డాక్టర్ టి భరత్ మాట్లాడుతూ, పంట మార్పిడి చేయడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు ఎరువుల అవసరాన్ని కూడా తగ్గించవచ్చని తెలిపారు.

రైతులకు సూచనలు:

వానాకాలంలో వరి సాగు చేసిన తర్వాత యాసంగిలో అపర పంటలు వేయాలి .పెసర, మినుము, బొబ్బెర, ఉలవలు వంటి పప్పు పంటలు వేరుశెనగ, ప్రొద్దుటూరు, నువ్వులు, ఆవాలు వంటి నూనె గింజ పంటలు సాగు చేయాలి

పంట మార్పిడి ప్రయోజనాలు:

నీటి ఆదా ఎరువుల వినియోగం తగ్గింపు,భూమి సారాన్ని కాపాడటం,అధిక దిగుబడి & మంచి ఆదాయం,అలాగే సమగ్ర వ్యవసాయ పద్ధతులు, ప్రకృతి వ్యవసాయం అవలంబించడం ద్వారా రైతులు స్థిరమైన ఆదాయం పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాజేశ్వరి, ఉద్యాన అధికారి మీనాక్షి, శాస్త్రవేత్త శివ, ఫిషరీస్ శాస్త్రవేత్త రవీందర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సుమారు 35 మంది రైతులు పంట మార్పిడి చేయకపోవడానికి గల కారణాలను కూడా వివరించి, శాస్త్రవేత్తలతో చర్చించారు. రైతులు పంట మార్పిడిని అవలంబించడం ద్వారా ఖర్చులు తగ్గించి, లాభాలను పెంచుకోవచ్చని అధికారులు సూచించారు.

## నటరాజ కళాక్షేత్రం విద్యార్థులకు జాతీయ స్థాయి గుర్తింపు




జన్నారం, మార్చ్ 30 (విజన్ ఆంధ్ర) : నటరాజ కళాక్షేత్రం విద్యార్థులకు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో కీర్తి అకాడమీ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్ర మాలలో జన్నారం, లక్షటిపేట నటరాజ కళాక్షేత్రం విద్యార్థులు పాల్గొని అధ్భుతమైన ప్రదర్శన కనబ రచి మంగళవారంరోజున కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారి చేతుల మీదుగా బాల పురస్కార్ అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా కళా క్షేత్రం మాస్టార్ నర్మద గౌడ్ తోపాటు విద్యార్థులను ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అభినందించారు.

## ఆన్లైన్ దరఖాస్తుల సమర్పణకు గడువు పొడిగింపు ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు

ఖమ్మం, మార్చి- 31 ( విజన్ ఆంధ్ర): షెడ్యూల్డ్ కులాల అభ్యర్థుల కోసం ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025-26 క్రింద బ్యాంకు లింకేజీతో ఆర్థిక మద్దతు, బ్యాంకు లింకేజీ లేని పథకాలను కల్పించేందుకు ఫేజ్-1, ఫేజ్-2లకు సంబంధించిన ఆన్లైన్ నమోదు గడువును ఏప్రిల్ 8 వరకు పొడిగించినట్లు ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు (tsobmms.cgg.gov.in) వెబ్ సైట్ ద్వారా ఏప్రిల్ 8 లోపు తప్పనిసరిగా ఆన్లైన్లో నమోదు చేసుకొని, నమోదు చేసుకున్న దరఖాస్తుకు సంబంధిత పత్రాలను జతచేసి ఎంపీడీఓ/ మునిసిపల్ కార్యాలయంలో సమర్పించాలని, గడువు లోగా సమర్పించని దరఖాస్తులు పరిగణలోనికి తీసుకోబడవని, ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని అర్హత గల ఎస్సీ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సి కార్పొరేషన్ ఇడి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎన్ హెచ్ ఆర్ సి ఆధ్వర్యంలో ఎస్సైకి సన్మానం



శాలిగౌరారం,మార్చి 31, (విజన్ ఆంధ్ర): మండలంలో ట్రాఫిక్,రోడ్డు సేఫ్టీ గురించి ప్రజలకు ఎక్కువ అవగాహన కార్యక్రమాలు చేపట్టిన ఎస్సై డి సైదులు జిల్లా ఉత్తమ ఎస్ఐగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్,ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఎస్సై సైదులుకు ప్రశంస పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. జిల్లా ఉత్తమ ఎస్ఐగా ఎంపికైన సైదులును ఎన్ హెచ్ ఆర్ సి ఉమ్మడి నల్లగొండ జిల్లా సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీపూరి పరాంకుశం, బల్లెం నవనీత, జిట్ట బోయిన మహేష్, సిరిపంగి రఘు,తుల వెంకటేశ్వర్లు, నార్కట్పల్లి పరమేశ పాల్గొన్నారు.

## మున్సిపల్ అభివృద్ధికి పెద్దపీట: రూ. 158 కోట్లతో ఆదిలాబాద్ మున్సిపల్ బడ్జెట్ ప్రతిపాదనలు




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 31, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్ సమావేశాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష తో కలిసి ఆయన నిర్వహించారు. ఈ సమావేశంలో రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆదాయ వ్యయాలపై సుదీర్ఘంగా చర్చించి, మొత్తం రూ. 157.97 కోట్లతో (సుమారు రూ. 158 కోట్లు) అంచనా ఆదాయ వ్యయాలకు కౌన్సిల్ ఆమోదంతో ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీ పురోభివృద్ధిలో బడ్జెట్ అత్యంత కీలకమని, గత ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎంతవరకు చేరుకున్నామో సమీక్షించుకుంటూ, కొత్త సంవత్సరానికి తగిన ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. మున్సిపాలిటీ ఆదాయ వనరులను పెంచుకోవడంతో పాటు, అనవసర ఖర్చులను తగ్గించుకోవాలని కలెక్టర్ సూచించారు. మున్సిపాలిటీలో పారిశుధ్యం, మంచినీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ వంటి మౌలిక సదుపాయాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అమృత్ పథకం కాలపరిమితిని మరో ఏడాది పొడిగించినట్లు, దీని ద్వారా పెండింగ్లో ఉన్న డ్రైనేజీ, మంచినీటి పనులను పూర్తి చేస్తామని తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా కార్మికుల జీతాలు, వాహనాల నిర్వహణ కోసం బడ్జెట్లో తగిన నిధులు కేటాయించినట్లు వివరించారు. గ్రీన్ బడ్జెట్ కింద మున్సిపల్ చట్టం ప్రకారం 10% నిధులను పచ్చదనం పెంచడానికి కేటాయించడం జరిగిందన్నారు. ప్రభుత్వ గ్రాంట్లు, మున్సిపల్ సొంత ఆదాయం మధ్య సమతుల్యత పాటిస్తూ పారదర్శకమైన బడ్జెట్ను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కౌన్సిల్ సభ్యులు బడ్జెట్ అంశాలపై చర్చించి, వార్డుల్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక అమలులో వార్డు కౌన్సిలర్లు చురుకైన పాత్ర పోషించాలని, జిల్లా యంత్రాంగం తరపున మున్సిపాలిటీకి పూర్తి సహకారం ఉంటుందని కలెక్టర్ హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, వార్డుల వారీగా వెనుకబడిన ప్రాంతాలు, విలీన గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం బడ్జెట్ లో ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. కొత్తగా విలీనమైన ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు స్మశాన వాటికల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వనున్నామని, మున్సిపాలిటీకి వచ్చే ఆదాయ వనరులైన ఆస్తి పన్ను, నల్లా పన్ను ఖాళీ స్థలాల పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. అందరి సహకారంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రాజు, వైస్ చైర్మన్ రోహిత్, వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా లో 20% ప్రమాదాల మరణాలను తగ్గించడమే లక్ష్యం

40 సైన్ బోర్డులు ఏర్పాటు.
అరైవ్ అలైవ్ లో భాగంగా ఏర్పాటు చేసిన సూచిక బోర్డులు
అదిలాబాద్ నుండి మహారాష్ట్ర మాండ్వి (కిన్వట్) కి వెళ్లే రహదారి మొత్తంలో సూచిక బోర్డులు ఏర్పాటు.
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



ఆదిలాబాద్ జిల్లాలో గణనీయంగా ప్రమాదాల సంఖ్యను తగ్గించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం నూతన విధానాలతో ప్రజలలోకి వెళ్తూ ప్రమాదాల నివారణకు కృషి చేస్తుంది. అందులో భాగంగానే మంగళ వారం ఆదిలాబాద్ పట్టణం నుండి మహారాష్ట్ర- మాండ్వి (కిన్వట్) కి వెళ్లే రహదారిపై రాంపూర్ రోడ్డు ప్రారంభం నుండి మహారాష్ట్ర సరిహద్దు వరకు 40 సూచిక బోర్డులను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగానే మంగళ వారం తాంసి మండలం పొన్నారి గ్రామం వద్ద ఏర్పాటు చేసిన సూచిక బోర్డు లను ప్రారంభించడం జరిగింది. ఆదిలాబాద్ నుండి మహారాష్ట్రకు వెళ్లే ప్రధాన రహదారులలో ఒకటైన ఈ జాతీయ రహదారి పై సూచిక బోర్డులను ఏర్పాటు చేసి గణనీయంగా ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా జిల్లా పోలీసు వ్యవస్థ కృషి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే కల్వట్ల వద్ద, క్రాసింగ్ వద్ద, బ్రిడ్జిల వద్ద, గ్రామాల వద్ద మరియు ప్రమాదకర మూల మలుపుల వద్ద వాహనదారులకు అర్థమయ్యేలా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో సూచిక బోర్డులను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాల లో మరణాలను 20% తగ్గించడమే లక్ష్యం అని ప్రతి గ్రామం నందు ప్రతి వాహనదారునికి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ చైతన్య పరుస్తుంది. రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, రాంగ్ సైడ్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ లాంటివి చేయవద్దని తెలిపారు. ముఖ్యంగా మద్యం సేవించడం ద్వారా ప్రమాదాలు జరిగే ఆస్కారం ఎక్కువగా ఉన్నందున వాహనదారులు మద్యం సేవించి వాహనాలను నడపవద్దని తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం సమయాలలో అన్ని రహదారులపై పోలీసు సిబ్బంది డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తూ ప్రమాదాలను అరికట్టేందుకు తమ వంతు పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, రూరల్ సీఐ కే ఫణి ధర్, ఎస్సై తాంసి ఎస్ జీవన్ రెడ్డి, పున్నారి గ్రామ సర్పంచ్ భూమన్న, ఉపసర్పంచి రామిరెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మార్చ్ 31 (విజన్ ఆంధ్ర):ప్రభుత్వ ఆదేశముల మేరకు ఏప్రిల్, మే, జూన్ మూడు నెలల రేషన్ పంపిణీని ఏప్రిల్ 2026 లో అందజేస్తున్నట్లు కలెక్టరు (పౌరసరఫరాలు) శ్రీ వెంకా రెడ్డి తెలియజేసినారు. రేషన్ లబ్ధిదారులు రేషన్ షాపుల నుండి మూడు నెలల బియ్యం కోటాను ఏప్రిల్ 2026 మాసంలోనే పొందాలి అని తెలిపారు. లబ్ధిదారులు అందుకు అనుగుణంగా సంచులు, రవాణా సౌకర్యం చూసుకోవలసినదిగా సూచించారు. జిల్లాలో ఉన్నటువంటి 2,50,789 రేషన్ కార్డులలోని 7,91,142 మంది యూనిట్లకుగాను 15,031.035 మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయించినట్లు తెలిపినారు. అనంతరం, కలెక్టరు (పౌరసరఫరాలు) శ్రీ వెంకా రెడ్డి వలిగొండ మండలంలోని గన్ని గోదాము, బఫర్ గోదాము, పెట్రోల్ బంకు, వాసవి రైస్ మిల్ లను తనిఖీ చేసినారు.

## పరాక్వాట్ విషానికి నిషేధం



ఖమ్మం మార్చి 31 (విజన్ ఆంధ్ర): శ్రీరక్ష ఆరోగ్య యాత్ర పోరాటం ఫలించింది. తెలంగాణలో పారాక్వాట్ నిషేధించబడిన సందర్భంగా ఈరోజు ఖమ్మం జిల్లా లకారం ట్యాంక్ బండ్ వద్ద డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన విజయోత్సవ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ అసోసియేషన్ సభ్యులు మరియు శ్రీరక్ష ఆరోగ్య యాత్ర సభ్యులుపాల్గొన్నారు..

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా డాక్టర్ గోంగూర



ఖమ్మం, మార్చి 31 ( విజన్ ఆంధ్ర ): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు ఎన్నికైనందుకు పార్టీ అన్ని వర్గాల నుండి అభినందనలు అందుకుంటున్నారు. ఖమ్మం జిల్లాలో బిజెపి నిర్మాణానికి, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు అండగా ఉంటారని, వారు చేస్తున్న సామాజిక సేవలు కూడా ఇటీవల ప్రభుత్వాలు గుర్తించాయని, మిత్రులు శ్రేయోభిలాషులు పార్టీ వర్గాలు అభినందనలు తెలియజేస్తున్నారు.

## అరైవ్ అలైవ్ లో భాగంగా ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలు చేయించిన పోలీసులు - రోడ్డు భద్రతపై కీలక సూచనలు చేసిన జిల్లా ఎస్పీ డి.జానకి




మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 31 (విజన్ ఆంధ్ర ): ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం "అరైవ్ అలైవ్" సందర్భంగా మహబూబ్నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలను పోలీసులు నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేందర్ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డి.జానకి హాజరై ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షల కార్యక్రమాన్ని ప్రారంభించి, రోడ్డు భద్రత, ప్రమాదాలపై అవగాహన కల్పించ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు.

ఆటోలకు ట్రాఫిక్ నంబర్లు వేయించుకోవడం వల్ల డ్రైవర్లకు, పోలీసులకు గుర్తింపు సులభమవుతుందని, ప్రయాణికులు మరిచిపోయిన వస్తువులను సులభంగా గుర్తించి తిరిగి అందించవచ్చని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్ వినియోగం చూపుపై ప్రభావం చూపి ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. అధిక వేగంతో వాహనం నడపడం వల్ల జరిగే ప్రమాదాలనుద్రూ ద్వారా వివరించారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ పాటించాలని సూచించారు. అలాగే పార్కింగ్ మరియు బస్ స్టాండ్ ల వద్ద వాహనాలను సింగిల్ లైన్లో పార్క్ చేయాలని సూచించారు. కంటి పరీక్షల అనంతరం అవసరమైన ఆటో డ్రైవర్లకు కళ్లజోళ్లు త్వరలోనే కంటి పరీక్షలు రాగానే పంపిణీ చేయడం జారుతుంది. ఆటో డ్రైవర్లు మంచి పేరు సంపాదించుకుని, ప్రజలను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలని ఎస్పీ కోరారు.

రోడ్డు భద్రత మనందరి బాధ్యత

సురక్షితంగా ప్రయాణిద్దాం - సురక్షితంగా గమ్యాన్ని చేరుదాం

ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ సిబ్బందికి రెండు నెలల పాటు ఉచితంగా మజ్జిగ ప్యాకెట్లు అందించేందుకు ముందుకు వచ్చిన "మునాఫ్ మిల్క్ పాయింట్" (విఎన్ఆర్ డెయిరీ) యజమాని మొహమ్మద్ మునాఫ్ ని జిల్లా ఎస్పీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్లు భాస్కర్ రెడ్డి, బాల్య నాయక్, 100 మంది ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి సమిష్టి కృషి

## జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్, సీపీ వెల్లడి

నిజామాబాద్, మార్చి 31 :( విజన్ ఆంధ్ర) మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగంపై గట్టి నిఘా కొనసాగించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన మత్తు పదార్థాల నిరోధక కమిటీ జిల్లా స్థాయి సమావేశం జరిగింది. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన చర్యలపై చర్చించి, వాటి నిరోధానికి అవలంభించాల్సిన చర్యలపై అధికారులకు కలెక్టర్, సీపీ దిశానిర్దేశం చేశారు. గడిచిన రెండు మాసాలలో జిల్లాలో ఎక్సైజ్, పోలీస్ శాఖల అధ్వర్యంలో నిర్వహించిన దాడులు, పట్టుబడిన గంజాయి, అల్ప్రాజోలం ఇతర మత్తు పదార్థాలు, నమోదైన కేసుల గురించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యువతను, విద్యార్థులను మత్తుకు బానిసలుగా మారుస్తున్న మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. పోలీస్, ఎక్సైజ్, రవాణా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో కమిటీగా ఏర్పడి పక్కాగా కృషి చేయాలన్నారు.డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలను చైతన్యపరచేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. అన్ని పాఠశాలలు, కళాశాలల్లో ప్రహరీ క్లబ్స్, యాంటీ డ్రగ్ కమిటీలు క్రియాశీలక పాత్ర పోషించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.




ఈ కమిటీలను బలోపేతం చేస్తూ పూర్తి స్థాయిలో అవి పని చేసేలా చూడాలన్నారు. కొంతమంది గర్భిణీ మహిళలు సైతం క్లోరోఫాం, డైజోఫాం, అల్ప్రాజోలం వంటి హానికారకమైన పదార్థాలను వినియోగిస్తూ తయారు చేసిన కల్తీ కల్లు సేవిస్తున్నట్లు సమాచారం ఉందని, ఇది వారి ఆరోగ్యాన్ని దెబ్బ తీయడంతో పాటు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం పై కూడా తీవ్ర దుష్ప్రభావం చూపుతుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని గర్భిణీ స్త్రీలు కల్తీ కల్లు బారిన పడకుండా గ్రామగ్రామాన అంగన్వాడి కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలలో సైతం మత్తు పదార్థాల గురించి ప్రజల్లో చైతన్యం పెంపొందించాలని సూచించారు. ప్రధాన రహదారుల పక్కన దాభాలలో విస్తృత తనిఖీలు నిర్వహించాలని ఫుడ్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు. తద్వారా ఓపీఎం (నల్లమందు) వంటి వాటి వినియోగాన్ని గుర్తించి నియంత్రించవచ్చని సూచించారు. రెసిడెన్షియల్ స్కూళ్లు, కళాశాలల్లో విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, విద్యార్థులచే వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించేలా చూడాలన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలను రవాణా చేసే వారిని, వాటిని విక్రయిస్తున్న వారిని, వాటిని వినియోగిస్తున్న వారిని పక్కాగా గుర్తిస్తూ గట్టి నిఘా కొనసాగిస్తున్నామని పోలీస్ కమిషనర్ పి.సాయిచైతన్య తెలిపారు. ఇప్పటికే పలువురిని అరెస్టు చేశామని, ఇకపై మరింత కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, అల్ప్రాజోలం వంటి మత్తు పదార్థాల రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే పోలీసులకు సమాచారం అందించాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు కూడా ఫోన్ చేసి తెలియజేయవచ్చని సీ.పీ సూచించారు. మత్తును కలుగజేసే ఔషధాలు పక్కదారి పట్టకుండా, వాటి వినియోగం పై కూడా పర్యవేక్షణ జరపాలని జిల్లా ఔషధ నియంత్రణ విభాగం అధికారులకు సూచించారు. పాఠశాలలు, కళాశాలలకు 100 మీటర్ల దూరం లోపు సిగరెట్లు, గుట్కాలు వంటి విక్రయాలు జరుగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, డీఈఓ అశోక్, డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ దుర్గా ప్రమీల,.డీటీఓ ఉమా మహేశ్వరరావు, జిల్లా ఔషధ నియంత్రణ అధికారిణి శ్రీలత, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, డీడబ్ల్యూఓ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అద్భుతమైన క్రీడా కారులున్నారు

### స్పోర్ట్స్ యూనివర్సిటీకి కేంద్రం ఆర్థిక సాయం అందించాలి

### పార్లమెంట్లో గలమెత్తిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



విజన్ ఆంధ్ర (31): తెలంగాణ క్రీడారంగ అభివృద్ధి కోసం పార్లమెంట్ వేదికగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పార్లమెంట్ ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడుతూ. రాష్ట్రం నుంచి సమగ్ర ప్రతిపాదనలు సమర్పించినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నిధుల మంజూరులో చూపుతున్న నిర్లక్ష్యం వేదనకు గురి చేస్తుందని, గుజరాత్, ఉత్తర ప్రదేశ్ వంటి రాష్ట్రాలకు భారీగా నిధులు కేటాయిస్తూ, తెలంగాణపై మాత్రం వివక్ష చూపించడం ఏంటో మీ నైతికత ప్రజలకు తెలియ జేయాలని, తెలంగాణ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో దేశానికి గౌరవం తీసుక వస్తుంటే, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు ప్రోత్సాహం అందించాల్సిన బాధ్యత కేంద్రానికి లేదా అంటూ ప్రశ్నిస్తూ, రాజకీయ ప్రయోజనాల కోసం దక్షిణాది రాష్ట్రాలను పక్కన పెట్టే ధోరణి సరైంది కాదు అంటూ పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం పై తన స్వరాన్ని వినిపించారు, క్రీడా కారులకు న్యాయం జరిగే వరకు తన పోరాటం కొనసాగిస్తానని అన్నారు

# ‘లాస్య రంజని‘ ఆధ్వర్యంలో నయనానందకరంగా సాగిన గురువందనం




హైదరాబాద్ మార్చ్ 2026 విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ. విశ్వనాథ్ ) : ప్రఖ్యాత ఆంధ్ర నాట్య గురువు, పద్మశ్రీ డాక్టర్. నటరాజ రామకృష్ణ 103 వ జయంతిని పురస్కరించుకుని ఆ మహనీయుడిని స్మరించుకుంటూ ప్రముఖ “లాస్య రంజని క్లాసికల్ డాన్స్ అకాడమీ“ వ్యవస్థాపకురాలు, ఉపాధ్యక్షురాలు, వృత్తిపరమైన ఆంధ్రనాట్య శాస్త్రీయ నర్తకి, ప్రముఖ నాట్య గురువు ‘రేఖ గరిశకుర్తి‘ నృత్య రూపకల్పనలో ఆలయ, ఆస్థాన నర్తనం ‘ఆంధ్రనాట్యం‘ నృత్యాంశాలను శిష్యులతో కలిసి నేత్రపర్వంగా ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసలను అందుకున్నారు. సోమవారం సాయంత్రం రవీంద్ర భారతి మెయిన్ హాల్ హైదరాబాద్లో లాస్య రంజని నిర్వహించిన ఈ గురు వందనం కార్యక్రమంలో కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత గురువు డాక్టర్ . కళా కృష్ణ సమర్థ మార్గదర్శకత్వంలో నాట్య గురువు ‘రేఖ గరిశకుర్తి‘ తన విద్యార్థులతో కలసి చక్కటి నట్టువాంగానికి, గాత్రానికి, పక్క వాయిద్యాలకు అనుగుణంగా ఆలయ ఆస్థాన నర్తనం ఆంధ్రనాట్యం నృత్యాంశాలు పుష్పాంజలి, కుంభహారతి, అలరింపు, వినాయక కౌతమ్, మనవి వర్ణము, వెంకటేశ్వర కృతి జావలి, నటరాజు రామకృష్ణ పై ఒక శబ్దంతో కూడిన నృత్యము, చివరిగా శివ పంచముఖ ధ్యానము నృత్య ప్రదర్శనలు ఎంతో సృతిపక్వంగా, లయబద్ధంగా, భావ, రాగ, తాళాలకు అనుగుణంగా చక్కనటి అభినయంతో నయనానందకరంగా, అద్భుతంగా ప్రదర్శించి అతిథులు, ప్రేక్షకులను అలరించి వారి హృదయాలను దోచుకున్నారు. శుభాకాంక్షలు అందుకున్నారు. ఈ సందర్భంగా నాట్య గురువు ‘రేఖ గరిశకుర్తి‘ మాట్లాడుతూ, తాను ఐదేళ్ల వయసు నుండి ఆంధ్రనాట్యం నేర్చుకోవడం ప్రారంభించానని తెలిపారు. పద్మశ్రీ డాక్టర్. నటరాజ రామకృష్ణ, పేరిణి శ్రీనివాస్, డాక్టర్. కళాకృష్ణ, డాక్టర్. పేరిణి కుమార్ వంటి ప్రఖ్యాత గురువుల వద్ద శిక్షణ పొందే అదృష్టం తనకు కలిగిందని తెలిపారు. ప్రస్తుతం లాస్య రంజనిలో తాను ఆంధ్రనాట్యం శిక్షణను 60 మంది విద్యార్థులకు ఇస్తున్నానని తెలియజేశారు.

# శోభాయాత్రలో శాంతి భద్రతలే ప్రధానం- సిపి సాయి చైతన్య



నిజామాబాద్ మార్చ్31( విజన్ ఆంధ్ర): నిజామాబాద్ జిల్లాలో నలుమూల ప్రాంతంలో ఏప్రిల్ 2న హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించనున్న శోభాయాత్రకు సంబంధించి పోలీస్ శాఖ ముందస్తు ఏర్పాట్లు చేపట్టింది. ఈ నేపథ్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య మంగళవారం బోధన్ పట్టణంలోని లయన్స్ క్లబ్ సమావేశ మందిరంలో ర్యాలీ నిర్వాహకులు, వివిధ సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ, హనుమాన్ జయంతి వేడుకలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. గత సంవత్సరంలో అనుసరించిన మార్గంలోనే ర్యాలీ నిర్వహించుకోవాలని, కొత్త మార్గాలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. ర్యాలీ సమయంలో డీజే సౌండ్ సిస్టమ్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించామని, డ్రోన్ల వినియోగానికి అనుమతి లేదని తెలిపారు. నిర్వాహకులు తప్పనిసరిగా వాలంటీర్లను ఏర్పాటు చేసి వారికి ముందుగానే సూచనలు ఇవ్వాలని, ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని ఆయన అన్నారు. ఎవరైనా నియమాలు ఉల్లంఘిస్తే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ సమావేశంలో ఏసీపీ పి. శ్రీనివాస్, ఎస్‌హెచ్ఓ వెంకట్ నారాయణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, ఇతర పోలీస్ అధికారులు, అలాగే హిందూ ధర్మ ప్రచార మండలి మరియు విశ్వ హిందూ పరిషత్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పరిపాలన అధికారి మురళీధర్ రావు పదవి విరమణ

## తలమానికమైన పరిపాలన అధికారి పదవికి వన్నె తెచ్చిన మురళీధర్ రావు ని సన్మానించిన కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి జిల్లా 31 మార్చి (విజన్ ఆంధ్ర): కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారిగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన ఆర్ మురళీధర్ రావు ఆత్మీయ పదవి విరమణ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మురళీధర్ రావు సిన్సియర్, రెస్పాన్సిబుల్ అధికారి అని, విధుల పట్ల ఆయన చూపిన నిబద్ధత, కర్తవ్యం ఇతర ఉద్యోగుల కు ఆదర్శనీయమని ఆయన సేవలను కొనియాడారు. రెవెన్యూ శాఖలో 30 సంవత్సరాలు ప్రజలకు విశిష్ట సేవలు అందించడంలో ఆయన విధులు అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చురుకుదనం, పారదర్శకతతో పనిచేస్తూ, కార్యాలయ పనితీరును మెరుగుపర్చడంలో కీలకంగా వ్యవహరించారని అన్నారు. ఇలాంటి అంకితభావంతో పనిచేసే అధికారుల వల్లే పరిపాలన వ్యవస్థకు మరింత గౌరవం, విశ్వాసం పెరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా మురళీధర్ రావును పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, టిజిఓ కార్యదర్శి సునీల్ కుమార్ టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి షఫీ సర్వార్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంగం అధ్యక్షులు శంకరయ్య, అధికారులు, సిబ్బంది పదవీ విరమణ చేసిన మురళీధర్ రావుకు శుభాకాంక్షలు తెలిపారు.

# కష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి





హత్నూర(విజన్ ఆంధ్ర ): కష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని నర్సాపూర్ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు మంగళవారం హత్నూర మండలం దౌల్తాబాద్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో నూతన తరగతుల గదులనిర్మాణానికి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి ఏదో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష సాధన దిశగా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. నేటి ఆధునిక సమాజంలో ఎక్కువ శాతం విద్యార్థులు సెల్ఫోన్లకు బానిసలు అవుతున్నారని వాటిని పక్కన పెట్టి చదువుపై శ్రద్ధ చూపించాలన్నారు నేడు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఫలితాలు సాధిస్తున్నాయని తెలిపారు అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని వారి సేవలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు కాగా నూతన భవన నిర్మాణానికి సంస్థ ముందుకు రావడం అభినందనీయమని సంస్థ ప్రతినిధులను కొనియాడారు. ఓ సాడ్ సంస్థ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు కార్యక్రమంలో హత్నూర తాసిల్దార్ పర్వీన్ షేక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణారెడ్డి హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి హత్నూర మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామచంద్ర రెడ్డి దౌల్తాబాద్ సర్పంచ్ సంగీత నర్సింలు ఉపసర్పంచ్ శేఖర్ గౌడ్ మాజీ ఎంపిటిసి ఇందిరా సతీష్ బిజెపి నాయకులు బిట్ల మహేష్ టిఆర్ఎస్ యువత అధ్యక్షులు తుమ్మలపల్లి కిషోర్. అరే సాయి వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువకులు, విద్యార్థులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# నేటి నుంచి 10వ తరగతి ప్రశ్నపత్రాల మూల్యాంకనం, విధిగా మూల్యాంకనం విధులకు హాజరు కావాలి


## డీఈవో రమేష్ కుమార్



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) మార్చ్ 31: పదో తరగతి పరీక్షల ప్రశ్నాపత్రాల మూల్యాంకనం ఈ సంవత్సరం మూడు విడతల్లోనిర్వహించనున్నట్లు, ఏప్రిల్ 1 నుంచి ఏప్రిల్ 23వ తేదీ వరకు 23 రోజుల పాటు 1,72,190 ప్రశ్న పత్రాలను మూల్యాంకనం నిర్వహించనున్నట్లు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ స్కూలులో ప్రశ్నా పత్రాలను మూల్యాంకనం చేసేందుకు ఏర్పాట్లు పూర్తి పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షలు ఎక్కువ రోజులు జరుగుతున్నాయని, పదో తరగతి పరీక్షలను 34 రోజుల పాటు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అందుకు అనుగుణంగానే పదవ తరగతి పరీక్షల ప్రశ్నపత్రాల మూల్యాంకనం మూడు విడతలుగా నిర్వహిస్తున్నట్లు, నేటి నుంచి మొదటి విడత ఏప్రిల్ 1వ తేదీ నుంచి తెలుగు, హిందీ, ఆంగ్లం, గణితశాస్త్రంతో మూల్యాంకనం ఏప్రిల్ 9వ తేదీ వరకు జరగనున్నట్లు డిఇఓ తెలిపారు. రెండో విడతలో ఏప్రిల్ 10 నుంచి 17వ తేదీ వరకు భౌతికశాస్త్రం, జీవశాస్త్రం సబ్జెక్టుల మూల్యాంకనం నిర్వహించనున్నట్లు, చివరగా మూడో విడతలో ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 23వ తేదీ వరకు సాంఘిక శాస్త్రం ప్రశ్నపత్రాల మూల్యాంకనం నిర్వహించనున్నట్లు డిఇఓ తెలిపారు. ఇందుకోసం 92 మంది చీఫ్ ఎగ్జామి నర్లు, 554 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్లు, 162 మంది స్పెషల్ అసిస్టెంట్లనుమూల్యాంకనానికి నియమించినట్లు డీఈవో తెలిపారు.ప్రతి సబ్జెక్టుకు ఇద్దరి చొప్పున 16 మంది ప్రత్యేక అధికారులుగా క్యాంప్ ఆఫీసర్ గా డీఈఓ రమేష్ కుమార్, అదనపు క్యాంప్ ఆఫీసర్ గా కురుమయ్య, ఎగ్జామి నర్ రాజశేఖర్ రావులు మూల్యాం కేంద్రానికి వ్యవహరించనున్నారు. మూల్యాంకనం జరిగే లిటిల్ ఫ్లవర్ స్కూల్లో బెంచీలు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు, తాగునీరు వంటి ఏర్పాట్లు ఇప్పటికే పూర్తిచేసినట్లు డీఈవో తెలిపారు. మూల్యాంకనం ప్రక్రియ సజావుగా జరిగేలా, ఉపాధ్యాయులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. రోజుకు40పేపర్లుమూల్యాంకనంప్రతి సబ్జెక్ట్ ఉపాధ్యాయుడికి రోజుకు మూల్యాంకనం చేసేందుకు 40 పేపర్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. మూల్యాంకనం చేయడానికి ఆర్డర్లు అందుకున్న ప్రతి ఉపాధ్యాయుడు విధిగా హాజరుకావాలని ,అనధికారికంగా మూల్యాంకనం విధులకు హాజరు కాకుంటే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని డిఇఓ హెచ్చరించారు. ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మూల్యాంకనం నిర్వహించినట్లు తెలిపారు.

# గ్యాస్ట్రిక్ నివారణకు ఆహారపు అలవాట్లు, జీవన ప్రమాణాలే ముఖ్యం

## యశోద హాస్పిటల్ గ్యాస్ట్రో ఏంటరాలజీ వైద్యులు శ్రీరామ్




మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 31,(విజన్ ఆంధ్ర): గ్యాస్ట్రో ఏంటరాలజీ సమస్యలను పరిష్కరించడంలో యశోద హాస్పిటల్ లో మల్టీ డిసిప్లినరి విధానం ద్వార తక్కువ ఖర్చుతో చికిత్స అందించడం జరుగుతుందని, ముఖ్యంగా అహరపు అలవాట్లు, జీవన ప్రమాణాల ద్వారనే గ్యాస్ట్రిక్ సమస్యలను నివారించవచ్చని సోమాజిగూడ యశోద హాస్పిటల్ గ్యాస్ట్రో ఏంటరాలజీ వైద్యులు శ్రీరామ్ శ్రీకాకులపు అన్నారు.మంగళవారం మంచిర్యాల పట్టణంలోని నార్త్ ఇన్ హోటల్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో అయన మాట్లాడారు. మంచిర్యాల జిల్లా నుండి సోమాజిగూడ లో గల యశోద హాస్పిటల్ లో అత్యాధునిక గ్యాస్ట్రో ఎంటరాలజీ చికిత్సలను పొందుతున్నారని తెలిపారు. అనుభవజ్ఞులైన వైద్య నిపుణులతో పేషెంట్లకు వైద్య చికిత్సలు అందించడం జరుగుతుందని ఇప్పటికే అనేకమైనటువంటి చికిత్సలను విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈమధ్య క్రానిక్ పాంక్రియాటైటిస్తో బాధపడుతున్న 13 ఏళ్ల బాలిక గత కొన్ని నెలలుగా తీవ్రమైన కడుపునొప్పితో ఇబ్బంది పడుతుందని, పూర్తి పరీక్షల తర్వాత ఈ ఆర్ సి పి ప్రక్రియ ద్వారా పాంక్రియాటిక్ సెట్టింగ్ చేయడం జరిగిందని, గత ఆరు నెలలుగా ఎలాంటి నొప్పి లేకుండా ఆరోగ్యం వంతంగా జీవనం గడుపుతోందన్నారు. అంతేకాకుండా 75 ఏళ్ల వృద్ధుడు కాలేయ వ్యాధితో తీవ్రమైన రక్తపువాంతులతో ఆస్పత్రిలో చికిత్స కోసం రావడం జరిగిందని, అత్యవసర మెడికల్ టీం వెంటనే ఎండోస్కోపి నిర్వహించి, రక్తస్రావాన్ని అరికట్టడం జరిగిందని, దీంతో కేవలం గంటల వ్యవధిలోనే ఆ వ్యక్తి పరిస్థితి మెరుగుపడిందన్నారు. అనంతరం రెండు రోజుల తర్వాత హాస్పిటల్ నుండి డిశ్చార్ చేయడం జరిగిందన్నారు. పేషంట్లకు మెరుగైన చికిత్స అందించడంలో భాగంగా ప్రతినెల మంచిర్యాలలో రోగులకు ఫాలో ఆఫ్ సేవలను అందించడం జరుగుతుందన్నారు. దీంతో ప్రతిసారి హైదరాబాదుకు రావలసిన అవసరం లేకుండా ఇక్కడే నాణ్యమైన చికిత్సను పొందుతున్నారని తెలిపారు. రోగులకు కేవలం చికిత్స అందించడమే కాకుండా వారి దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని మరియు జీవన ప్రమాణాలను పెంపొందించడమే తమ లక్ష్యం అని వైద్యులు తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ మేనేజర్ గిరెడ్డి సుధీర్ రెడ్డి,పొన్నాల రాజు పాల్గొన్నారు.

# చల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో పేలుడు.. ఎస్సై సహా నలుగురికి తీవ్రగాయాలు




కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో పెను ప్రమాదం సంభవించింది. బయటనుంచి తీసుకొచ్చిన మందుగుండు సామగ్రిని పోలీస్ స్టేషన్‌లో పరిశీలిస్తుండగా పేలుడు సంభవించింది. ఈ ఘటనలో నలుగురు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు.గాయపడిన వారిలో ఎస్సైతో పాటు ఇద్దరు కానిస్టేబుళ్లు, పోలీసు వాహన డ్రైవర్ ఉన్నారు. క్షతగాత్రులను వెంటనే స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

పేలుడు ధాటికి పోలీస్ స్టేషన్‌లోని ఫర్నీచర్‌తో పాటు బయట పార్క్ చేసిన వాహనాలు కూడా దెబ్బతిన్నాయి. ఈ పేలుడు గురించి తెలియగానే సీఐ కేఎస్ రావు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. పేలుడుకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు.

# హాట్‌స్పాట్లను సందర్శించిన ఏసిపి వసుంధర యాదవ్



కల్లూరు మార్చ్ 31 ( విజన్ ఆంధ్ర ): రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా వి.ఎం.బంజర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తరచు జరిగే రోడ్డు ప్రమాద హాట్‌స్పాట్లను ఎన్‌హెచ్ఏఐ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, సైట్ ఇంజనీర్లు,మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్,మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు సిఐ తో కలసి కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ సందర్శించారు. రింగ్ సెంటర్‌లో వేసిన రంబుల్ స్ట్రిప్స్‌ను పరిశీలించారు. గ్రీన్ ఫీల్డ్ హైవే వైపు వెళ్లే వాహనాల వేగాన్ని నియత్రించడానికి సర్వీస్ రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు వేయాలని సూచించారు. రోడ్లు స్పష్టంగా కనిపించే విధంగా రోడ్డు ఇరువైపులా ఉన్న చెట్ల పొదలను తొలగించారు. అనంతరం “అరైవ్ అలైవ్ క్యాంపెయిన్“ 3వ దశలో భాగంగా హెల్మెట్ వాడకం, రహదారి భద్రతా నిబంధనలను పాటించడంపై వి.ఎం.బంజర్ రింగ్ సెంటర్‌లో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఆటో యూనియన్ సభ్యులు, దుకాణ దారులు, ఇతర భాగస్వాములతో సమావేశం నిర్వహించి మాట్లాడారు.ప్రతి వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరుకోవడానికి సురక్షితమైన వాహనం నడపడం చాలా ముఖ్యమని అన్నారు. కుటుంబాలు క్షేమంగా ఉండాలని లక్ష్యంతో చేపట్టిన‘అరైవ్ అలైవ్‘ భావనపై దృష్టి పెట్టి ముఖ్యంగా బయటకు వెళ్తున్న తమ భర్తలను, కుమారులను సురక్షితంగా వాహనం నడిపి క్షేమంగా ఇంటికి తిరిగి రావాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చెప్పాలని విజ్ఞప్తి చేశారు. అదేవిదంగా కల్లూరు డివిజన్ లో వివిధ పోలీస్ స్టేషన్లు ఇతర శాఖలతో కలిసి ‘అరైవ్ అలైవ్‘ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ, సూచిక బోర్డులను ఏర్పాటు చేయడం, గుంతలను పూడ్చడం, చెత్తాచెదారాన్ని తొలగించడం వంటి దిద్దుబాటు చర్యలు తీసుకుంటున్నాయని పేర్కొన్నారు.

## చైర్మన్ బుర్ర కొమురయ్య , వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ కు ఘన సన్మానం







భూపాలపల్లి జిల్లా మార్చి 31 (విజన్ ఆంధ్ర): భూపాలపల్లి మున్సి పాలిటీ చైర్మన్ గా పదవి చేపట్టిన బుర్ర కొమురయ్య గౌడ్ ను పుష్పగుచ్చమిచ్చి శాలవతో సన్మానించిన తన1991 బ్యాచ్ 10 వ తరగతి మిత్రబృందం మరియు వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ కూడా పుష్పగుచ్చమిచ్చి శాలువాతో సన్మానించడం జరిగింది. బుర్ర కొమురయ్య మాట్లాడుతూ సన్మానించడం చాలా సంతోషంగా ఉందని ఎప్పుడైనా ఏ అవసరం ఉన్న తనని నిర్భయంగా కలవచ్చని తన వంతు సహాయం చేస్తానని అనడం జరిగింది మిత్రులు ఒక చిన్న కోరిక మన జంగేడు పాఠశాలను మరింత అభివృద్ధి చేయాలని కోరగా . సానుకూలంగా స్పందించిన చైర్మన్ మరియు వైస్ చైర్మన్ తమ వంతు కృషిచేసి మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తురి మాలతి బోయిని ఓదెలు శ్రీరామ్ విజయభాస్కర్ రెగల్ల సదానందం కొలంగరెత్ శ్రీనివాస్ గుగులోతు(గడ్డం) రాజు కుసుమ చంద్రశేఖర్ తాల్లపల్లీ రమేష్ బత్తుల రాజయ్య జనగాం శ్రీను ఎస ఖరీం తోటస్వామి పాల్గొనడం జరిగింది.

## విధి నిర్వహణలో నిర్లక్ష్యం తగదు

### చేతకాకపోతే సెలవు పెట్టి వెళ్ళండి

### పెబ్బేర్ మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని అలాంటి వ్యక్తులు ఎవరైనా ఉంటే సెలవు పెట్టి వెళ్ళవచ్చునని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పెబ్బేరు మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పెబ్బేరు మున్సిపాలిటీలో నిర్వహించిన బడ్జెట్ సమావేశంలో మీూా పాల్గొని మాట్లాడారు. మరో వారం రోజుల్లో మనం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకుందామని అప్పటిలోగా పలు సమస్యలను గుర్తించాలన్నారు. మున్సిపాలిటీలో ఎంతమంది ఉద్యోగులు పనిచేస్తున్నారు, ఎక్కడ పని చేస్తున్నారన్న వివరాలు ఇవ్వాలని కోరారు. అమృత్ స్కీంకు సంబంధించిన చేపట్టిన పనులు వాటి వివరాలను సైతం గుర్తించాలన్నారు. విద్యుత్ స్తంభాలు, సమస్యలు ఉంటే గుర్తించి త్వరితగతిన పూర్తి చేయాలని నివేదికలు తయారు చేయాలన్నారు. వేసవి దృష్టిలో ఉంచుకొని తాగునీటి ఇద్దరు ఎక్కడ రాకుండా చేపట్టాల్సిన, పరిష్కరించాల్సిన సమస్యలను సైతం గుర్తించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. టెండర్లకు సంబంధించి ఎవరెవరు ఏ టెండర్లు వేశారు అందుకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించాలని సూచించారు. మున్సిపాలిటీ టాక్స్ వసూళ్లు అందుకు సంబంధించిన వివరాలు చేద్దాం రాత్రులు పొద్దు పోయేదాకా నడిపించే హోటళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. వార్డులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు నివేదికలు తయారు చేయాలని అందుకు సంబంధించి తాను వ్యక్తిగతంగా ప్రతి వార్డులో ఏర్పాటు చేయిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వైండింగ్ సంబంధించిన పనులపై దృష్టి సారించి పూర్తిచేసే విధంగా చూడాలని సూచించారు. పట్టణంలోని 12 వార్డులు అభివృద్ధి సాధించాలని పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, కమిషనర్, పెబ్బేరు మున్సిపల్ కౌన్సిలర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కొడంగల్ కు ధీటుగా వికారాబాద్ మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తా

- విలీన గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యం
- మూడు రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలకు కృషి
- శివసాగర్ చెరువును అభివృద్ధి చేయడమే ధ్యేయం
- నిధులు తేవడం నా వంతు అభివృద్ధి చేయడం మీ వంతు
- శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్




వికారాబాద్ జిల్లా బ్యూరో మార్చ్ 31 ( విజన్ ఆంధ్ర ) : కొడంగల్ కు దీటుగా వికారాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి చేస్తానని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. నిధులు తెచ్చి ఇవ్వడం నా వంతు అవసరం ఉన్న చోట సక్రమంగా ఖర్చు చేసి అభివృద్ధి పరచడం మీ బాధ్యత అని శాసనసభాపతి స్పష్టం చేశారు. మంగళవారం వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య ఆద్వర్యంలో జరిగిన వికారాబాద్ పురపాలక సంఘం వార్షిక బడ్జెట్ సమావేశంలో ఎక్స్ అఫిషియో హోదాలో శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. వికారాబాద్ పురపాలక సంఘం కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో పాల్గొన్న వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి, జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) ఉమా శంకర్, కమీషనర్ విక్రం సింహా రెడ్డి, వార్డుల సభ్యులు, అధికారులు. ఈసందర్భంగా శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ పురపాలక సంఘం ఎన్నికలలో ప్రజల ఆదరణ, అభిమానంతో విజయం సాధించి బాధ్యతలు స్వీకరించిన పాలక కార్యవర్గానికి ముందుగా నా అభినందనలు. నూతన పాలక వర్గం ఆద్వర్యంలో జరుగుతున్న మొదటి బడ్జెట్ సమావేశం సందర్భంగా అందరికీ నా శుభాకాంక్షలు. బడ్జెట్ విషయాలపై అవగాహన కోసం త్వరలోనే ప్రొఫెషనల్స్ తో మీకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయిస్తాను. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నేను మంత్రి గా ఉన్నప్పుడు, కేంద్ర మంత్రి, స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డితో మాట్లాడి రూ. 2,300 కోట్లతో వికారాబాద్ పట్టణానికి శాటిలైట్ ప్రాజెక్టు మంజూరు చేయించాను. దేశంలో మొత్తం ఏడు శాటిలైట్ ప్రాజెక్టులు మంజూరు అయితే అందులో ఒకటి వికారాబాద్. అయితే దురదృష్టవశాత్తు ప్రభుత్వాలు మారడంతో ఆ నిధులలో మెజారిటీ రాలేదు. వఇప్పుడు మన ప్రభుత్వంలో కొడంగల్ కు ధీటుగా వికారాబాద్ మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తాను. మున్సిపాలిటీ లో విలీనమైన గ్రామాలలో అవసరమైన మేర ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయిస్తాను. పట్టణం పరిధిలో అవసరమైన మూడు రైల్వే ఓవర్ బ్రిడ్జి లను మంజూరు చేయించడానికి రైల్వే శాఖతో ప్రయత్నాలు చేస్తున్నాను. ట్రాఫిక్ ఇబ్బందులు ఉన్న జంక్షన్లను అభివృద్ధి చేయిస్తాను. మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ మర్రి చెన్నారెడ్డి నిర్మించిన శివసాగర్ చెరువును పూర్తిగా ఆధునికీకరణ చేయిస్తాను. హైదరాబాద్ ఎన్టిఆర్ పార్కు తరహాలో ఇక్కడ కూడా పార్కును ఏర్పాటు చేయిస్తాను. వైఎస్ రాజశేఖర్ రెడ్డి మన వికారాబాద్ ప్రాంతానికి సాగునీరు తీసుకు రావడానికి ప్రాణహిత– చేవెళ్ల, పాలమూరు రంగారెడ్డి పథకాలను తీసుకురావాలని ప్రయత్నం చేశాను. గత ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్లక్ష్యం చేసి మన ప్రాంతానికి అన్యాయం చేసింది. పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని మన ప్రాంతానికి తీసుకురావాలని మళ్ళీ ప్రయత్నాలు చేస్తున్నాను. ఈసారి ఖచ్చితంగా విజయం సాదిస్తాం. ఈ పథకం పూర్తయితే మన వికారాబాద్ పట్టణానికి త్రాగునీటితో పాటుగా నియోజకవర్గంలో సాగునీటి ఇబ్బందులు తొలగుతాయి. టియుఎఫ్ఐడిసి 60 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. హెచ్ఎండిఏ నిధులు 270 కోట్లు త్వరలోనే మంజూరు అవుతాయి. అనంతగిరిని వెయ్యి కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మెగా సంస్థతో ఒప్పందం కుదిరింది. ఈ ప్రాజెక్టు పూర్తయితే మన ప్రాంతంలోని మూడు వేల మంది యువకులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. నేను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మంత్రిగా ఉన్నప్పుడు పట్టణ పరిధిలోని నారాయణపూర్ లో వంద ఎకరాలలో టెక్స్ టైల్స్ పార్కు అభివృద్ధి చేసి నాలుగు వేల మంది మహిళలకు ఉపాధి కల్పించాలని ప్రయత్నం చేశాను. గత ప్రభుత్వం పదేళ్ళు పట్టించుకోలేదు, మళ్ళీ ఇప్పుడు ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు ప్రారంభించాను. పట్టణ అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌళిక వసతులు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి అవసరమైన నిధులను మంజూరు చేయిస్తాను. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు, మిగిలిన సమయంలో అందరూ మనవాళ్ళే, అధికార పక్షం, ప్రతిపక్షం అనే తేడా లేకుండా అందరినీ కలుపుకుని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయాలి. ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి కట్టుగా పనిచేసి నిధులను సక్రమంగా, సమర్ధవంతంగా ఖర్చు చేసి వికారాబాద్ మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి, నా వంతుగా మీకు పూర్తి సహకారం ఉంటుంది నేను అందరు రాజకీయ నాయకుల లాంటి వ్యక్తిని కాదు, నాకు ఆదాయం, ఆస్థులపై ఆశ లేదు. వికారాబాద్ ప్రాంతం అభివృద్ధి నా లక్ష్యం, మర్రి చెన్నారెడ్డి లాగా ఈ ప్రాంతం అభివృద్ధి పై నా ముద్ర ఉండాలని నా కోరిక. చిన్న వయసులోనే చైర్మన్ అయిన నా కూతురు గడ్డం అనన్య పై మీ అందరి ఆశీర్వాదం ఉండాలి. చైర్ పర్సన్ గడ్డం అనన్య మాట్లాడుతూ... వార్డుల సభ్యులు చెప్పిన సమస్యలను అన్నింటినీ నేను వ్యక్తిగతంగా నోట్ చేసుకున్నాను. ప్రతి వార్డులో పర్యటించి కామన్ ప్రాబ్లమ్స్ ను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేద్దాం. మీ వార్డులలో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బంది గురించి అవగాహన కలిగి ఉండాలి. తద్వారా ఇబ్బందులు తలెత్తిన సమయంలో వెంటనే సంబంధిత ఉద్యోగిని అప్రోచ్ కావడానికి వీలవుతుంది. స్పీకర్ ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుని అధికంగా నిధులను తీసుకుని రావాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

## రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యం పోలీస్ కమిషనర్ సునీల్ దత్



ఖమ్మం మార్చ్ 31 ( విజన్ ఆంధ్ర ): ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాలను, మరణాలను తగ్గించడమే తమ ప్రధాన లక్ష్యమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టాలను తగ్గించాలనే సంకల్పంతో పోలీసు శాఖ ఆధ్వర్యంలో మూడోవ విడత 'అరైవ్.. అలైవ్' ప్రచార కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. అందులో భాగంగా నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్పంచులు, ఆటో యూనియన్, మార్కెట్ యూనియన్లు, విద్యార్థులు, స్థానిక ప్రజలతో శ్రీకర ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ..దేశ వ్యాప్తంగా రోజురోజుకి పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, మరణాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతిష్ఠాత్మకంగా రూపొందించిన ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత ప్రాముఖ్యతను ప్రతి పౌరుడి మనసులో బలంగా నాటేందుకే అరైవ్ అలైవ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు మీ కోసం ఇంట్లో ఎదురుచూసే భార్యాపిల్లలను గుర్తుకు తెచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా ప్రజలకు సురక్షిత డ్రైవింగ్ సంస్కృతిని అలవాటు చేసి, రోడ్డు భద్రతా వ్యవస్థలను పటిష్ఠం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు, ప్రముఖులు, మీడియా, ప్రజాప్రతినిధులు, అన్ని ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో రోడ్డు భద్రతలో తెలంగాణను దేశానికే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది తమ ధ్యేయమని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, కార్లలో సీటు బెల్టులు పెట్టుకోకపోవడం, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ వాడడం, మద్యం సేవించి నడపడం, సిగ్నల్ జంప్, స్టాప్ లైన్ దాటడం, హైవేలపై ఆటోల ఓవర్ లోడింగ్, ఎడమవైపు నుంచి ఓవర్ టేకింగ్ వంటి ప్రమాదకర అలవాట్లపై ఈ ప్రచారంలో ప్రత్యేక దృష్టి పెట్టామని ఆయన తెలిపారు. ట్రాఫిక్ ఉల్లంఘనలపై జరిమానా విధించడం తిరిగి తప్పిదాలు జరగకుండా జాగ్రత్త తీసుకుంటారని ఉద్దేశ్యమేనని అన్నారు. అరైవ్ ఆలైవ్ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి ప్రతి వ్యక్తికి చేరవేసి ప్రమాద రహిత జిల్లాగా నిర్మించేందుకు సమావేశానికి వచ్చిన అందరూ కట్టుబడి ఉండాలని స్పష్టంగా స్పష్టం చేశారు. ప్రమాదాన్ని చూసిన వెంటనే సహాయం చేసే వారికి ప్రభుత్వం రహవీర్ గా గుర్తించి నగదుతో ప్రోత్సాహిస్తుందని, పోలీసులు గౌరవం అందిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. రోడ్డు ప్రమాదాల జరగకుండా వేగం నియంత్రణ సూచిక బోర్డులను పోలీస్ కమిషనర్ స్వయంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏసిపి తిరుపతిరెడ్డి ఎస్ఐ సంతోష్ పాల్గొన్నారు.

## 22 వ డివిజన్ లో ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక




మంచిర్యాల జిల్లాప్ ప్రతినిధి మార్చ్ 31,(విజన్ ఆంధ్ర)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ మంగళవారం 22 వ డివిజన్ లో చేపట్టారు. మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 22వ డివిజన్ లో మంచిర్యాల 22 వ డివిజన్ కార్పొరేటర్ కంకణాల రోజా –శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మంచిర్యాల శుభ్రత – ప్రతి ఒక్కరి ఆరోగ్య భద్రత (స్పెషల్ డ్రైవ్ ) కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పాల్గొన్నారు. ఈసందర్భంగా కొక్కిరాల సురేఖ మాట్లాడుతూ 22 డివిజన్ లో ఉన్న సమస్యలను ప్రజలతో మాట్లాడి తెలుసుకోవడం జరిగిందన్నారు. ప్రజలు మాకు డ్రైనేజీ సమస్య ఉందని చెప్పడం జరిగిందని, ఈ సమస్యను ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు దృష్టికి తీసుకువెళ్లి అతి త్వరగా డ్రైనేజీల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యుటీ మేయర్ సల్ల రమ్య మహేష్, కమీషనర్ అన్వేష్ ,శానిటేరి ఇన్స్పెక్టర్ వైకుంఠం,అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బస్సు పథకం మహిళల ఆర్థిక,సామాజిక భద్రతకు భరోసా..



సూర్యాపేట మార్చి 31:(విజన్ ఆంధ్ర)ఉచిత బస్సు పథకం మహిళల ఆర్థిక, సామాజిక భద్రతకు, స్వావలంబనకు భరోసా, బలమైన అడుగు అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం సూర్యాపేట ఆర్టీసీ బస్టాండ్ లో మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సులో రూ. 10వేల కోట్ల ఆదా చేసిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద ఆర్టీసీ అధికారులు, జిల్లా సంక్షేమ శాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించున కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాలో మహిళలకు అమలు చేస్తున్న ఉచిత బస్సు పథకం వల్ల భారీ స్థాయిలో ఆర్థిక ఆదా జరిగిందని తెలిపారు. 2023 డిసెంబర్లో 9న ప్రారంభమైన ఈ పథకం ద్వారా 290 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని, మహిళలు, విద్యార్థులు కలిసి సుమారు రూ 10 వేల కోట్ల మేర ఆదా చేసుకున్నారని తెలిపారు. ఈ పథకం వల్ల మహిళలు తమ రోజువారీ ప్రయాణ ఖర్చులను ఆదా చేసుకుని ఆ డబ్బును కుటుంబ అవసరాలు,విద్య, ఆరోగ్యంపై వినియోగిస్తున్నారని కలెక్టర్ వివరించారు. ఉచిత బస్సు సదుపాయం మహిళల ఆర్థిక భద్రతకు పునాది వేస్తోందని చెప్పారు. ఉచిత బస్సు పథకం మహిళలకు ప్రభుత్వం ఇచ్చిన గొప్ప గౌరవమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఆసుపత్రులు, ఉద్యోగాలు,చిన్న వ్యాపారాల కోసం ప్రయాణించే మహిళలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉందని తెలిపారు. బస్సు చార్జీల ఆదా కుటుంబ అవసరాలకు ఉపయోగపడు తుందని, ఈ పథకం కుటుంబాభివృద్ధికి దోహదం చేస్తోందని పేర్కొన్నారు. ఈ పథకం వల్ల మహిళలు నెలకు సగటున రూ. 5,000 వరకు ఆదా చేసుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని, బ్యాంకు రుణాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని అన్నారు. అనంతరం మహాలక్ష్మి ఉచితబస్సులో ప్రతిరోజు ప్రయాణించే మహిళలను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, ఆర్డీవో వేణు మాధవ రావు, ఆర్టీసీ డిప్యూటీ అర్ఎం సూచరిత, అడిషనల్ డీఆర్డీవో సురేష్, సూర్యాపేట ఆర్టీసీ డిఎం సునీత, కౌన్సిలర్ అరుణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఉచిత బస్సు పథకం మహిళల ఆర్థిక, సామాజిక భద్రతకు, స్వావలంబనకు భరోసా, బలమైన అడుగు అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం సూర్యాపేట ఆర్టీసీ బస్టాండ్ లో మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సులో రూ. 10వేల కోట్ల ఆదా చేసిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద ఆర్టీసీ అధికారులు, జిల్లా సంక్షేమ శాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించున కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాలో మహిళలకు అమలు చేస్తున్న ఉచిత బస్సు పథకం వల్ల భారీ స్థాయిలో ఆర్థిక ఆదా జరిగిందని తెలిపారు. 2023 డిసెంబర్లో 9న ప్రారంభమైన ఈ పథకం ద్వారా 290 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని, మహిళలు, విద్యార్థులు కలిసి సుమారు రూ 10 వేల కోట్ల మేర ఆదా చేసుకున్నారని తెలిపారు. ఈ పథకం వల్ల మహిళలు తమ రోజువారీ ప్రయాణ ఖర్చులను ఆదా చేసుకుని ఆ డబ్బును కుటుంబ అవసరాలు,విద్య, ఆరోగ్యంపై వినియోగిస్తున్నారని కలెక్టర్ వివరించారు. ఉచిత బస్సు సదుపాయం మహిళల ఆర్థిక భద్రతకు పునాది వేస్తోందని చెప్పారు. ఉచిత బస్సు పథకం మహిళలకు ప్రభుత్వం ఇచ్చిన గొప్ప గౌరవమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఆసుపత్రులు, ఉద్యోగాలు,చిన్న వ్యాపారాల కోసం ప్రయాణించే మహిళలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉందని తెలిపారు. బస్సు చార్జీల ఆదా కుటుంబ అవసరాలకు ఉపయోగపడు తుందని, ఈ పథకం కుటుంబాభివృద్ధికి దోహదం చేస్తోందని పేర్కొన్నారు. ఈ పథకం వల్ల మహిళలు నెలకు సగటున రూ. 5వేల వరకు ఆదా చేసుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని, బ్యాంకు రుణాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని అన్నారు. అనంతరం మహాలక్ష్మి ఉచితబస్సులో ప్రతిరోజు ప్రయాణించే మహిళలను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, ఆర్డీవో వేణు మాధవ రావు, ఆర్టీసీ డిప్యూటీ అర్ఎం సూచరిత, అడిషనల్ డీఆర్డీవో సురేష్, సూర్యాపేట ఆర్టీసీ డిఎం సునీత, కౌన్సిలర్ అరుణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## 32 డివిజన్లో కుక్కల బెడద పరిష్కారించాలని కాలనీ వాసుల వినతి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 31 విజన్ ఆంధ్ర కార్పొరేషన్ పరిధిలో కుక్కల బెడద సమస్యను పరిష్కరించాలని పట్టణవాసులు అధికారులను కోరుతున్నారు. అందులో భాగంగా మంగళవారం కార్పొరేషన్ కమిషనర్ రామాంజరెడ్డి డివిజన్ పర్యటన లో భాగంగా డివిజన్ నెంబర్ 32 కురివిశెట్టి కాలనీ, బండ్ల గేరి, కిసాన్ నగర్, కుమ్మరి వాడి లొ కార్పొరేటర్ తో కలిసి పర్యటించారు. అందులో భాగంగా అక్కడ ఉన్న శానిటేషన్ సమస్యలను వాటర్ సప్లై సమస్యలను. స్ట్రీట్ లైట్స్ మరియు ఇందిరమ్మ ఇండ్లు గురించి ఇతర సమస్యలను ప్రజల నుండి తెలుసుకొని త్వరలోనే వాటిని పరిష్కరిస్తామని తెలిపారు. శానిటేషన్ సరిగా లేదని, కుక్కలు ఎక్కవగా ఉన్నాయని , ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని కమీషనర్ సిబ్బందిని ఆదేశించారు. శానిటేషన్, వాటర్ సప్లై, స్ట్రీట్ లైట్స్ విషయంలొ ఎటు వంటి ఇబ్బంది కలగకుండా చూడాలి అని సిబ్బందికీ సూచించారు . చెత్త బండి ప్రతి ఇంటికి వచ్చే విధంగా చెత్త ఇచ్చే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం, శానిటేషన్ భాగం, టౌన్ ప్లానింగ్ విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జూలూరుపాడు పాఠశాలల్లో కలెక్టర్ ఆకస్మిక దాడులు కుళ్లిన కూరగాయలపై ఆగ్రహం!

కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 01(విజన్ ఆంధ్ర): విద్యార్థుల ఆహారం, సదుపాయాలపై నిర్లక్ష్యం సహించబోము: కలెక్టర్ అంకిత్ జూలూరుపాడు మండలంలోని పాఠశాలల్లో జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, పలు లోపాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం & జూనియర్ కళాశాల, పడమటి నర్సాపురం గిరిజన బాలికల ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల విద్యా స్థాయి నుంచి ఆహార నాణ్యత వరకు అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించారు. కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్, వారి సమస్యలు తెలుసుకుని, భోజన నాణ్యతపై ప్రత్యేకంగా ఆరా తీశారు. మెనూ ప్రకారం ఆహారం అందించకపోవడంపై సిబ్బందిని ప్రశ్నిస్తూ, తాజా కూరగాయల వినియోగం తప్పనిసరి అని ఆదేశించారు. డైనింగ్ హాల్, కిచెన్ పరిశీలనలో పలు లోపాలు బయటపడగా, తాగునీటి కోసం ఏర్పాటు చేసిన ఆర్.ఓ ప్లాంట్ పనిచేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఒక వారంలో మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. చేతులు కడుక్కునే ట్యాపులు లేకపోవడం, సదుపాయాల నిర్వహణలో నిర్లక్ష్యం వంటి అంశాలపై కూడా వివరణ కోరారు. అనవసర ఖర్చులను తగ్గించి విద్యార్థుల సౌకర్యాలపై ఖర్చు చేయాలని సూచించారు. అనంతరం పడమటి నర్సాపురం పాఠశాలలో తనిఖీలు నిర్వహించిన కలెక్టర్, స్టోర్ రూమ్‌లో కుళ్లిన కూరగాయలు గుర్తించి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వాటిని తొలగించాలని ఆదేశిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి నిర్లక్ష్యం పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. భోజనాన్ని స్వయంగా రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. బియ్యం,

ఇతర సరుకుల నిల్వలను తనిఖీ చేసిన కలెక్టర్, సిబ్బంది హాజరు రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్‌లను కూడా పరిశీలించారు. విద్యార్థులకు యూనిఫార్ములు, ఇతర అవసరాలు సమయానికి అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. బయోమెట్రిక్ యంత్రాలు పనిచేయకపోవడంపై అసహనం వ్యక్తం చేసిన కలెక్టర్, అవి అలంకారానికి కాదని స్పష్టం చేస్తూ వెంటనే మరమ్మతులు చేయాలని లేకపోతే తొలగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ: "విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారం అందించడం తప్పనిసరి. తాగునీరు, పరిశుభ్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించం. పనిచేయని పరికరాలను అలాగే ఉంచడం అనవసరం. విద్యార్థుల ఆరోగ్యం, విద్యా నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ అవసరం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 31,(విజన్ ఆంధ్ర): రాష్ట్రంలోని మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి, ఆర్ టి సి మంచిర్యాల డిపో మేనేజర్, జిల్లా మహిళా సమాఖ్య ప్రతినిధి అనితలతో కలిసి ఎ పి ఎం లు, డి పి ఎం లు, స్వయం సహాయక సంఘాల మహిళలతో మహాలక్ష్మి పథకం అమలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో ఉచిత బస్సు ద్వారా రాష్ట్రంలోని మహిళలకు దాదాపు 10 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని తెలిపారు. రాష్ట్రంలోని ఏ ప్రాంతం నుండి ఏ ప్రాంతానికైనా ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు నగదు పొదుపు జరుగుతుంని,



తద్వారా ఆ నగదును కుటుంబ పోషణ నిమిత్తం వినియోగించవచ్చని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పథకంలో మహిళలకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ మహిళల పేరిట పథకం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. గృహజ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగ అభివృద్ధిలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలో స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యులను చేస్తూ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని, తద్వారా ప్రభుత్వ పాఠశాలలలో దాదాపు 5 వేల మంది విద్యార్థుల సంఖ్య పెరిగిందని అభినందించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ప్రహరీ గోడ, వంటశాల, త్రాగునీరు, అదనపు గదులు ఇతరత్రా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు గుణాత్మక విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యా సంవత్సరం ప్రారంభం రోజున స్వయం సహాయక సంఘాల మహిళలచే తయారు చేయబడిన ఏకరూప దుస్తులను సకాలంలో విద్యార్థులకు అందించడం జరిగిందని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధి దిశగా 16 బస్సులు వస్తున్నాయని, ఆర్ టి సి సంస్థకు లీజ్ కి ఇవ్వడం ద్వారా అదనపు ఆదాయం చేకూరుతుందని తెలిపారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చేపట్టిన ఇందిరా మహిళ శక్తి భవన్ నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, రాష్ట్రంలో ప్రథమంగా నిర్మాణం పూర్తి చేయబడి ప్రారంభానికి సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ఈ భవన్ లో స్వయం సహాయక సంఘాల సభ్యులు సమావేశాలు నిర్వహించుకోవచ్చు అని, శిక్షణ తరగతులు ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. మహిళల సంక్షేమం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని అన్నారు. మహిళను కుటుంబ పెద్దగా నిర్ధారించి అన్ని ప్రభుత్వ పథకాలను అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డులను మహిళల పేరిట జారీచేసి చౌక ధరల దుకాణాల ద్వారా సన్నబియ్యం అందించడం జరుగుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాలు అన్ని వ్యాపార రంగాలలో అభివృద్ధి చెందే దిశగా బ్యాంకు లింకేజీ ద్వారా వడ్డీ లేని రుణాలను అందించడం జరుగుతుందని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ మహాలక్ష్మి ఉచిత బస్ సౌకర్యం కల్పించిన ప్రభుత్వానికి కృత్జ్ఞతలు తెలిపారు. జన్నారం మండల కేంద్రానికి చెందిన స్వయం సహాయక సంఘం మహిళా సభ్యురాలు వరలక్ష్మి మాట్లాడుతూ తాను గతంలో ఎక్కడికైనా వెళ్లాలి అంటే డబ్బుల గురించి ఇబ్బందులు పడాల్సి వచ్చేదని, ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా అందించిన ఉచిత బస్సు ప్రయాణంతో జిల్లా కేంద్రానికి, బంధువుల ఇండ్లకు, పనుల నిమిత్తం వెళ్లేందుకు ఆధార్ కార్డు తీసుకొని వెళ్లడంతో ప్రయాణ ఖర్చులు ఆదా అవుతున్నాయని తెలిపారు. జైపూర్ మండల కేంద్రానికి చెందిన స్వయం సహాయక సంఘం సభ్యురాలు మాట్లాడుతూ మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ద్వారా తనకు సంవత్సరానికి దాదాపు 40 వేల రూపాయలు మిగులుతున్నాయని, రోజువారి పనిమీద తమ గ్రామం నుండి మంచిర్యాలకు వెళ్లాలంటే 100 రూపాయలు ఖర్చు అయ్యేదని, నెలలో 20 సార్లకు పైగా ప్రయాణం చేయవలసి ఉంటుందని తెలిపారు. తద్వారా నెలకు 2 వేల రూపాయల చొప్పున ఆదా అవుతుందని, పని నిమిత్తంతో పాటు బంధువుల ఇండ్లకు, దేవాలయాలకు సంతోషంగా వెళుతున్నానని, ఉచిత బస్సు ప్రయాణం ద్వారా పొదుపు అయిన డబ్బులను కుటుంబ అవసరాలకు వినియోగించుకోవడంతో పాటు సంఘంలో పొదుపు పెంపొందించుకుంటున్నానని తెలిపారు. బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామానికి చెందిన లత ప్రభుత్వం చేపట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా తాను ఇప్పటివరకు 20 వేల రూపాయల వరకు లబ్ధి పొందానని తెలిపారు. శుభకార్యాలకు, షాపింగ్ కు, దేవాలయాలకు, పిల్లల ఆసుపత్రులకు, బంధువుల కార్యక్రమాలకు వెళ్లేందుకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళ సంఘాలకు ప్రభుత్వం ఆర్థిక చేయూతతో పాటు వివిధ వ్యాపార రంగాలలో అందిస్తున్న ప్రోత్సాహంతో వ్యాపార రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరుగుతుందని, తద్వారా మరింత అభివృద్ధికి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ ఎఫ్' ను సద్వినియోగం చేసుకోవాలి

## మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మార్చి 31, (విజన్ ఆంధ్ర): అనారోగ్యంతోబాధపడుతున్న పేదలు 'సీఎంఆర్ ఎఫ్' ను సద్వినియోగం చేసుకోవాలనిఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ సూచించారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ కు చెందిన పి.ప్రసాద్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 60,000 రూపాయలమంజూరైంది. సంబంధించిన చెక్కును మంగళవారం ఆయన, లబ్ధిదారునికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సత్యమూర్తి,బాబు, సత్యనారాయణ,సంపత్ రావు,శంకర్ రావు, బ్రహ్మయ్య, రామక్రిష్ణ, రాము,కిషోర్, చుంకూ శ్రీనివాస్,రాహుల్ తదితరులు పాల్గొన్నారు

# ద్విచక్ర వాహనాన్నిడి కొట్టిన ప్రైవేటు పాఠశాల బస్సు

### తీవ్ర గాయాలతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి న స్థానికులు.

### క్షతగాత్రులు ఇద్దరు వలస కూలులే






జూలూరుపాడు ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర):జూలూరుపాడు గుండ్ల రేవు గ్రామ పంచాయతీ పరిధిలో జూలూరుపాడు చెందిన ఒక ప్రైవేటు పాఠశాల బస్సు అతివేగం తో బేతాళ పాడు గ్రామం నుండి ఎదురుగా వస్తున్న బైకును ఢీ కొట్టడంతో ద్విచక్ర వాహనదారుల కు తీవ్ర గాయాల పాలైన బేతాళుడు గ్రామం గొల్లగూడెం నికి చెందిన మద్దిబోయిన నరసింహ రావు అనే రైతు మీరప తోట కోయడానికి వచ్చిన మధ్యప్రదేశ్ రాష్ట్ర వలస కూలీలుగా గుర్తించిన స్థానికులు హుటా హుటిన జూలూరుపాడు మండల పి హెచ్ సి కి తరలించగా జూలూరుపాడు ప్రభుత్వ వైద్యాధికారి డా వెంకటేశ్వర్లు మెరుగైన వైద్య సేవల కొరకు కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. సమాచారం తెలుసుకొన్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు ఫైల్ చేసి దర్యాప్తు చేపట్టారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

### రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో దిశా నిర్దేశం



నిజామాబాద్ మార్చ్31:( విజన్ ఆంధ్ర) రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి దిశా నిర్దేశం చేశారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటిస్తే, ప్రమాదాలకు ఆస్కారం ఉండదని అన్నారు. ఈ దిశగా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉన్న మార్గాల ద్వారా చైతన్యపర్చేందుకు కృషి చేయాలన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం రోడ్డు భద్రతా కమిటీ సమావేశం జరుగగా, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య హాజరయ్యారు. నేషనల్ హైవే అథారిటీ, ఆర్ అండ్ బి, రవాణా శాఖ, ఆర్టీసీ, పంచాయతీ రాజ్, విద్యుత్, వైద్యారోగ్యం, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో పాటు రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యులు, రెడ్ క్రాస్ ప్రతినిధులు పాల్గొన్నారు. తరుచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న 55 బ్లాక్ స్పాట్ ప్రాంతాల గురించి, ప్రమాదాలకు గల కారణాలపై సమావేశంలో చర్చించి పలు సూచనలు చేశారు. ప్రమాదాలను నిలువరించేందుకు ఆయా శాఖల వారీగా చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం లైన్ డిపార్ట్ మెంట్స్ కు చెందిన అధికారులు పరస్పర సమన్వయంతో, సమిష్టిగా కృషి చేయాలన్నారు. సాయంత్రం ఐదు గంటల తరువాత ఇసుక లోడ్ తో కూడిన వాహనాలు తిరగకుండా నిఘా ఉంచాలన్నారు. స్కూల్ బస్సుల తనిఖీ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి వాహనం తగిన ఫిట్ నెస్ కలిగి ఉండాలన్నారు. వరి కోతల సమయంలో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నట్లు గణాంకాల ద్వారా తెలుస్తోందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఓవర్ లోడ్ తో వెళ్ళే వాహనాలను నియంత్రించేలా కార్యాచరణ అమలు చేయాలన్నారు. అతి వేగం, తాగి వాహనాలు నడపడం, సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలను తెలియజేస్తూ విద్యార్థులకు, వాహన డ్రైవర్లకు, ప్రజలకు అవగాహన పెంపొందేలా విరివిగా ప్రచారం నిర్వహించాలని అన్నారు. బ్లాక్ స్పాట్లుగా గుర్తించబడిన ప్రదేశాలలో తక్షణ చర్యలు చేపట్టి ప్రమాదాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఎక్కడ ప్రమాదం జరిగినా, అందుకు గల కారణాలపై పూర్తిస్థాయిలో పరిశీలన జరపాలని, తద్వారా అలాంటి చోట్ల మరోమారు ప్రమాదాలు జరుగకుండా నియంత్రణ చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. అధికారులు అంకితభావంతో కృషి చేస్తూ నిజామాబాద్ ను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డి, డీఈఓ అశోక్, డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ దుర్గా ప్రమీల, డీటీఓ ఉమా మహేశ్వరరావు, డీఈఓ అశోక్, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, హర్ష తదితరులు పాల్గొన్నారు.

# సంక్షోభంలో టైల్స్ వ్యాపారం

### రేట్లు పెరగడంతో యజమానుల ఉక్కిరి బిక్కిరి

### గుజరాత్ లో మూతపడ్డ సిరామిక్ ఫ్యాక్టరీలు

### సప్లై లేకపోవడంతో తదుపరి పరిస్థితి ఏంటి?



నిజామాబాద్ మార్చ్31( విజన్ ఆంధ్ర): ఇరాన్ తో జరుగుతున్న యుద్ధం మన దేశంలోని పరిశ్రమలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. కమర్షియల్ గ్యాస్ కొరతతో క్రమేనా ఫ్యాక్టరీలు మూతపడుతున్నాయి. ఇప్పటికే ఫ్యాక్టరీలకు ప్రధాన రాష్ట్రమైన గుజరాత్ లో 1 25 మోర్బీ సిరామిక్ ఫ్యాక్టరీలు మూతపడ్డాయి. యుద్ధశీ ఇలాగే కొనసాగితే పెద్ద పెద్ద ఫ్యాక్టరీలతో పాటు చిన్న ఫ్యాక్టరీలు పూర్తిగా మూసుకోవాల్సి వస్తుంది. దీంతో కార్మికులు, ఫ్యాక్టరీల యజమానులు రోడ్డున పడాల్సిన దుర్భర పరిస్థితి ఏర్పడనుంది. యుద్ధం కారణంగా జిల్లాలో టైల్స్ సప్లై లేకపోవడంతో షాపుల యజమానుల పరిస్థితి ఆందోళనకరంగా మారిందని జై గణేష్ టైల్స్ యజమాని మదన్ నాయుడు ఆందోళన వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుజరాత్ నుండి సప్లై లేకపోవడంతో ఉన్న స్టాకు అమ్మిన తర్వాత తమ పరిస్థితి ఆగమ్యగోచరంగా మారనుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న స్టాకు అమ్మేంతవరకే పాత రేట్లు కొనసాగుతాయ ని ,అక్కడ ఉన్న స్టాక్ కూడా అధికంగా రేట్లు పెంచి పంపడంతో కొనుగోలుదారులు ముందుకు రావడంలేదని ఆయన తెలిపారు. సముద్రం గుండా వచ్చే గ్యాస్ కొరత వల్లే ఫ్యాక్టరీలు మూతపడుతున్నాయని, దీనిపట్ల ప్రభుత్వం స్పందించి తగు న్యాయం చేస్తే ఇటు షాప్ యజమానులకు, వినియోగదారులకు న్యాయం చేసినట్లు అవుతుందని మదన్ నాయుడు కోరారు.


# ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్ ప్రక్రియ



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మార్చి 31 (విజన్ ఆంధ్ర): స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్ ఐ ఆర్) మ్యాపింగ్ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. మంగళవారం మినీ మీటింగ్ హాల్ లో ఎస్ఐఆర్ ప్రక్రియ పై జిల్లా కలెక్టర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి తో పాటు గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను పారదర్శకంగా, ఖచ్చితంగా పూర్తిచేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాలను వెంటనే సమర్పించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ అధికారులు మ్యాపింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు, రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. త్వరలో నిర్వహించబోవు (ఎస్. ఐ. ఆర్) స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ గూర్చి కలెక్టర్ రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. ఇందులో భాగంగా.. బూత్ లెవెల్ ఆఫీసర్లు, జిల్లాలోని వారి పరిధిలో గల బూత్ లలో ప్రతి ఇంటింటికి వస్తారని వారితో ఒక జత ఎన్యూ మరేటర్ ఫారం ని తీసుకువచ్చి ప్రతి ఓటరు వివరాలు అడిగి తెలుసుకుని వాటిని తగు సమాచారంతో నింపి, ఒక ప్రతిని వారి వెంట తీసుకొని మరొక ప్రతిని ఓటరుకు అందజేస్తారన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెట్ ,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు

# రహదారి భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




గద్వాల మార్చి 31 (విజన్ ఆంధ్ర): ప్రతినిత్యం రోడ్డు ప్రమాదాలతో ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని, గాయపడుతున్నారని రహదారి భద్రతకు సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్స్ గుర్తించాలని, అవసరమైన చోట రహదారి భద్రత వివరిస్తూ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో జాతీయ రహదారితో పాటు అంతర్రాష్ట్ర రహదారులు, గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రహదారుల్లోనూ ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలన్నారు. రహదారి వైపుకు పెరిగిన ముళ్ల పొదలను తొలగించడం, అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్స్, లైటింగ్ ఏర్పాటు చేయడం, ఇతరత్రా చర్యలతో రహదారి ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చన్నారు. ఆయా మండలాల్లోని ఎస్ హెచ్ఓల (స్టేషన్ హౌస్ ఆఫీసర్) వారీగా కూడా రహదారి ప్రమాదాల నివారణకు సమావేశాలు నిర్వహించాలన్నారు. ఇకనుంచి రహదారి భద్రత కమిటీ సమావేశాన్ని ప్రతి నెల మూడో బుధవారం నిర్వహించాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, అదనపు ఎస్పీ శంకర్, ఆర్అండ్ బి ఈఈ ప్రగతి, డిటిఓ వెంకటేశ్వరరావు, సంబంధిత శాఖల ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం లక్ష్యాలను సాధించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల మార్చి 31 (విజన్ ఆంధ్ర): గట్టు ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంలో నిర్దేశించిన 39 ఇండికేటర్స్ లో వంద శాతం లక్ష్యాలను సాధించడమే ధ్యేయంగా సంబంధిత శాఖల అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. నీతి అయోగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గట్టు ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం లో భాగంగా జనవరి 28 నుంచి ఏప్రిల్ 14 వరకు చేపట్టిన సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమంపై మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 6 నెలల నుంచి 6 ఏళ్లలోపు చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల్లో అదనపు పోషకాహారం అందించడం, తాగునీటి సౌకర్యం పూర్తిస్థాయిలో కల్పించాలన్నారు. నిర్మాణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల భవనాలను, ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణాలను నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పశువులకు ఎఫ్ఎం డి (ఫుట్ అండ్ మౌత్ డిసీజెస్) టీకాల లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ తరఫున చేస్తున్న కార్యక్రమాలు, వైద్య పరీక్షల్లో వెనుకబడడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్లాక్ ప్రోగ్రాంకు సంబంధించి ప్రతివారం సంబంధిత అధికారులు మండల స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహించాలన్నారు. గట్టు బ్లాక్ ర్యాంకింగ్ మెరుగుపడడానికి సంబంధిత శాఖల అధికారులు అవసరమైన సలహాలు ఇవ్వవచ్చని, జిల్లా అధికార యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిఎంహెచ్వో సంధ్య కిరణ్మయి, డిడబ్ల్యూఓ సునంద, డీఈవో విజయలక్ష్మి, గట్టు ఎంపీడీవో చెన్నయ్య, ఇతర అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# కొత్తగూడ శ్మశాన వాటిక వద్ద ఉద్రిక్తత

### శ్మశాన వాటిక తొలగింపును అడ్డుకుంటున్న స్థానికులు

### హైడ్రా, పోలీసులతో వాగ్వాదం




శేరిలింగంపల్లి.కొండాపూర్, మార్చి 31 (విజన్ ఆంధ్ర): పూర్వికుల జ్ఞాపకాలను ఎలా చెరిపేస్తారంటూ కొత్తగూడ గ్రామస్థులు హిందూ శ్మశాన వాటికి వద్ద ఆందోళనకు దిగారు. రోడ్డు విస్తరణలో భాగంగా కొత్తగూడ శ్మశాన వాటిక తొలగింపు కోసం జీహెచ్ఎంసీ, హైడ్రా బృందాలు పోలీస్ బందోబస్తు తో కూల్చివేతకు రంగం సిద్ధం చేసుకుంది. సమాచారం అందుకున్న గ్రామస్థులు శ్మశాన వాటిక వద్దకు చేసుకుని పూర్వికుల జ్ఞాపకాలను ఎలా తొలగిస్తారంటూ ఆందోళనకు దిగారు. శ్మశాన వాటికను తలగించవద్దంటూ వేడుకుంటున్నారు. కుటుంబీకులకు శ్మశానం దేవాలయంతో సమానమేనని, పూర్వికుల సమాధులను ఎలా కులుస్తారంటూ అడ్డుకుంటున్నారు.

# గద్వాల పట్టణ అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల మార్చి 31 (విజన్ ఆంధ్ర): జిల్లా కేంద్రమైన గద్వాల పట్టణ అభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధులు, పురపాలక సంఘం అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గద్వాల మునిసిపాలిటీ బడ్జెట్ సమావేశాన్ని మంగళవారం స్థానిక అక్షయ బంకిట్ హాల్లో పుర చైర్ పర్సన్ జయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తో పాటు ఈ సమావేశానికి హాజరైన కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల అనంతరం నిర్వహిస్తున్న మొదటి బడ్జెట్ సమావేశం కావడంతో నూతన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలిపారు. గద్వాల మునిసిపాలిటీ ఆస్తిపన్నుల వసూళ్లలో లక్ష్యం కంటే ఎక్కువగానే వసూలు చేయడంతో పర్ఫార్మెన్స్ గ్రాంట్స్ కు ఎంపిక కావడం జరిగిందని ఈ సందర్భంగా సంబంధిత అధికారులను అభినందించారు. ప్రభుత్వం నుంచి గద్వాల మునిసిపాలిటీకి రూ. 8.5 కోట్ల స్టాంపు డ్యూటీ నిధులు రావాల్సి ఉందని, ఇతర ఆదాయ మార్గాల్లో రూ. 23 కోట్లకు పైగా ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు. జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ నిబంధనల కట్టుదిట్ట అమలు, పార్కుల నిర్వహణ, పట్టణ సుందరీకరణ, తదితర అభివృద్ధి పనులు చేయాల్సి ఉందన్నారు. ముఖ్యమైన జంక్షన్ల వద్ద భారీ ఫ్లెక్సీ లను ఉంచడంతో ఇబ్బందికరంగా ఉందని, ఫ్లెక్సీలతో పాటు ప్లాస్టిక్ నివారణకు కౌన్సిల్లో తీర్మానం చేసి అమలు చేయాల్సిందిగా సూచించారు. మున్సిపాలిటీలో ప్రతి ఉద్యోగి, ఇతర కార్మికులు బయోమెట్రిక్ విధానంలో హాజరు వేయాలని, 280 మంది కార్మికులు ఉండడంతో మునిసిపాలిటీని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించే మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయాలని పేర్కొన్నారు. తడి, పొడి చెత్తను వేరు చేయడం, తాగునీటి వృధాను నివారించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్లాలన్నారు. టౌన్ ప్లానింగ్, పబ్లిక్ హెల్త్, ఇంజనీరింగ్ తదితర విభాగాల అధికారులు సమన్వయంతో పని చేస్తూ పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. గద్వాల మునిసిపాలిటీ దుకాణాల ఆదాయం కూడా పెరిగేందుకు నిబంధనల ప్రకారం వేలంపాట నిర్వహించాలని, జనరల్ ఫండ్ సద్వినియోగం చేసుకునేలా ముందుకెళ్లాలన్నారు. మునిసిపాలిటీ అవుట్సోర్సింగ్ కార్మికులకు జీతాలు, విద్యుత్ బిల్లుల చెల్లింపు, శానిటేషన్, తాగునీటి సరఫరాకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ కౌన్సిల్ సభ్యులు పార్టీలకతీతంగా మున్సిపాలిటీ అభివృద్ధికి కలిసికట్టుగా సహకరించాలన్నారు. గత కౌన్సిల్ సమయంలో గద్వాల పట్టణ అభివృద్ధికి రూ. 18 కోట్ల నిధులను ఖర్చు పెట్టడం జరిగిందని, భవిష్యత్తులోనూ గద్వాల మునిసిపాలిటీకి ఎక్కువ నిధులు వచ్చేలా తన వంతుగా కృషి చేస్తానన్నారు. అభివృద్ధిని నిరంతర ప్రక్రియగా పేర్కొంటూ పట్టణ సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కౌన్సిలర్లు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కౌన్సిలర్లు నిరంతరం వార్డుల్లో తిరుగుతుంటారు కాబట్టి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతుగా బాధ్యత తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీలో సిసి రహదారులు, మురుగు కాలువలు, వీధిదీపాలు, తాగునీరు వంటి మౌలిక వసతులను పూర్తిస్థాయిలో కల్పించడమే ధ్యేయంగా తన వంతుగా సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసా ఇచ్చారు. మునిసిపాలిటీలోని వివిధ విభాగాల అధికారులు నిబద్ధతతో, పారదర్శకంగా పని చేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అంతకుముందు గద్వాల మున్సిపాలిటీ బడ్జెట్ ప్రతులను జూనియర్ అకౌంట్స్ అధికారి రాజు చదివి వినిపించారు. 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గద్వాల మున్సిపాలిటీకి ఆస్తి, నీటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్, మున్సిపల్ దుకాణాల అద్దెలు, వివిధ నిధులు, తదితర రూపాల్లో మొత్తం రూ. 24.84 కోట్ల అంచనా ఆదాయాన్ని పేర్కొన్నారు. అలాగే విద్యుత్ బిల్లుల చెల్లింపు, ఔట్సోర్సింగ్ సిబ్బందికి జీతాలు, ఇంజనీరింగ్ విభాగం ఖర్చులు, సాధారణ పరిపాలన వ్యయం, తదితర మొత్తం అంచనా ఖర్చు రూ. 27.56 కోట్లుగా ప్రస్తావించారు. అనంతరం పలువురు ప్రజాప్రతినిధులు కలెక్టర్ ను సన్మానించారు. అలాగే పదవీ విరమణ పొందుతున్న మున్సిపాలిటీ కార్మికుడు వెంకటరాజును కలెక్టర్ తో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు సన్మానించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, మున్సిపాలిటీ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి, వైస్ చైర్మన్ శంకర్, గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, ఇతర అధికారులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# తడిసి ముద్దయిన పసుపు



నిజామాబాద్ మార్చ్31:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ జిల్లాలో ఆర్మూర్ నగరంలోని మార్కెట్ యార్డ్ లో నిన్న రాత్రి వర్షం కురవడంతో రైతుల పసుపు తడిసి ముద్దయింది. వారు మాట్లాడుతూ కనీస సదుపాయాలు లేక ఆరబెట్టిన పసుపు తడవడంతో చాలా నష్టపోయామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు మార్కెట్ పాలకవర్గం నష్టపోయిన రైతులకు ప్రభుత్వం దగ్గర ఇప్పియాలని తెలిపారు. ఇక నైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.

# వడగళ్ల వానకు మండలంలో భారీగా పంట నష్టం

జన్నారం, మార్చ్ 31 (విజన్ ఆంధ్ర) : వడగళ్ళ వా నకు మండలంలో భారీగా పంట నష్టం జరిగి రైతు లు ఆవేదన చెందుతున్నారు. సోమవారం రాత్రి కురిసిన భారీ వడగళ్ల వానకు జన్నారం మండలం లోని పలు గ్రామాలలో మొక్కజొన్న, వరి పంటలు భారీగా దెబ్బతిన్నాయి. ఈ సందర్భంగా మంగళ వారం రోజున వ్యవసాయ శాఖ అధికారులు మం డలంలోని గ్రామాలలో పర్యటించి నష్టపోయిన పం టల వివరాలను నమోదు చేసుకున్నారు. ప్రాథమి క అంచనా ప్రకారం 419 ఎకరాల మొక్కజొన్న, 5 ఎకరాల వరి పంట దెబ్బతిన్నట్లు మండల వ్యవసా య అధికారి అంజిత్ కుమార్ తెలిపారు. అదే వి ధంగా పలు గ్రామాలలో ఉన్న మామిడి తోటలలో మామిడి కాయలు రాలిపోయి రైతులకు భారీ న ష్టాన్ని మిగిల్చింది. నష్టపోయిన రైతులను ప్రభు త్వం ఆదుకోవాలని రైతులు కోరారు.

# శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానం

## హుండీ ఆదాయం రూ. 24,77,093-00



అలంపూర్ మార్చి 31 (విజన్ ఆంధ్ర)శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి హుండీ లెక్కింపు ద్వారా 159 రోజులకు రూ. 24,77,093-00,అన్నదాన సత్రం హుండీ ద్వారా రూ. 2,19,210-00ఆదాయం వచ్చినది. శ్రీ స్వామి వారి హుండీ ద్వారా విదేశీ కరెన్సీ యుఎస్. డాలర్లు 8, ఆస్ట్రేలియా డాలర్లు 20, కెనడా డాలర్లు 10, మిశ్రమ బంగారు 100 మిల్లీ గ్రాములు, మిశ్రమ వెండి 20 గ్రాముల 500 మిల్లీ గ్రాములు వచ్చినవి. ఈ హుండీ లెక్కింపు మహబూబ్ నగర్ జిల్లా సహాయ కమిషనర్ మదనేశ్వర్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించబడినదని ఆలయాల కార్యనిర్వాహణ అధికారి దీప్తి తెలియజేశారుఈ కార్యక్రమము నందు ఆలయ ఈ.ఓ. దీప్తి, ఆలయ అర్చకులు, సిబ్బంది, వివిధ సేవా సంస్థల సభ్యులు, భక్తులు, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, అలంపూర్ బ్రాంచ్ మేనేజర్ భీమా నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకం మహిళలకు భరోసా

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల మార్చి 31 (విజన్ ఆంధ్ర) మహాలక్ష్మి పథకం మహిళలకు స్వేచ్ఛ,భరోసా కల్పిస్తూ వారి ఆర్థిక భారం తగ్గించి సాధికారతను పెంపొందిస్తున్నదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. మంగళవారం గద్వాల్ ఆర్టీసీ డిపోలో మహాలక్ష్మి పథకం ద్వారా 290 కోట్ల ఉచిత ప్రయాణాలు జరిగి రూ. 10,000 కోట్ల ప్రయాణ చార్జీలు ఆదా అయిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అమలు చేసిన తొలి పథకం మహాలక్ష్మి (ఉచిత బస్సు) పథకమని తెలిపారు. మహిళల సాధికారతకు ఈ పథకం ఒక కీలక అడుగుగా నిలిచిందని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక భారాన్ని తగ్గిస్తూ,వారికి సురక్షితమైన, సులభమైన రవాణా సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తున్నట్లు తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు ఉద్యోగాలు, వైద్య సేవలు, విద్య కోసం ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకుంటూ ఆత్మస్థైర్యాన్ని పెంచుకుంటున్నారని తెలిపారు. జోగులాంబ గద్వాల్ బస్ స్టేషన్ పరిధిలో గత రెండు సంవత్సరాల్లో సుమారు రూ. 110 కోట్ల ప్రయాణ చార్జీని మహిళలు ఆదా చేసుకున్నారని, దాదాపు 28 లక్షల మంది ఈ సేవలను వినియోగించుకున్నారని వెల్లడించారు. రోజుకు సగటున రూ. 13 లక్షల వరకు ప్రభుత్వం ఖర్చు చేస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తోందని పేర్కొన్నారు. ఈ పథకానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రతి నెల రాష్ట్ర ముఖ్యమంత్రి,రవాణా శాఖ మంత్రి సమీక్ష నిర్వహిస్తున్నారని తెలిపారు. అలాగే ఉప ముఖ్యమంత్రి అవసరమైన బడ్జెట్‌ను సమకూర్చుతూ మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పథకాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. వచ్చే ఏడాదికి ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నదని తెలిపారు. ఇప్పటికే మండల సమాఖ్యల ద్వారా బస్సులను అద్దెకు ఇవ్వడం ప్రారంభించామని, భవిష్యత్తులో మరిన్ని బస్సులను ఆర్టీసీకి అద్దెకు అందించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగంపరుచుకొని మహిళలను అభివృద్ధి చెందాలన్నారు. మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం ▪ మహిళల అభిప్రాయాలురాష్ట్రంలో అమలవుతున్న మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం వల్ల తమ రోజువారీ జీవితంలో గణనీయమైన మార్పు వచ్చిందని మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెల బస్సు ఖర్చు గణనీయంగా తగ్గిందని,ఇప్పుడు ఆ మొత్తాన్ని కుటుంబ అవసరాలు,తదితర అవసరాల కోసం వినియోగిస్తున్నామని తెలిపారు. ఈ పథకం తమకు ఆర్థిక ఉపశమనం కల్పించడంతో పాటు స్వేచ్ఛగా ప్రయాణించే అవకాశాన్ని కూడా అందించిందని వారు పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ బస్ స్టాండ్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని, పార్కింగ్‌ను క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు. నిబంధనలు పాటించని పక్షంలో జరిమానాలు విధించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జయలక్ష్మి, ఆర్టిసి డిపో మేనేజర్ సునీత, ప్రజాప్రతినిధులు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# మత్తు వ్యసనాల నుండి విముక్తి కల్పించడమే లక్ష్యం

**మత్తు పదార్థాల బానిసల చికిత్సకు ఏర్పాటు చేసిన డి-అడిక్షన్ కేంద్రం పరిశీలన**

**గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలకు బానిసైన వారికి ప్రత్యేక చికిత్స అందిస్తున్న డవ్ (డి-అడిక్షన్) కేంద్రం.**

**చికిత్సా విధానాలు, సదుపాయాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ.**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 31, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లాలో మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టడం తో పాటు, వాటికి బానిసైన వ్యక్తులను సాధారణ జీవితంలోకి తీసుకురావడం లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ చర్యలు కొనసాగిస్తోంది. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ స్థానిక రిమ్స్ ప్రాంగణంలో గల డవ్ డి-అడిక్షన్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ అందిస్తున్న చికిత్సా విధానాలు, సౌకర్యాలను పరిశీలించారు. గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడిన వ్యక్తులకు వైద్య సలహాలు, కౌన్సెలింగ్ ద్వారా చికిత్స అందిస్తూ వారిని ఆరోగ్యవంతమైన జీవన విధానంలోకి తీసుకురావడంపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కుటుంబాలు, యువత తీవ్రంగా ప్రభావితమవుతున్నందున ప్రతి ఒక్కరూ వాటికి దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలకు బానిసైన వ్యక్తులను దూరం చేయడానికి కుటుంబ సభ్యులు, సమాజం సహకారం అవసరమని, అలాంటి వారిని డి-అడిక్షన్ కేంద్రాలకు తీసుకువచ్చి చికిత్స చేయించాలన్నారు. జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు కె నాగరాజు, కె స్వామి, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ముందస్తు అనుమతులు లేకుండా ప్రజా బహిరంగ కార్యక్రమాలు, సభలు, ర్యాలీలు నిషేధం.**

**ఈనెల 30 తారీఖు వరకు నిబంధనలు వర్తిస్తాయి**

**నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవు.**

**ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎస్పీ.**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 31, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా, జిల్లాలో ఉన్న ప్రశాంత వాతావరణం భంగం కాకుండా, సవ్యంగా కొనసాగించడానికి ఏప్రిల్ ఒకటి నుండి 30 వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ప్రకటన విడుదల చేస్తూ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ - 1861 అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆ పై స్థాయి అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమి గుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించరాదని మరియు సన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు, కత్తులు, కర్రలు, దుడ్డు కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, దురుద్దేశంతో నేరాలను ఉసిగొలిపేటువంటి ఆయుధాలు కలిగి ఉండరాదని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది దారి తీసే ప్రజా సమావేశాలు, జన సమూహం లాంటివి పూర్తిగా నిషేధించబడ్డాయని తెలిపారు. అధిక శబ్దం వచ్చే స్పీకర్లు, డీజేలు వంటివి వాటికి అనుమతులు లేవని తెలిపారు. ప్రచార రథాలు, మైకులు, తదితర అధిక శబ్దం పరికరాలు నిషేధించబడ్డాయని సూచించారు. చట్ట ప్రకారం జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని సూచించారు. నిషేధంలో ఉన్న నిబంధనలను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులను పొందాలని సూచించారు. నిబంధనలను అతిక్రమించి ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# చాందా టిలో పి.యం. ఈ.జి.పి. పథకం కింద యూనిట్‌ను ప్రారంభించిన కలెక్టర్ రాజర్షి షా




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 31,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్ గ్రామీణ మండలం చాందా-టి గ్రామంలో ప్రధాన మంత్రి ఉపాధి సృష్టి కార్యక్రమం పి.యం. ఈ.జి.పి. కింద ఏర్పాటు చేసిన 'సాయి వినాయక ఇండస్ట్రీస్' యూనిట్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. రిబ్బన్ కత్తిరించి పరిశ్రమను అధికారికంగా ప్రారంభించారు.పారిశ్రామికవేత్త రాజ్ కుమార్ ఆధ్వర్యంలో స్థాపించబడిన ఈ యూనిట్‌కు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రామ్‌నగర్ శాఖ ఆర్థిక సహాయం అందించింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిరుద్యోగ యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని సూచించారు. పీఎం ఈ.జి. పి. వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. యువత ఈ పథకాలను సద్వినియోగం చేసుకుని పారిశ్రామిక రంగంలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీజీబీ బ్రాంచ్ మేనేజర్ మధుసుధన్, సీనియర్ మేనేజర్అరుణ్ కుమార్, ఇతర బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# బ్రెయిన్ అన్యురిజంపై విజయం, రోగికి పునర్జన్మ ప్రసాదించిన న్యూరో సర్జన్లు




హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి 31 ( విజన్ ఆంధ్ర ):ఆకస్మికంగా వచ్చే తీవ్రమైన తలనొప్పిని నిర్లక్ష్యం చేయడం ప్రాణాంతకం కావచ్చునని మలక్‌పేట యశోద హాస్పిటల్ వైద్యులు హెచ్చరించారు. అత్యంత క్లిష్టమైన 'బ్రెయిన్ అన్యురిజం' (మెదడులోని రక్తనాళం ఉబ్బి పగిలిపోవడం) సమస్యతో ప్రాణాపాయ స్థితిలో చేరిన ఒక 49 ఏళ్ల వ్యక్తికి అత్యవసర శస్త్రచికిత్స నిర్వహించి వైద్య బృందం ప్రాణాలను కాపాడింది. మంగళవారం రోజున హనుమకొండ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీవ్రమైన తలనొప్పితో ఆసుపత్రిలో చేరిన రోగికి పరీక్షలు నిర్వహించగా, మెదడులోని ప్రధాన రక్తనాళం ఉబ్బి (అన్యురిజం) పగిలిపోవడం వల్ల రక్తస్రావం (హేమర్హేజ్ ) జరిగినట్లు గుర్తించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ జయానంద్ సుధీర్ నేతృత్వంలోని వైద్య బృందం తక్షణమే స్పందించింది. అన్యురిజం నిర్మాణం సంక్లిష్టంగా ఉండటంతో సాధారణ పద్ధతులు సాధ్యం కాలేదు. దీనితో వైద్యులు 'ఓపెన్ బ్రెయిన్ మైక్రో సర్జికల్ క్లిప్పింగ్' నిర్వహించాలని నిర్ణయించారు. టైటానియం క్లిప్‌ను ఉపయోగించి పగిలిన రక్తనాళాన్ని విజయవంతంగా మూసివేసి, మెదడుకు రక్త ప్రసరణను పునరుద్ధరించారు. ఈ చికిత్సలో డాక్టర్ వంశీ రెడ్డి బృందం కీలక పాత్ర పోషించింది. అత్యాధునిక వైద్య సదుపాయాలు, నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో రోగి ఎటువంటి నరాల సంబంధిత లోపాలు లేకుండా వేగంగా కోలుకున్నారు. సర్జరీ జరిగిన కేవలం ఐదు రోజుల్లోనే రోగి స్వయంగా నడుచుకుంటూ డిశ్చార్జ్ కావడం విశేషం. మలక్‌పేట యశోదలో అందుబాటులో ఉన్న 24/7 న్యూరో క్రిటికల్ కేర్ వసతుల వల్లే ఇలాంటి క్లిష్టమైన కేసులు సాధ్యమవుతున్నాయని హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ గోరుకంటి పవన్ యూనిట్ హెడ్ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# ఒకేసారి మూడు నెలల బియ్యం పంపిణీ : జిల్లా మేనేజర్ ఎల్. సుగుణ




మల్కాజిగిరి, మార్చి 31, (విజన్ ఆంధ్ర): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని రేషన్ కార్డు దారులకు మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయనున్నట్లు జిల్లా మేనేజర్ ఎల్. సుగుణ బాయి తెలిపారు. జిల్లాకు సంబంధించి 6,45,442 రేషన్ కార్డులలో నమోదైన 22,17,063 లబ్దిదారులకు, ఒక్కొక్కరికి నెలకు 6 కిలోల చొప్పున మూడు నెలలకు అవసరమైన మొత్తం 39,360,154 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యా యని ఆమె చెప్పారు. జిల్లాలోని 6 ఎంఎల్ఎస్ (ఎంఎల్ ఎస్) పాయింట్ల ద్వారా బియ్యాన్ని ఫెయిర్ ప్రైస్ షాపులకు సరఫరా చేసి, అక్కడి నుండి లబ్దిదారులకు సకాలంలో పంపిణీ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

లబ్దిదారులు ఏప్రిల్ 1వ తేదీ నుండి తమకు సంబంధించిన ఫెయిర్ ప్రెస్ షాపుల ద్వారా ఒకేసారి మూడు నెలల బియ్యాన్ని పొందవచ్చున్నారు. రేషన్ కార్డు, ఆధార్ వివరాలతో హాజరై బియ్యాన్ని పొందవచ్చునని సూచించారు. పంపిణీ ప్రక్రియను

పారదర్శకంగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడైనా అక్రమాలు, అదనపు వసూళ్లు లేదా ఇతర సమస్యలు తలెత్తితే సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించాలని ఆమె కోరారు.

# ఓటర్ జాబితా ప్రక్షాణాలపై సమీక్ష సమావేశం

### ఓటరు జాబితా ప్రక్షాళనకు రాజకీయ పార్టీల సహకారం అవసరం: కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి జిల్లా 31 మార్చి (విజన్ ఆంధ్ర): జిల్లాలో త్వరలో చేపట్టనున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (Special Intensive Revision) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ కోరారు. ఐడీఓసీ కార్యాలయంలో తహశీల్దార్లు మరియు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి బూత్ స్థాయి అధికారి (బి. ఎల్. ఒ) ప్రతి ఇంటిని కనీసం మూడు సార్లు సందర్శించి ఓటర్ల వివరాలను సరిచేయనున్నారని తెలిపారు. ఎన్నికల సంగం ఎస్ ఐ ఆర్ నిర్వహణ తేదీలు ప్రకటించగానే షెడ్యూల్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సమాచారం ఇస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని ఆయన తెలిపారు. ముసాయిదా నమూనా తదుపరి ఓటరు జాభితా ప్రకటించి తదుపరి అభ్యంతరాలు తీసుకుంటామని తదుపరి తుది ఓటరు జాబితా ప్రకటిస్తామని తెలిపారు.రాజకీయ పార్టీలు తమ బూత్ స్థాయి ఏజెంట్లను నియమించి, బీఎల్ఓలకు సహకరించడం ద్వారా ఈ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఓటరు జాబితా శుద్ధి ప్రజాస్వామ్య ప్రక్రియలో కీలక భాగమని, అందరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.జిల్లాలోని అర్హులైన ప్రతి ఒక్కరు తమ పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకొని, అవసరమైన సవరణలు చేయించుకోవాలని కూడా ఆయన సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, అన్ని మండలాల తహసీల్దార్లు, రిజిస్టర్డ్ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణ కార్మికుల భద్రతే లక్ష్యం: సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్





శేరిలింగంపల్లి. మార్చి 31: (విజన్ ఆంధ్ర)భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం, భద్రత మరియు భీమాపై అవగాహన కల్పించేందుకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఈరోజు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సీపీ డాక్టర్ ఎం. రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో కొల్లూరు, నార్సింగి, గచ్చిబౌలి ప్రాంతాలకు చెందిన నిర్మాణ కార్మికుల ప్రతినిధి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లేబర్ డిపార్ట్మెంట్, మున్సిపల్ కార్పొరేషన్, ప్రావిడెంట్ ఫండ్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి, కార్మికుల చట్టపరమైన హక్కులు, ప్రభుత్వ పథకాలు మరియు ఇన్సూరెన్స్ ప్రయోజనాలపై సమగ్రంగా వివరించారు. పని ప్రదేశాల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు భద్రతా ప్రమాణాలను పాటించడం ద్వారా ప్రాణహానిని అరికట్టవచ్చని అధికారులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ, . మహిళలు, చిన్నారుల విషయంలో లేదా ప్రమాదాలు జరిగినప్పుడు గుర్తింపులో ఎదురయ్యే సమస్యలను నివారించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. లేబర్ క్యాంపుల్లో స్పష్టమైన నిబంధనలు, భద్రత చర్యలు కచ్చితంగా అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ వంటి ప్రయోజనాలు కార్మికులకు అందేలా సంబంధిత శాఖలతో సమన్వయంగా పనిచేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా, గంజాయి వంటి మాదకద్రవ్యాలపై లేబర్ క్యాంపుల్లో తరచూ తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదాలు లేదా కేసులు జరిగినప్పుడు బాధితులతో సానుభూతితో వ్యవహరించాలని, దూర ప్రాంతాల నుండి వచ్చిన కార్మికులకు కనీస వసతి సౌకర్యాలు, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని సూచించారు. కార్మికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని, ప్రమాద బీమా, ఆరోగ్య పరీక్షా శిబిరాలు నిర్వహించి వారి సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, చట్ట నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. శేరిలింగంపల్లి డీసీపీ సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం, భద్రత మరియు చట్టపరమైన నిబంధనల అమలుపై పలు కీలక సూచనలు చేశారు. కార్మికులకు తగిన సౌకర్యాలు కల్పించడం, ఆరోగ్య మరియు భద్రత ప్రమాణాలు కచ్చితంగా పాటించడం అత్యవసరమని పేర్కొన్నారు. కార్మికుల జీతాలు సమయానికి చెల్లించడం, కనీస వేతనాలు అమలు చేయడం, ఇన్సూరెన్స్ సదుపాయాలు అందుబాటులో ఉంచడం ద్వారా ప్రమాదాల సమయంలో వారికి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్మిక చట్టాలను పూర్తిగా అమలు చేసి, ఎలాంటి ఉల్లంఘనలు జరగకుండా పర్యవేక్షణ చేయాలని సూచించారు. అలాగే పరిశ్రమలు, లేబర్ క్యాంపుల్లో సీసీ కెమెరాలు, యాక్సెస్ కంట్రోల్ వంటి భద్రతా వ్యవస్థలు ఏర్పాటు చేయాలని, కార్మికులకు సేఫ్టీ ట్రైనింగ్, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు. అదనంగా, లేబర్ క్యాంపుల్లో తగిన లైటింగ్ ఏర్పాటు చేయడం, ప్రతి కార్మికుడి పూర్తి వివరాలను నమోదు చేసి భద్రపరచడం అవసరమని పేర్కొన్నారు. కార్మికులు పనికి వెళ్లే సమయంలో వారి పిల్లల కోసం స్టడీ సౌకర్యాలు కల్పించి, అవసరమైన మౌలిక వసతులు అందించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. లేబర్ క్యాంపుల్లో ఏవైనా అనుకోని సంఘటనలు జరిగినప్పుడు బాధ్యతాయుతంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పిఎఫ్ ప్రాంతీయ కమిషనర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగుల భవిష్యత్ భద్రత కోసం జూఖీ & వీ చట్టం అమలు ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ చట్టం నిర్దిష్ట సంఖ్యకు పైగా ఉద్యోగులు ఉన్న సంస్థలకు వర్తిస్తుందని, ఒకసారి అమల్లోకి వచ్చిన తరువాత ఉద్యోగుల సంఖ్య తగ్గినా కూడా కొనసాగుతుందని వివరించారు. నిర్దిష్ట వేతన పరిమితి వరకు ఉన్న ఉద్యోగులకు పీఎఫ్ సభ్యత్వం తప్పనిసరి అని, ఉద్యోగి అంటే సంస్థలో వేతనం కోసం పనిచేసే ప్రతి వ్యక్తి అని పేర్కొన్నారు. ఈ చట్టం కింద ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్, ఇన్సూరెన్స్ పథకాల ద్వారా ఉద్యోగులకు భవిష్యత్‌లో ఆర్థిక భద్రత కల్పించబడుతుందని చెప్పారు. అలాగే ప్రత్యేక పథకాల ద్వారా గతంలో నమోదు కాని ఉద్యోగులను స్వచ్ఛందంగా నమోదు చేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు. కొత్తగా ఉద్యోగాల్లో చేరిన వారికి ప్రోత్సాహకాలు అందించే పథకాలు కూడా అమల్లో ఉన్నాయని, వాటి ద్వారా ఉద్యోగులకు ఆర్థిక సహాయం లభిస్తుందని పేర్కొన్నారు. సంస్థలు ఉద్యోగుల వివరాలను సక్రమంగా నమోదు చేసి, సమయానికి చెల్లింపులు చేయడంతో పాటు నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. లేబర్ డిపార్ట్మెంట్ జాయింట్ కమిషనర్ శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ పనిచేసే ప్రదేశాల్లో కార్మికుల హక్కులు, వారి ప్రయోజనాల కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల పూర్తి వివరాలు సేకరించి వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కార్మికులకు కనీస వేతనాలు తప్పనిసరిగా చెల్లించడంతో పాటు, అదనపు పని చేస్తే ఓవర్‌టైం వేతనం ఇవ్వాలని చెప్పారు. ప్రతి కార్మికుడి ఆధార్, బ్యాంక్ ఖాతా వివరాలు నమోదు చేసి, ప్రమాదాలు జరిగినప్పుడు వారికి సహాయం అందేలా చూడాలని తెలిపారు. అలాగే అన్ని కార్మికుల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, రెగ్యులర్ మరియు తాత్కాలిక కార్మికుల వివరాలు కూడా తప్పనిసరిగా ఉంచాలని సూచించారు. ఈ నియమాలు పాటించని యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రమాదాలు జరిగినప్పుడు కార్మికులకు వెంటనే సహాయం అందేలా బాధ్యతగా వ్యవహరించాలని ఆయన తెలిపారు. సిఎంసి డిప్యూటీ కమిషనర్ జ్యోతి మాట్లాడుతూ నిబంధనలు పాటించని నిర్మాణ సైట్లపై జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే కఠిన చర్యలు కూడా తీసుకుంటామని తెలిపారు. కార్మికులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం, మరుగుదొడ్లు, తాగునీరు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం తప్పనిసరి అని సూచించారు. పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను కాపాడాలని, లేకపోతే కార్మికులు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్, శేర్లింగంపల్లి డీసీపీ సిహెచ్ శ్రీనివాస్, శేర్లింగంపల్లి అడిషనల్ డీసీపీ ఎం. ఉదయ్ రెడ్డి, ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ దుర్గాప్రసాద్, పీఎఫ్ కమిషనర్ మనోజ్ కుమార్, కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ శ్యామ్ సుందర్ రెడ్డి, సిఎంసి డిప్యూటీ కమిషనర్లు కృష్ణమోహన్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలి

### మహాలక్ష్మి పథకం మహిళలకు ఆర్థిక భరోసా

### మహిళా సంఘాలే అసలైన శక్తికి నిదర్శనం :: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్




ములుగు మార్చి 31 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): మంగళవారం: జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా "మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు సౌకర్యం – ఉత్సవాలు 2026" కార్యక్రమాన్ని నిర్వహించారు.రాష్ట్రవ్యాప్తంగా 29.03.2026 నాటికి 290 కోట్ల ప్రయాణాల ద్వారా సుమారు 10 వేల కోట్ల రూపాయల ప్రయాణ ఛార్జీలు ఆదా అయ్యాయని వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలతో ప్రతి కుటుంబం ఆర్థికంగా స్థిరపడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ములుగు జిల్లాలో ఇప్పటి వరకు 1.90 కోట్ల ప్రయాణాల ద్వారా మహిళలు 133.25 కోట్ల రూపాయలను ఆదా చేసుకున్నారని స్పష్టం చేశారు. సామాన్య ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకునే ప్రభుత్వం పథకాలను రూపొందిస్తుందని, వాటిని అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని తెలిపారు. మహిళా సంఘాలను మరింత బలోపేతం చేస్తూ త్వరలోనే సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళా సంఘాల్లో సభ్యులుగా చేరాలని పిలుపునిచ్చారు.

గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ మాట్లాడుతూ.......

దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం ఆధార్ కార్డుతో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం గర్వకారణమని, దీనివల్ల వేల కోట్ల రూపాయల ఆదా చేసుకోగలిగారని హర్షం వ్యక్తం చేశారు.

మున్సిపల్ చైర్ పర్సన్ చింతనిప్పుల చంద్రకళ మాట్లాడుతూ..........

ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే మహిళల సంక్షేమమే ధ్యేయంగా మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డి.ఆర్.డి.ఓ. శ్రీనివాస్, ఆర్టీసీ డి.ఎం. రవిచందర్, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు సకాలంలో చెల్లించాలి

### కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి, (విజన్ ఆంధ్ర ప్రతినిధి ): ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు పడేవిధంగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆత్మకూరు మండలంలోని బాల కిష్టాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ పనులు సకాలంలో లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారుల ఖాతాల్లో నిర్మాణ బిల్లులు సమయానికి జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండలంలోని అన్ని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని తెలిపారు. అనంతరం కలెక్టర్ ఆత్మకూరు పట్టణంలోని ఉచిత డయాలిసిస్ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ముందుగా దూర ప్రాంతాలకు వెళ్లి చికిత్స పొందాల్సి వచ్చేదని, ప్రస్తుతం స్థానికంగా డయాలిసిస్ సౌకర్యం అందుబాటులో ఉండటం చాలా సౌకర్యంగా మారిందని రోగులు కలెక్టర్ కు తెలియజేశారు. రోగులకు అవసరమైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని, ముఖ్యంగా మరుగుదొడ్డి (టాయిలెట్) సౌకర్యం కల్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. హౌసింగ్ పీడీ విఠోబా, తహసిల్దార్ జె కే మోహన్, ఎంపీడీవో, ఆర్ఎంఓ డాక్టర్ చైతన్య గౌడ్, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# గ్రామ, సభలను పకడ్బందీగా నిర్వహించాలి

### – రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



కామారెడ్డి బ్యూరో మార్చ్ 31 (విజన్ ఆంధ్ర): ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గ్రామసభలు, వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో గ్రామసభలు/వార్డు సభల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఏప్రిల్ 2వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు, వార్డు సభలను ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని తెలిపారు. సభలను తెలంగాణ గీతంతో ప్రారంభించి, ప్రారంభ ప్రసంగం అనంతరం ముఖ్యమంత్రి సందేశం వినిపించాలని సూచించారు. సభలలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పై ప్రజలకు అవగాహన కల్పించాలి. ముఖ్యంగా రైతు భరోసా, గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ వంటి పథకాల లబ్ధిదారుల వివరాలను వెల్లడించాలని, అర్హులైన వారికి పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జూన్ 2 నుండి ప్రారంభించనున్న ఇందిరమ్మ కుటుంబ జీవితం భీమా పథకం, ప్రభుత్వ పాఠశాలలలో అల్పాహార, మధ్యాహ్న భోజన పథకాల పై ప్రజలకు వివరించాలని తెలిపారు. సాంస్కృతిక శాఖ ద్వారా కళాకారులతో ప్రచారం చేపట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ గ్రామసభలు, వార్డు సభలను ఫార్మాట్ ప్రకారం కచ్చితంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేలా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పథకాల అమలుపై లబ్ధిదారుల అభిప్రాయాలను సేకరించి, వాటి ప్రభావాన్ని అంచనా వేయాలని తెలిపారు. పన్ను వసూళ్లలో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని సన్మానించాలని ఏప్రిల్ 6 నుండి "హెల్త్ వీక్" నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ గ్రామసభలు, వార్డు సభల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. సభల ప్రాంగణాల్లో ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాట్లు , తదితర సదుపాయాలు కల్పించి గ్రామ సభలను విజయవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు విక్టర్ మధుమోహన్,వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ, వార్డు సభలను అట్టహాసంగా నిర్వహించాలి

**అమలవుతున్న సంక్షేమ పథకాలు, జూన్ 2 నుంచి అమలు చేయబోతున్న కొత్త పథకాల గురించి వివరించాలి**

**జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**




నిజామాబాద్, మార్చి 31 :( విజన్ ఆంధ్ర ):ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గ్రామ, వార్డు సభలను అట్టహాసంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సూచించారు. మంగళవారం సాయంత్రం ఆయన ప్రజాభవన్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు. గ్రామ, వార్డు సభలు నిర్వహించే క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే తరహాలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను డిప్యూటీ సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రి గారి సందేశం వినిపించి ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను చదివి వినిపించాలని సూచించారు. రైతు భరోసా లబ్ధిదారుల పేర్లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను సాధ్యమైనంత వరకు గ్రామ సభలో చదివి వినిపించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, జూన్ 2 నుంచి అందరికీ జీవిత బీమా అమలు చేయబోతున్న విషయాన్ని వివరించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం అందించనున్న విషయాలను వివరించాలని దిశా నిర్దేశం చేశారు. అల్పాహారం కార్యక్రమంలో భాగంగా మూడు రోజుల పాటు గ్లాస్ పాలు, మూడు రోజుల పాటు రాగి జావా అందిస్తున్న విషయాన్ని వివరించాలన్నారు. ఇంటర్ కళాశాలల విద్యార్థులకు కొత్తగా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న విషయం అందరికీ అర్థమయ్యేలా తెలియజేయాలన్నారు. వీటిని వివరించే క్రమంలో సాంస్కృతిక శాఖ, పౌర సంబంధాల శాఖ సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తున్నామని, గ్రామాల వారీగా విడుదలైన నిధుల వివరాలను అందుబాటులో పెట్టుకుని గ్రామసభ రోజు ఆ గ్రామానికి ఎంత మేరకు నిధులు కేటాయించబడ్డాయి అనే వివరాలు ప్రకటించాలని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం అవుతున్న తీరును ఎప్పటికప్పుడు చీఫ్ సెక్రటరీ, ప్రణాళికా శాఖ జిల్లా కలెక్టర్ ల నుంచి సమాచారం సేకరిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకే పరిమితం కాకుండా మౌలిక సదుపాయాల అభివృద్ధి, సేవా రంగాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు పోతున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, గ్రామ వార్డు సభల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఉదయం 7.30 గంటల నుంచి 10.30 గంటల లోపు సభలు నిర్వహించేలా కార్యాచరణ రూపొందించి క్షేత్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారులను సమాయత్తం చేశామన్నారు. అన్ని వర్గాల ప్రజలను, ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేస్తూ జిల్లాలో గ్రామ, వార్డు సభలను విజయవంతం చేస్తామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజేంద్ర కుమార్, డీపీఓ శ్రీనివాస్, సీపీఓ రతన్ తదితరులు పాల్గొన్నారు.

# కొండెక్కి కూస్తున్న చికెన్ ధరలు

### నష్టాల బాటలో చికెన్ షాప్ యజమానులు బందుకు పిలుపు





ఖమ్మం బ్యూరో మార్చి 31 (విజన్ ఆంధ్ర)పౌల్ట్రీ కంపెనీల దౌర్జన్యానికి చికెన్ వ్యాపారులు బలి అవుతున్నారని లాభాలు లేక వ్యాపారం చేయలేని పరిస్థితి . అప్పుల్లో కూరుకుపోయిన చిన్న వ్యాపారులు . సామాన్యులకు అందకుండా చికెన్ ధరలు విపరీతంగా పెరిగాయి గాని వచ్చే లాభాలు తక్కువగా ఉన్నాయి వాటిలోనే షాప్ అద్దెలు , పనిచేసే వర్కర్లకు జీతాలు , కరెంట్ బిల్లు కట్టుకోవాలి . ఈ పరిస్థితిని గ్రహించి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చికెన్ షాప్ యజమానులందరూ ఒక తాటి మీదికి వచ్చి ఈ బందును ప్రకటించడం జరిగిందని ఖమ్మం పట్టణ చికెన్ సెంటర్స్ అసోసియేషన్ (తెలంగాణ ప్రభుత్వ గుర్తింపు రి.నెం. 57/2004 ) అధ్యక్షులు పార సత్యనారాయణ అన్నారు . తగ్గించిన మార్జిన్ ను సరిచేసే వరకు ఒకటో తారీకు నుండి షాప్ లు మూసివేస్తున్నాము కావున చికెన్ షాప్ యజమానులందరూ తమ మద్దతు తెలుపుతూ సహకరించాలని ఖమ్మం జిల్లాలో జరిగిన సమావేశంలో కోరారు . పౌల్ట్రీ కంపెనీలు దిగొచ్చేవరకు ఈ బందు కొనసాగుతుందని తీర్మానించడం జరిగిందని అన్నారు . ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఎస్.కె ఇబ్రహీం , మయూరి శ్రీను , భవాని రాము , మధుపాల్ రెడ్డి , మురళి , యాసిన్ , వాసు , ఉదయ్ , నరేష్ , శేషగిరిరావు , హన్మంతరావు , శేఖర్ , రెహమాన్ తదితరులు పాల్గొన్నారు .

# ఉపకార వేతనాల దరఖాస్తుల గడువు పొడిగింపు

### -- ఉప సంచాలకురాలు సునీత

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 31 విజన్ ఆంధ్ర ఈ విద్యా సంవత్సరానికి ఉపకార వేతనాల దరఖాస్తు చేసుకొనుటకు తేదీ ఏప్రిల్ 20 వరకు గడువు పొడిగించినట్లు ఉప సంచాలకురాలు సునీత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కళాశాలలో వివిధ కోర్సుల్లో విద్యను అభ్యసిస్తున్న ఎస్.సి,ఎస్. టి , బీసీ, మైనారిటీ విద్యార్థులు ఫ్రెష్, రెన్యూవల్ ఉపకార వేతనాలు పొందేందుకు ఈ–పాస్ http:// telanganaepass.cgg.gov.ఇఅ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే ప్రభుత్వ , ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపల్స్ విద్యార్థులకు ఈ సమాచారం తెలియజేసి ఈపాస్ వెబ్ సైట్ లో ఉపకార వేతనాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకునేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.

# విద్యార్థులు లక్ష్య సాధనే ధ్యేయంగా సాగాలి

## మహాలక్ష్మి రికార్డు 290 కోట్ల ప్రయాణాలు!

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న 'మహాలక్ష్మి' పథకం ద్వారా తెలంగాణలో మహిళలు ఇప్పటివరకు 290 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు చేసి సరికొత్త రికార్డు సృష్టించారని కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించిన తర్వాత మహిళలు బస్సుల్లో ప్రయాణించి రూ.10వేల కోట్లను ఆదా చేసుకున్న నేపథ్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక వేడుక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు మహిళలు బస్సుల్లో సుమారు 290 కోట్ల ఉచిత ప్రయాణాలు చేశారని కలెక్టర్ తెలిపారు. తద్వారా మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణించి మార్చి 29 నాటికి రూ.10వేల కోట్లను ఆదా చేసుకున్నారని తెలిపారు. ఇది మహిళలకు కేవలం ఉచిత ప్రయాణం మాత్రమే కాదు, రాష్ట్ర ప్రగతిలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచే మహా యజ్ఞమని చెప్పారు. మహిళా సాధికారత దిశగా ఇది పెద్ద అడుగు అని కొనియాడారు. కార్యక్రమం అనంతరం కలెక్టర్ పలువురు మహిళలను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్టిసి డిపో మేనేజర్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, మహిళలు ఇతర అధికారులు తదితరులు

**మంత్రి వాకిటి శ్రీహరి**
**విద్యార్థులు ఏ రంగాన్ని ఎంచుకున్న అందులో ఉత్తమంగా రాణించాలి**
**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**
**విద్యార్థులు సైబర్ ఉచ్చులో పడకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి**
**ఎస్పీ డీ.సునీత రెడ్డి**



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : విద్యార్థులు పాఠశాల దశ నుంచే లక్ష్యాలను ఏర్పరచుకొని క్రమశిక్షణతో వాటిని సాధించే దిశగా శ్రమించాలని రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని ఎం.వి.రామన్ సీబీఎస్ఈ పాఠశాలలో నిర్వహించిన "విజ్ఞాన వైభవం2026" కార్యక్రమానికి మంత్రి వాకిటి శ్రీహరి తో పాటు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 51 స్టాల్స్ లో విద్యార్థులు ప్రదర్శించిన 741 శాస్త్రీయ ప్రదర్శనలు, వినూత్న ఆవిష్కరణలను అతిథులు పరిశీలించి అభినందించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల దశ నుంచే లక్ష్యాలను ఏర్పరచుకొని క్రమశిక్షణతో వాటిని సాధించే దిశగా శ్రమించాలని సూచించారు. కష్టపడే తత్వం ఉంటే ఇలాగైనా అనుకున్నది సాధించవచ్చు అని విద్యార్థులకు తెలియజేశారు. జ్ఞానం సంపాదించాలన్న సంకల్పం ఉన్నవారికి అది సిద్ధిస్తుందని, ఆ మార్గంలోనే అందరూ ముందుకు వెళ్లాలని సూచించారు. మనల్ని కన్న తల్లిదండ్రులే మనకు నిజమైన హీరోలని, వారిని ఎల్లప్పుడూ గౌరవించాలని సూచించారు. తల్లిదండ్రులను గురువులను గౌరవించిన వారికి జీవితంలో ఉన్నత స్థానాలు దక్కుతాయని తెలియజేశారు. చదువుతోపాటు విద్యార్థులకు క్రమశిక్షణ కూడా చాలా ముఖ్యమని మంత్రి పేర్కొన్నారు. ఇక పాఠశాల యాజమాన్యాన్ని ఉద్దేశిస్తూ అన్ని దానాలలో కెల్లా విద్యా దానం గొప్పదని, అటువంటి విద్యను ఆత్మకూరు పట్టణంలో ఎంతోమందికి అందిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాలను పెట్టుకొని క్రమశిక్షణతో చదివి జీవితంలో ముందుకు వెళ్లాలని సూచించారు. జీవితంలో క్రమశిక్షణ అనేది చాలా ముఖ్యమని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. జీవితంలో ఏ రంగాన్ని ఎంచుకున్నా అందులో అత్యుత్తమంగా రాణించాలని తెలియజేశారు. వనపర్తి జిల్లా విద్యారంగానికి నిలయమని కాబట్టి జిల్లాలో పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేసిన కలెక్టర్ అందరూ పరీక్షల్లో మంచి మార్కులు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. జిల్లా ఎస్పీ డి. సునీత రెడ్డి విద్యార్థులకు ముఖ్య సూచనలు చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవడంతో పాటు మంచి నడవడిక కొనసాగించాలన్నారు. చదువును కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. అప్పుడే విజయం సాధించగలమని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు తమ పట్ల ఎవరైనా తప్పుగా ప్రవర్తించినా లేదా ఇబ్బంది కలిగించినా వెంటనే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. అవసరమైతే పోలీసులకు కూడా సమాచారం ఇవ్వాలని అన్నారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, సోషల్ మీడియాను జాగ్రత్తగా వినియోగించాలని ఎస్పీ పేర్కొన్నారు. పిల్లలు సైబర్ ఉచ్చులో పడకుండా తల్లిదండ్రులు చూడాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఎం శ్రీధర్ గౌడ్, ప్రిన్సిపల్ అన్సీ శ్రీధర్ గౌడ్ చేతుల మీదుగా ముఖ్య అతిథులు మంత్రి వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ సునీత రెడ్డి లను సన్మానించి వారికి మొమెంటును అందజేశారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థుల నృత్య ప్రదర్శనలు సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఆత్మకూరు పట్టణంలో గ్రామీణ ప్రజలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలని ఉద్దేశంతో 37 ఏళ్ల క్రితం పాఠశాలలను స్థాపించి విద్యను అందిస్తున్నట్లు చైర్మన్ ఎం శ్రీధర్ గౌడ్ ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ నాగమణి, వైస్ చైర్ పర్సన్ శ్రీనివాస్, డీఈవో అబ్దుల్ ఘని, తహసిల్దార్, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్ ఇతర అధికారులు ప్రజాప్రతినిధులు పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 27 మందికి పైగా మావోయిస్టులు లొంగుబాటు

**బీజాపూర్ లో 25 మంది**
**సుక్మా లో ఇద్దరు**
**93 ఆయుధాలతో పాటు**
**7.2 కిలోల బంగారం, 2.90 కోట్ల నగదును స్వాధీనం**






చర్ల, మార్చి 31 (విజన్ ఆంధ్ర): ఆపరేషన్ కగార్ గడువు ముగిసిన చివరి రోజున ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో 25 మందికి పైగా మావోయిస్టులు 93 ఆయుధాలతో పాటు లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టులు అందించిన సమాచారం ఆధారంగా, 7.2 కిలోల బంగారం మరియు 2.90 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు.

సుక్మాలో ను ఇద్దరు మావోయిస్టులు లొంగుబాటు

సుక్మా జిల్లాలో ఒక్కొక్కరిపై 8 లక్షల రూపాయల రివార్డు ఉన్న ఇద్దరు మావోయిస్టులు లొంగిపోయారు. ముమ్మర గాలింపు చర్యలతో మావోయిస్టులు తమ ఆయుధాలను అడవుల్లో దాచిపెట్టి వెనుదిరిగారు, ప్రభుత్వ పునరావాస విధానం కింద లొంగిపోయిన మాజీ మావోయిస్టు నుండి అందిన సమాచారం ఆధారంగా, భద్రతా దళాలు ఒక ప్రత్యేక ఆపరేషన్‌ను ప్రారంభించాయి. ఈ ఆపరేషన్‌లో, అడవిలో దాచిపెట్టిన భారీ మొత్తంలో నగదు మరియు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.

మావోయిస్టు సంస్థ నిర్మూలించబడింది ఎస్పీ కిరణ్ చౌవాన్

రూ.10 లక్షల నగదు, ఆటోమేటిక్ ఆయుధాలు ఉన్న ఒక భారీ మావోయిస్టు డంపు నిల్వను స్వాధీనం చేసుకోవడంలో భద్రతా దళాలు గణనీయమైన విజయం సాధించాయని ఎస్పీ కిరణ్ చవాన్ తెలిపారు. మావోయిస్టు సంస్థ వాస్తవంగా నిర్మూలించబడిందని, నిరంతర అభివృద్ధి పనుల ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలు మారుమూల ప్రాంతాలకు చేరుకుంటున్నాయని ఆయన అన్నారు. మావోయిస్టు రహిత బస్తర్ ప్రతిజ్ఞకు మార్చి 31, 2026 చివరి గడువు అని తెలిపారు. ప్రభుత్వ పునరావాస విధానం కింద, లొంగిపోయిన వారికి ఆర్థిక సహాయం, భద్రత, నైపుణ్య శిక్షణ, గౌరవప్రదమైన జీవితం కల్పిస్తున్నారని ఎస్పీ తెలియజేశారు.



## క్షేమంగా ఇంటికి చేరడం అరైవ్ అలైవ్ లక్ష్యం - జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా



వికారాబాద్ జిల్లా బ్యూరో మార్చ్ 31 ( విజన్ ఆంధ్ర ) : కంటిచూపు బాగుంటే వాహనదారులు భద్రంగా తమ గమ్యస్థానాలకు చేర్తారని జిల్లా ఎస్పీ స్నేహ మేహ్రా అన్నారు. మంగళవారం అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా కొడంగల్ లో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వాహనం నడిపే సమయంలో స్పష్టమైన కంటి చూపు ఉండటం అత్యంత అవసరమని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా కొడంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన 'అరైవ్ – అలైవ్' డ్రగ్స్ నివారణ అవగాహన సదస్సు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డ్రైవర్ల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పరిశీలించి, పలువురికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. నేటి యువత దేశానికి వెన్నెముక అని, అటువంటి యువశక్తిని నిర్వీర్యం చేసేందుకు డ్రగ్స్ మాఫియా పన్నుతున్న కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. డ్రగ్స్ అనే మత్తు ఊబిలో చిక్కుకుని బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, గంజాయి ఇతర మత్తు పదార్థాల సరఫరా గురించి ఎలాంటి సమాచారం ఉన్నా భయం లేకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని ఎస్పీ భరోసా ఇచ్చారు. అనంతరం 'అరైవ్ – అలైవ్' కార్యక్రమ ఉద్దేశాన్ని వివరిస్తూ.. ప్రతి రోజూ ఉపాధి కోసం బయటకు వెళ్లే వ్యక్తులు తిరిగి క్షేమంగా తమ కుటుంబ సభ్యుల వద్దకు చేరుకోవడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా వాహనదారులు, డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలను తు.చ తప్పకుండా పాటించాలని, రోడ్డు భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు చూపు స్పష్టంగా ఉండటం అత్యంత కీలకమని, అందుకే డ్రైవర్ల కోసం ఈ ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రతి డ్రైవర్ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించుకోవడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, కొడంగల్ సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్ఐ సత్యనారాయణ, ఎంవీఐ వసంత్, కొడంగల్ వైస్ చైర్మన్ శంకర్, స్థానిక కౌన్సెలర్లు, పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో యువత, వాహనదారులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా డాక్టర్ కాళీ ప్రసాద్



హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 31 ( విజన్ ఆంధ్ర ): నాపై పూర్తి నమ్మకం ఉంచి, భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగాఎంపిక చేసినా భారతీయ జనతా పార్టీ రాష్ట్రఅధ్యక్షులు డాక్టర్ ఎన్. రామచంద్రరావు కి,ప్రత్యేక ధన్యవాదములు. అలాగే నియామకానికి సహకరించిన కేంద్ర మంత్రివర్యులు జి. కిషన్ రెడ్డి కి, బండి సంజయ్ కుమార్ కి, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు కి,హన్మకొండ జిల్లా ఇంచార్జి మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ కి,హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి కి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ పదవి కేవలం ఒక అలంకారం మాత్రమే కాదని, భరతమాత సేవలో నాపై ఉన్న బాధ్యతను గుర్తు చేసే ఒక గొప్ప అవకాశంగా భావిస్తున్నాను . ఈ నియామకంలో నాకు అండగా నిలిచిన సీనియర్ నాయకులు మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు కి,టి రాజేశ్వర్ రావు కి,ఒంటెరు జైపాల్ కి, వన్నాల శ్రీరాములు కి, మాజీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ కి, డా. పెసరు విజయచంద్ర రెడ్డి కి, డా. సిరంగి సంతోష్ కి మరియు బిజెపి జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి, అలాగే పరకాల నియోజకవర్గం లోని నా కార్యకర్త సోదర, సోదరీ మనులందరికి పేరుపేరునా నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి , రాష్ట్ర నాయకత్వ మార్గదర్శకత్వంలో కార్యకర్తలను కలుపుకుంటూ పార్టీ బలోపేతానికి, రాబోయే ఎన్నికల్లో పరకాల గడ్డపై కాషాయ జెండాను రెపరెపలాడించేందుకు అహర్నిశలు శ్రమిస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. నన్ను ప్రోత్సహించిన పెద్దలందరికీ మరోసారి నా ధన్యవాదాలు తెలుపుతున్నానని డాక్టర్ కాళీ ప్రసాద్ అన్నారు.

## ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరాటం కొనసాగిస్తాం : నున్నా నాగేశ్వరరావు



ఖమ్మం, మార్చి 31 ( విజన్ ఆంధ్ర): వెలుగుమట్ల ప్రాంతంలో ఇండ్లు కోల్పోయిన పేదలందరికీ ఇళ్ల స్థలాలు, ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు సహా వందలాది కుటుంబాలు పాల్గొన్నారు. ధర్నా చౌక్‌లో జరిగిన సభలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ, వెలుగుమట్ల భూదాన్ భూముల నుండి పేదలను వారి నివాస ప్రాంతాల నుండి తొలగించి, ఇప్పటికీ సరైన పునరావాసం కల్పించకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలల తరబడి నిర్వాసితులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ధర్నాలో పాల్గొన్న నిర్వాసితులు తమ సమస్యలను వెల్లడిస్తూ, తాత్కాలిక షెడ్లలో, అద్దె ఇళ్లలో జీవనం సాగిస్తున్నామని, పిల్లల చదువులు దెబ్బతింటున్నాయని, జీవనోపాధి కోల్పోయామని తెలిపారు. వెంటనే ఇళ్ల స్థలాలు, ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం ధర్నా చౌక్ నుండి కలెక్టరేట్ ప్రధాన గేటు వరకు భారీ ప్రదర్శనగా వెళ్లి గేటు వద్ద ఆందోళన నిర్వహించారు. తరువాత సీపీఐ(ఎం) ప్రతినిధి బృందంతో ఖమ్మం అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి గంటపాటు చర్చలు జరిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం 729 కుటుంబాలు ఇండ్లు కోల్పోయినట్లు గుర్తించామని తెలిపారు. అందులో 300 మందికి ఇప్పటికే ఇళ్ల స్థలాలు కేటాయించామని, మరికొందరికి వారి స్వగ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. అయితే కేటాయింపుల్లో కొన్ని లోపాలు ఉన్నాయని, అనర్హులు కూడా లబ్ధి పొందిన అంశాలు తమ దృష్టికి వచ్చాయని తెలిపారు. వాటిపై పునఃపరిశీలన (రీ-ఎంక్వయిరీ) నిర్వహిస్తున్నామని చెప్పారు. 729 కుటుంబాల జాబితాను సీపీఐ(ఎం) పార్టీకి అందజేస్తామని, అందులో అర్హులు తప్పిపోయి ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఒక నెలలో పూర్తిస్థాయిలో విచారణ పూర్తి చేసి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదనపు కలెక్టర్ హామీతో కలెక్టరేట్ గేటు వద్ద కొనసాగుతున్న ఆందోళనను నిర్వాసితులు తాత్కాలికంగా విరమించారు. సమస్య పరిష్కారం కాకపోతే మరింత ఉధృతంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సీపీఐ(ఎం) నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, షేక్ మీరా సాహెబ్, ఎస్. నవీన్ రెడ్డి, మండల కార్యదర్శులు షేక్ నాగులు మీరా, బోడపట్ల సుదర్శన్, డివిజన్ నాయకులు బేగం, భాగం అజిత, ఏవి రెడ్డి, కూచిపూడి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.ఎస్.ఎస్.డి సి తో కళాశాల ఒప్పందం



ఖమ్మం మార్చ్ 31 ( విజన్ ఆంధ్ర )కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న లైఫ్ సైన్సెస్ సెక్టార్ స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ (ఎల్.ఎస్.ఎస్.డి.సి) హైదరాబాద్ కేంద్ర సంస్థతో ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసంస్థ తెలంగాణ రాష్ట్రంలో మొదటగా ఖమ్మం కళాశాల తో అవగాహన కి రావడం శుభపరిణామం గా పేర్కొన్నారు. ముఖ్యంగా డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న కెమిస్ట్రీ, మైక్రో బయాలజీ ,బయోటెక్నాలజీ

విద్యార్థులు కు మూడు నెలలు ఉచితంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలను కల్పించే దిశగా అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు వెల్లడించారు. సంస్థ ప్రతినిధులు శశిధర్,సంపత్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కెమిస్ట్రీ విభాగాధిపతి డా.బి.వీరన్న, మైక్రో బయాలజీ విభాగాధిపతి డా.అనితకుమారి,బాటనీ విభాగాధిపతి డా.గరటయ్యగుప్త, అధ్యాపకులు డా.ఓంకార్,డా.మౌలానాకరీం,టీఎస్కేసి మెంటార్ యాలాద్రి పాల్గొన్నారు

## నల్లమల్లలో జరగబోయే సలేశ్వరం జాతరకు పటిష్ట బందోబస్తు

### జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మార్చ్ 31సలేశ్వరం జాతరకు 326 మంది పోలీస్ సిబ్బంది తోటి కట్టుదిట్టమైన భద్రతనాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలంలో ప్రతి ఏటా జరిగే సలేశ్వరం జాతరకి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రత ఏర్పాట్లు పూర్తి చేశామనితెలిపారు.అచ్చంపేట లో నిర్వహించిన బ్రీఫింగ్ లో తెలిపారు , భక్తులు ఏప్రిల్ 01 నుండి 03 వ తారీకు వరకుమాత్రమేసందర్శించుకోవడానికిసమయంకేటాయించబడిందని భక్తులందరూ గమనించి నల్లమల్ల డీప్ ఫారెస్ట్ లో దేవుడు కొలువుదీరి ఉన్నాడు . తగు జాగ్రత్తలు పాటించి రాత్రి వేళలో కాకుండా పగలు వేళలో దేవుని దర్శించుకుని మీ యొక్క మొక్కును చెల్లించి కోవాలన్నారు. భక్తులందరూ తప్పనిసరిగా వాటర్ బాటిల్ తీసుకొని వెళ్లగలరని , ఆయన అన్నారు కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీఎన్ వెంకటేశ్వర్లు, అచ్చంపేట డిఎస్పి శ్రీనివాసులు , అచ్చంపేట సీఐ నాగరాజు మరియు అచ్చంపేట సబ్ డివిజన్ కు సంబంధించిన పోలీస్ ఆఫీసర్స్ అందరూ పాల్గొనడం జరిగింది.

## భద్రకాళి దేవస్థానానికి 50 అడుగుల నూతన ధ్వజస్తంభం



హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 31 ( విజన్ ఆంధ్ర భద్రకాళి దేవాలయానికి నూతన ధ్వజస్తంభం ఏర్పాటు చేయాలని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాలు మేరకు వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్ మరియు ఆలయ ఈవో రామాల సునీత అనుమతితో భద్రాద్రి జిల్లా పాలవంచ దగ్గర గల వెంకటాపురం ఫారెస్ట్ రేంజ్ జోన్లో పాల్వంచ డిఎఫ్ఓ ఆదేశాల మేరకు ఫారెస్ట్ రేంజర్ అధికారి తుల్జా నేతృత్వంలో సుమారుగా 50 ఫీట్ల ఎత్తుతో తెలంగాణ ప్రాంతంలో అత్యంత అరుదుగా దొరికే నార వేప కర్రతో భద్రకాళి దేవాలయానికి ధ్వజస్తంభం ఏర్పాటు చేయాలని దృఢ సంకల్పంతో భద్రకాళి వ్యవస్థాపక అర్చకులు బండారి శేషయ్య తో భద్రకాళి ట్రస్ట్ బోర్డ్ సభ్యులు కుమార్ రెడ్డి మోత్కూరి మయూరి రామేశ్వర్ పాలడుగుల ఆంజనేయులు జరతి వెంకటేశ్వర్లు ఓరుగంటి పూర్ణ ధర్మకర్తలు పాల్గొని భద్రకాళి దేవాలయ ధ్వజస్తంభ మరో 15 20 రోజుల్లో దేవాలయానికి చేరేలా చర్యలు తీసుకున్నారు. శ్రీ భద్రకాళీ దేవస్థానంలో జరుపబడనున్న శాశ్వత ధ్వజస్తంభ ప్రతిష్ఠ గూర్చి వరంగల్ పశ్చిమ నియోజక వర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశముల మేరకు భద్రాచలం అడవుల్లో సంచరిస్తున్న ఆలయ ధర్మకర్తలు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, మోతుకూరి మయూరి రామేశ్వర్రావు, ఓరుగంటి పూర్ణచందర్, జారతి వెంకటేశ్వర్లు, పాలడుగుల ఆంజనేయులు వీరి వెంట దేవాలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు ఉన్నారు.

## సేవలకు ఘన నివాళి ముగ్గురు పోలీసు అధికారులకు సత్కారం



కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర )జిల్లా పోలీస్ శాఖలో దీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మంగళవారం ఘనంగా సత్కరించారు. ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రిటైర్డ్ అధికారులకు శాలువాలు, పూలమాలలతో సన్మానం చేశారు. పదవీ విరమణ పొందిన వారిలో కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన ఎస్సై మీర్జా కమల్లా బేగ్, దమ్మపేట పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్సై వంక రామరాఘవయ్య, జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో పనిచేసిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ పరిశిక మల్లికార్జున రావు ఉన్నారు. వీరు వరుసగా 36 నుండి 37 సంవత్సరాలపాటు పోలీస్ శాఖలో సేవలందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. పోలీస్ శాఖలో పనిచేసిన అనుభవాన్ని కొత్తగా చేరిన సిబ్బంది స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. రిటైర్డ్ సిబ్బందికి ఎలాంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. అలాగే వ్యాయామం, యోగా, ధ్యానం వంటి ఆరోగ్యకరమైన అలవాట్లు కొనసాగించాలని సూచించారు. అనంతరం రిటైర్డ్ అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రభుత్వంచే అందాల్సిన పదవీ విరమణ ప్రయోజనాలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని కార్యాలయ సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజ్యా నాయక్, ఎస్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, ఎంటిఓ సుధాకర్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణతో పాటు పోలీస్ అధికారుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# జూలూరుపాడు పాఠశాలల్లో కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీ

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, సదుపాయాల పై జిల్లా కలెక్టర్ అంకిత్ ఫైర్

జూలూరుపాడు ఏప్రిల్ 1 (విజన్ ఆంధ్ర )జూలూరుపాడు మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం జూనియర్ కళాశాల, పడమటి నర్సాపురం గిరిజన బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా స్థాయి, ఆహార నాణ్యత, తాగునీటి సదుపాయాలు, మౌలిక వసతులు, పరిపాలనా వ్యవస్థపై సమగ్రంగా పరిశీలించారు. మొదటగా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం జూనియర్ కళాశాలను సందర్శించిన కలెక్టర్, ఎనిమిదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారికి ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులు తీసుకుంటున్న టిఫిన్, భోజన నాణ్యత పై ఆరా తీశారు. మెనూ ప్రకారం ఆహారం అందుతున్నదా అనే విషయాన్ని నిర్ధారించుకున్నారు. విద్యార్థులతో ఇంగ్లీష్ పాఠ్య పుస్తకాన్ని చదివించి వారి పఠన సామర్థ్యాన్ని పరీక్షించారు. డైనింగ్ హాల్, కిచెన్‌ను పరిశీలించిన కలెక్టర్, ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. నాణ్యమైన ఆహారాన్ని అందించకపోవడం పై సిబ్బందిని ప్రశ్నించారు. నాణ్యమైన, తాజా కూరగాయలతో ఆహారం అందించాలని ఆదేశించారు. విద్యార్థులు చేతులు శుభ్రపరచుకునే ప్రదేశంలో ట్యాపులు లేకపోవడం, మరమ్మతులు చేపట్టకపోవడంపై వివరణ కోరారు. పాఠశాలలో గ్యాస్ సదుపాయం, సిలిండర్ల లభ్యత, వంట సిబ్బంది సంఖ్య, నెలవారీ వ్యయాలపై వివరాలు తెలుసుకున్నారు. పనిచేయకుండా ఉన్న ఆర్.ఓ ప్లాంట్‌పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, తక్కువ వ్యయంతో మరమ్మతులు చేయవచ్చని ఉన్నప్పటికీ బయట నుంచి నీటి సరఫరా కొనసాగించడం ఎందుకని ప్రశ్నించారు. అనవసర ఖర్చులను తగ్గించి నిర్వహణ నిధులను విద్యార్థుల సౌకర్యాల కోసం వినియోగించాలని సూచిస్తూ, ఒక వారం రోజుల్లో ఆర్.ఓ ప్లాంట్‌ను మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలో సరుకుల సరఫరా విధానం, ఏ ఎన్ ఎం అందుబాటు, రాత్రి డ్యూటీ సిబ్బంది వివరాలు, డ్యూటీ షెడ్యూల్, విద్యార్థుల టైమ్ టేబుల్‌ను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయురాలు పద్మజ పాఠశాలలో 166 మంది విద్యార్థులు,



జూనియర్ కళాశాలలో 92 మంది విద్యార్థులు ఉన్నట్లు వివరించారు. అనంతరం పడమటి నర్సాపురం గిరిజన బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్, తరగతి గదులను పరిశీలించి ఏడవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, ఆహార నాణ్యతపై ఆరా తీశారు. పాఠశాలలో మొత్తం 450 మంది విద్యార్థులు ఉన్నట్లు ప్రధానోపాధ్యాయులు సుభద్ర తెలిపారు. భోజనశాల, కిచెన్ షెడ్‌ను పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న ఆహారాన్ని రుచి చూసి నాణ్యతను పరీక్షించారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉంచిన కూరగాయలను పరిశీలించిన సమయంలో దుర్వాసన రావడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కుళ్లిన కూరగాయలను వెంటనే తొలగించాలని ఆదేశిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. వంటకు నాణ్యమైన, తాజా కూరగాయల నే వినియోగించాలని స్పష్టం చేశారు. స్టోర్ రూమ్‌లో నిల్వ ఉన్న బియ్యం తదితర సరుకులను పరిశీలించి వాటి నాణ్యతపై విచారణ చేశారు. ఆర్.ఓ ప్లాంట్‌ను పరిశీలించి తాగునీటి సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. విద్యార్థులకు యూనిఫార్ములు, నైట్ డ్రెస్సులు, స్పోర్ట్స్ డ్రెస్సులు సమయానికి అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన బయోమెట్రిక్ యంత్రాలు పనిచేయకపోవడంపై అసహనం వ్యక్తం చేసిన కలెక్టర్, అవి వినియోగంలో లేకపోతే ఎందుకు ఉంచారో ప్రశ్నించారు. కేవలం అలంకారంగా ఉంచడానికేనా అని ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వాటిని వెంటనే మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని లేదా అవసరం లేకపోతే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, పోషకాహారం తప్పనిసరిగా అందించాలి. పాఠశాలల్లో శుభ్రమైన త్రాగునీరు, పరిశుభ్రతపై ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదు. పనిచేయని ఆర్.ఓ ప్లాంట్లు, బయోమెట్రిక్ యంత్రాలను అలాగే ఉంచడం సరైంది కాదు. ఇవి అలంకారానికి కాదు వెంటనే మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలి లేదా తొలగించాలి. అనవసర ఖర్చులను తగ్గించి విద్యార్థుల సౌకర్యాల అభివృద్ధికి నిధులు వినియోగించాలి. విద్యార్థుల ఆరోగ్యం, విద్యా నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి” అని స్పష్టం చేశారు. ఇతనికిలో కలెక్టర్ వెంట తాసిల్దార్ శ్రీనివాస్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి మయమైన హెచ్సీఏ పై కఠిన చర్యలు తీసుకోవాలి

**హెచ్సీఏ ను రద్దు చేయాలన్న డిమాండ్ తీవ్రం**

**వరంగల్‌ను క్రికెట్ హబ్‌గా మార్చేందుకు టి సి ఎ**

**కృషిగ్రామీణ ప్రతిభకు వేదికగా టి సి ఏ అకాడమీ ఆఫ్ ఎక్సలెన్స్**

**తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరం గురువారెడ్డి**

**టిసిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి**




హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 31 (విజన్ ఆంధ్ర తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలో పత్రికా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరం గురువారెడ్డి మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ. వరంగల్‌లో క్రికెట్‌కు మంచి రోజులు రాబోతున్నాయని తెలిపారు. జిల్లాలలో క్రికెట్ అభివృద్ధి చెందేందుకు వరంగల్‌లో ఆధునిక సౌకర్యాలతో క్రికెట్ స్టేడియం నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. అదేవిధంగా, యువ క్రీడాకారుల కోసం క్రికెట్ అకాడమీ ప్రారంభించాలని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ నిర్ణయించిందని తెలిపారు. క్రికెట్‌ను కేవలం వినోదంగా కాకుండా లక్ష్య సాధనగా తీసుకోవాలని, గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరం గురువారెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ స్టేట్ ప్రీమియర్ లీగ్‌ను జూన్–జూలై నెలల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఏప్రిల్ 12వ తేదీ నుంచి హైదరాబాద్‌లో తెలంగాణ గోల్డ్ కప్ సూపర్ లీగ్ నిర్వహణ జరుగుతుందని వెల్లడించారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ( హెచ్సీఏ )లో జరుగుతున్న అవినీతి వ్యవహారాలపై సీఐడీ దర్యాప్తు కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. గతంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ చేసిన ఫిర్యాదు ఆధారంగా సీఐడీ అరెస్టులు జరిగిన విషయం తెలిసిందే అని గుర్తు చేశారు. హెచ్సీఏ లో సుమారు 660 కోట్ల రూపాయల నిధులపై సీఐడీ దర్యాప్తు జరుగుతోందని, ఆ నిధులను తిరిగి రికవరీ చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. హెచ్సీఏ చట్టాన్ని, రాజ్యాంగాన్ని విస్మరించి అనధికారిక నియామకాలు జరుగుతున్నాయని విమర్శించారు. వరంగల్‌లో అంతర్జాతీయ స్థాయి క్రికెట్ స్టేడియం నిర్మించి, భవిష్యత్తులో ఐపీఎల్ మరియు అంతర్జాతీయ మ్యాచ్‌లు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా 10 అకాడమీ ఆఫ్ ఎక్సలెన్స్ స్థాపించనున్నామని, ప్రతి ఏడాది 100 నుంచి 150 మంది యువ క్రీడాకారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. అంతర్జాతీయ క్రికెటర్ల ఆధ్వర్యంలో బీసీసీఐ సర్టిఫైడ్ లెవల్–3 కోచింగ్ అందించనున్నామని వివరించారు. ఈ అకాడమీలలో మొదటిది వరంగల్‌లో మల్టీనేషనల్ కంపెనీ సహకారంతో త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రికెటర్, మాజీ రంజీ క్రీడాకారుడు జయచందర్, వరంగల్ జిల్లా కార్యదర్శి తాళ్లపల్లి జైపాల్, జాయింట్ సెక్రటరీ అలీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పరీక్షలు నిర్వహణ

కొత్తగూడెం బ్యూరో ఏప్రిల్ 01 (విజన్ ఆంధ్ర)కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో మంగళవారం తెలంగాణ క్రీడా పాఠశాలలో నాలుగవ తరగతి ప్రవేశాల కోసం జిల్లా స్థాయి ఎంపిక పరీక్షలను నిర్వహించారు. ఈ ఎంపిక ప్రక్రియలో భాగంగా విద్యార్థులకు పలు శారీరక దృఢత్వం మరియు నైపుణ్యాల ఆధారిత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు ఎత్తు, బరువు కొలతలతో పాటు 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్ట్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 6ఐ10 మీటర్ల షటిల్ రన్, 800 మీటర్ల పరుగు పందెం, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ తదితర విభాగాలలో పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో మొత్తం 80 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో ప్రతిభ కనబరిచిన మొదటి పది స్థానాల్లో నిలిచిన విద్యార్థిని, విద్యార్థులను ఎంపిక చేసి, మొత్తం 20 మందిని వచ్చే నెల సికింద్రాబాద్ హకీంపేటలో గల రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలలో జరిగే తుది ఎంపికలకు పంపించనున్నట్లు



జిల్లా క్రీడా శాఖ అధికారి పరందామరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.జి.ఎఫ్ నరేష్, కోచ్ మల్లికార్జున్, మంగీలాల్, స్టెల్లా, వేణుగోపాల్, యుగంధర్, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ విజయశాంతి చిత్రపటానికి పాలాభిషేకం

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్**



ఖమ్మం అర్బన్ మార్చి 31 (విజన్ ఆంధ్ర )ఖమ్మం మయూర్ సెంటర్ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ ) ఆధ్వర్యంలో అధికార పార్టీ ఎమ్మెల్సీ విజయశాంతి ఫోటోకి పాలభిషేకం చేశారు . ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ ) రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని మాట్లాడారు . ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు మౌనం వీడలాని అన్నారు . సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయని పక్షంలో రాబోయే కాలంలో తగిన ఫలితం అనుభవించక తప్పదని హెచ్చరించారు . గత ప్రభుత్వంలో కూడా అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు . అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల యొక్క ఆవేదనను అర్థం చేసుకొని ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను గురించి మాట్లాడిన అధికార పార్టీ ఎమ్మెల్సీ విజయశాంతి కి ఉద్యమకారుల అందరి తరఫున ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు . ఇలాగే ప్రతి ఒక రాజకీయ పార్టీ మరియు వివిధ కుల సంఘం నాయకులు గళం విప్పి ఉద్యమకారుల తరపున నిలబడి తమకు న్యాయం జరిగేంతవరకు సహాయ సహకారాలతో పాటు మద్దతు తెలపాలని కోరారు . కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ ల స్కీం లో భాగంగా ఆరోవ గ్యారెంటీగా ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాల స్థలం , ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మరియు 25 వేల రూపాయలను పెన్షన్స్ సౌకర్యంగా కలపిస్తామన్నారు కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అయినా వాగ్దానాలను నెరవేర్చకపోవడం బాధగా అనిపించిందని , ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని , ఉద్యమకారులకు ప్రయారిటీ ఇచ్చి ఉంటే గౌరవంగా ఉండేదని అభిప్రాయపడ్డారు . దీనిపై కమిటీ వేస్తామని ప్రభుత్వం చెబుతోందని , దాంతో మరింత ఆలస్యమవుతుందని విజయశాంతి తెలిపారు దానిపై ఉద్యమకారులందరూ హర్షం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో గుంతేటి వీరభద్రం , రడశీ సురేష్ , లింగన బోయిన సతీష్ , బత్తిన మధుగౌడ్ , రవిచంద్ర చౌహాన్ , ఎస్ డి బురాన్ , ఆసిఫ్ , దరిపల్లి వీరబాబు , భుక్య శ్రీనివాస్ నాయక్ , అజ్మీరా వీరన్న నాయక్ , ఎస్.కే.సలీం , గాజుల రవి , మెట్టు వెంకటేశ్వర్లు , దాసరి శ్రీనివాస్ , దొడ్డా శ్రీనివాస్ రెడ్డి , రవీంద్ర నాయక్ , కొట్టే ఉపేందర్ , గాలి రాము గౌడ్ , యాకుబ్ , బచల పద్మాచారి , యస్.కే. నాగులు మీరా తదితరులు పాల్గొన్నారు .

# కుటుంబం కోసం సమయాన్ని కేటాయించాలి

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**ఉద్యోగ విరమణ చేసిన పోలీస్ అధికారులకు ఘన సన్మానం**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 31,(విజన్ ఆంధ్ర)తమ కుటుంబ క్షేమం కన్నా సమాజం క్షేమం కోసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనని,ప్రస్తుతం ఉద్యోగ విరమణ చేస్తున్న పోలీస్ అధికారులు తమ కుటుంబ సభ్యుల కోసం ఎక్కువ సమయం కేటాయించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను ఆయన ఈరోజు ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఎస్ఐ అంజయ్య, ఏఎస్ఐలు ఎం. వెంకటస్వామి (1987), సయ్యద్ రాయిస్ అహ్మద్ (1851)లను పోలీస్ కమిషనర్ పూలమాలలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ,తమ కుటుంబ క్షేమం కన్నా సమాజం క్షేమం కోసం నిరంతరం విధులు నిర్వహించేది పోలీసులు మాత్రమేనన్నారు. ఉద్యోగ విరమణ చేసిన పోలీస్ అధికారులు తమ విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని,కొన్ని సందర్భాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా సేవలందించినవారని పేర్కొన్నారు. వీరు రేపటి తరం పోలీసులకు స్ఫూర్తిగా నిలుస్తారని కొనియాడారు. ఉద్యోగ విరమణ చేసిన అధికారులు తమ ఆరోగ్యం కోసం యోగ లేదా వ్యాయామాన్ని నిరంతరం కొనసాగిస్తూ,ఇకపై కుటుంబ సభ్యులతో సమయాన్ని గడిపి సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని సీపీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, ఆర్ఐలు పెద్దన్న, మల్లేశం,రమేష్, సూపరింటెండెంట్లు ఇంద్రసేనారెడ్డి, సందీప్,సంధ్య, రామగుండం పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లకుంట పోచలింగం, పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు,ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు గల్లంతు..!

**అధికారుల నిర్లక్ష్యంపై సర్పంచ్ కరణం కీర్తి రామకృష్ణ ఫైర్**

**లబ్ధిదారులకు అందాల్సిన నిధులు ఎక్కడ..?**

**ప్రజల్లో తీవ్ర ఆగ్రహం**

వికారాబాద్ జిల్లా బ్యూరో మార్చ్ 31 (విజన్ ఆంధ్ర) : వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండలం కోల్కొంద గ్రామానికి చెందిన రాఘవేందర్ రెడ్డికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు సంబంధిత కార్యాలయాల్లో కనిపించకపోవడం కలకలం రేపుతోంది. ఈ చెక్కు కోసం బాధితుడు మోమిన్‌పేట్ మండల ఎమ్మార్వో కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయాలను పలుమార్లు సంప్రదించినప్పటికీ, ఎటువంటి స్పష్టమైన సమాచారం, స్పందన లభించకపోవడంతో చివరికి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ ఘటనపై కోల్కొంద గ్రామ సర్పంచ్ తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి కరణం కీర్తి రామకృష్ణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు చేరకపోవడం, అధికారుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని ఆమె మండిపడ్డారు. ప్రజల కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరకుండా కార్యాలయాల్లోనే నిలిచిపోవడం ఎంతవరకు సమంజసం అని ఆమె ప్రశ్నించారు . బాధితులు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడటం ఎందుకు అని ఆమె ప్రశ్నించారు. ఈ విషయమై బాధితుడితో కలిసి వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా డిపిఓ కార్యాలయం, ఆర్డిఓ కార్యాలయాల్లో ఫిర్యాదు చేసినట్లు ఆమె



తెలిపారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని, చెక్కును వెంటనే లబ్ధిదారుడికి అందించాలని ఆమె డిమాండ్ చేశారు. ఇదిలా ఉంటే, మార్చి 29న ఆదివారం రోజు సంబంధిత అధికారులు లేకుండానే, అధికార పార్టీ నాయకులు మండల పరిషత్ ఆవరణలో సర్పంచ్‌లకు సమాచారం ఇవ్వకుండా చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం మరింత అనుమానాలకు తావిస్తోంది. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని ఆమె కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో నమ్మకం దెబ్బతినకుండా ఉండాలంటే, ఇటువంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# కరీంనగర్ లో చికెన్ వ్యాపారులు బంద్ విజయవంతం

**బడా చికెన్ వ్యాపారుల.. కంపెనీలు అన్ని సిండికేట్**

**కరీంనగర్ చికెన్ వ్యాపారుల అధ్యక్షులు**



కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చ్ 31 (విజన్ ఆంధ్ర)తెలంగాణ రాష్ట్ర చికెన్ షాప్స్ ఓనర్స్ అసోసియేషన్ ఇచ్చిన బంద్ పిలుపుకు కరీంనగర్ జిల్లా చికెన్ సెంటర్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. కంపెనీలు మార్జిన్ ఇవ్వకుండా వ్యాపారులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయనే ఆరోపణలతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. బుధవారం జరిగిన సమావేశంలో సంఘం అధ్యక్షుడు ఎండి నవాబ్ మాట్లాడుతూ, “మార్టిన్ (మార్జిన్) ఇవ్వని కొన్ని కంపెనీలు తమ దౌర్జన్యాన్ని కొనసాగిస్తూ చిన్న వ్యాపారులను నష్టాల్లోకి నెడుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో లాభాలు రావడం దూరంగా ఉండగా, వ్యాపారం కొనసాగించడమే కష్టంగా మారింది” అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అన్యాయానికి నిరసనగా ఏప్రిల్ 1, 2026 నుండి చికెన్ సరఫరా వ్యవస్థలో మార్పులు చేపడుతూ, కంపెనీలు విధించిన తక్కువ మార్జిన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ బంద్‌కు మద్దతు తెలుపుతున్నట్లు వెల్లడించారు. వ్యాపారుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, సరైన మార్జిన్ విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చికెన్ వ్యాపారులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని సంఘం నాయకులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎస్. వి. రాంరెడ్డి, ఉపాధ్యక్షులు ఎం.డి. యునస్, బాలాజీ, జాయింట్ సెక్రటరీ రహీం తదితరులు పాల్గొన్నారు

